

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 14, మార్చి 2026 | 16 పేజీలు




# గ్యాంగ్ మాస్టర్

## గురువు గౌరవం మట్టిలో..?

2లో

సమాజానికి నీతి బోధించాల్సిన గురువు, ఇప్పుడు భూముల దందాలకు కేంద్ర బిందువుగా మారాడన్న విమర్శలు జిల్లా వ్యాప్తంగా చర్చంశానీయంగా వినిపిస్తున్నాయి. ప్రజల్లో అత్యంత ప్రజాదరణ కలిగి, మంచి పేరు ఉన్న ఓ మంత్రి మనిషిని అంటూ భూముల వివాదాల్లో జోక్యం చేసుకుంటూ కోట్ల రూపాయలు సంపాదిస్తున్నాడని ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. ఉపాధ్యాయ వృత్తి గౌరవాన్ని నిలబెట్టాల్సిన వ్యక్తి, అదే వృత్తికి కళంకంగా మారుతు న్నాడని ఆ శాఖలోని ఉపాధ్యాయులే మండిపడుతున్నారు.

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త

"సార్"అక్రమాలపై విద్యాశాఖ కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి ఆరా

మంత్రి పేరుతో బెదిరింపులు..?

ఉపాధ్యాయ వృత్తికి కళంకంగా మారుతున్నాడన్న విమర్శలు

విధులు పక్కన పెట్టి కోట్లలో వ్యాపారం

పంతులు దందాతో.. శాఖకి మచ్చ?"

మంత్రికి నేను చెప్పిందే ఫైనల్ అంటూ భూముల సెటిల్‌మెంట్లు..

ఉపాధ్యాయ వృత్తికే కళంకం



2లో

# పుష్కరాల పనులకు మే । డెడ్‌లైన్..!

కాళేశ్వరంలో రూ.25కోట్ల పనులకు మంత్రి శంకుస్థాపన

పుష్కరాల సమీక్షలో మంత్రి శ్రీధర్‌బాబు ఆగ్రహం..!

సమీక్షకు సీఈలు లేకపోవడంపై తీవ్ర అసంతృప్తి

మహదేవపూర్, ప్రభాతవార్త : పూర్తి చేయాల్సిన పనులకు డెడ్ లైన్ పెట్టండి.. అప్పటి వరకు పూర్తి చేయకపోతే అధికా రులకు షో కాజ్ నోటీసులు జారీ చేసి శాఖ పరంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. శుక్రవారం మహాదేవపూ ర్ మండలం లోని కాళేశ్వరం ప్రాంతంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. కాళేశ్వ రం నుంచి పలుగుల వరకు 22 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించబోయే 7 కిలోమీటర్ల డబుల్ బీటీ రోడ్డు పనులకు, అదేవిధంగా కాళేశ్వరంలో 1.20 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న మ్యూజియం పనులకు, ఆది ముక్తేశ్వర దేవస్థానం నుండి సరస్వతి ఘాట్ వరకు 2 కోట్ల 38 లక్షల రూపాయల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు, 1 కోటి 55 లక్షల రూపాయలతో నిర్మించిన అన్నదాన సత్రాన్ని మంత్రి ప్రారంభించారు.

## భద్రకాళీ చెరువు రెండో దశ

# పూడికతీత పనులు ప్రారంభం



రూ. 20కోట్ల నిధులతో పనులు పునః ప్రారంభం

మే నెల ఆఖరి వరకు పనులు పూర్తి

నగర మేయర్,కలెక్టర్‌తో కలిసి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

2లో

**వరంగల్ సిటి మార్చి13 ప్రభాతవార్త** భద్రకాళీ చెరువు రెండో దశ పూడికతీత పనులను పచ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నగర మేయర్ గుండు సుధారాణి,హన్మకొండ కలెక్టర్ బల్దియా కమీషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి శుక్రవారం ప్రారంభించారు.99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా భద్రకాళీ పనులు ప్రారంభించామని తెలిపారు.

## పెండింగ్ ఫైల్స్ త్వరగా

# క్లియరెన్స్ చేయాలి..

కలెక్టరేట్ కార్యాలయ విభాగాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్,



2లో

మహబూబాబాద్ టౌన్ ,ప్రభాత వార్త మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఐడిఓసి జిల్లా సమీకృత కార్యాలయ సముదాయం లోని వివిధ విభాగా లలో కార్యాలయంలో శుక్రవారం కలెక్టర్ స్నేహ శబరిష్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు, సిబ్బంది హాజరు పట్టికను తనిఖీ చేసి, ఆన్లైన్ ద్వారా ఫైలింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# గ్యాంగ్ మాస్టర్

## గురువు గౌరవం మట్టిలో..?

మంత్రి పేరుతో బెదిరింపులు..?

పంతులు దందాతో.. శాఖకి మచ్చ?"

ఉపాధ్యాయ వృత్తికి కళంకంగా మారుతున్నాడన్న విమర్శలు

మంత్రికి నేను చెప్పిందే ఫైనల్ అంటూ భూముల సెటిల్‌మెంట్లు..

విధులు పక్కన పెట్టి కోట్లలో వ్యాపారం

"సార్"అక్రమాలపై విద్యాశాఖ కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి ఆరా

«Æ' " >"˙x vØ j¢ ¥ u¤ v¡ ƒ ˙ » ¢ˆ¤‰h

సమాజానికి నీతి బోధించాల్సిన గురువు, ఇప్పుడు భూముల దందాలకు కేంద్రబిందువుగా మారాడన్న విమర్శలు జిల్లా వ్యాప్తంగా చర్చంశానీయంగా వినిపిస్తున్నాయి. ప్రజల్లో అత్యంత ప్రజాదరణ కలిగి,మంచి పేరు ఉన్న ఓ మంత్రి మనిషిని అంటూ భూముల వివాదాల్లో జోక్యం చేసుకుంటూ కోట్ల రూపాయలు సంపాదిస్తున్నాడని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఉపాధ్యాయ వృత్తి గౌరవాన్ని నిలబెట్టాల్సిన వ్యక్తి, అదే వృత్తికి కళంకంగా మారుతున్నాడని ఆ శాఖలోని ఉపాధ్యాయులే మండిపడుతున్నారు.

### మంత్రి మనిషి నంటూ సెటిల్‌మెంట్లు..

జిల్లాలో ఎక్కడైనా భూమి వివాదం ఉందని వినిపిస్తే చాలు.. అక్కడికి ముందుగా చేరేది ఈ బడి పంతులేనని తెలుస్తోంది."మంత్రి నాకు అండగా ఉన్నారు.. అక్కడ నా మాటే ఫైనల్" అంటూ భూముల పంచాయతీల్లో జోక్యం చేసుకుని చివరకు తనకే లాభం వచ్చేలా వ్యవహరిస్తున్నాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజల్లో మంచి పేరు ఉన్న మంత్రి దగ్గర "రాముడు మంచి బాలుడు" అనేలా ఈయన వ్యవహార శైలి తెలవకుండా తెర వెనుక అనేక వ్యవహారాలు నడిపిస్తున్నట్లు టాక్ ఉంది. ఈ సార్ వ్యవహారాలు మంత్రికి మచ్చ తెస్తున్నాయన్న అభిప్రాయం ప్రజలలో వ్యక్తమవుతోంది.

### బడి కంటే భూములు, సెటిల్మెంట్లే ముఖ్యమా...?

స్కూల్‌కు వెళ్లి విద్యార్థులకు పాఠాలు చెప్పాల్సిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు, తన స్థానంలో ఇతరులను పెట్టి పనులు నెట్టుకొస్తున్నాడన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాను మాత్రం రోజంతా భూముల కొనుగోలు, రిజిస్ట్రేషన్లు, సెటిల్‌మెంట్లు, రియల్ ఎస్టేట్ ఒప్పందాలతో బిజీగా ఉంటాడని స్థానికులు చెబుతున్నారు. ప్రభుత్వ జీతం ఒక వైపు.. కోట్ల రూపాయల భూ వ్యాపారం మరో వైపు సాగుతుండటంపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

### వివాదాస్పద భూములపై "సార్" కన్ను..

కుటుంబ తగాదాలు, వారసత్వ వివాదాలు ఉన్న ఆస్తులపై ముందుగా కన్నేసి, సమస్య పరిష్కరిస్తానంటూ మధ్యవర్తిత్వం పేరుతో రంగంలోకి దిగుతాడని సమాచారం. మొదట పంచాయతీ పేరుతో అడుగు పెట్టి, తరువాత తక్కువ ధరకు తన పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకుని, అదే భూమిని తర్వాత భారీ ధరలకు విక్రయిస్తున్నాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### బిల్డర్.. కాంట్రాక్టర్.. పంతులు.

భూములు కొనుగోలు చేసిన తరువాత వాటిపై భవనాలు నిర్మిస్తానని చెప్పి "బిల్డర్"గా కూడా అవతారం ఎత్తుతున్నాడని సమాచారం. తక్కువ ఖర్చుతో ఇళ్లు కడతానని చెప్పి ఒప్పందాలు చేసుకుని చివరకు వివాదాలు సృష్టించిన ఘటనలు కూడా ఉన్నాయని బాధితులు చెబుతున్నారు. ఇదే సమయంలో ఇతరుల పేర్లపై బినామీ కాంట్రాక్టర్లుగా ప్రభుత్వ పనులు చేయిస్తూ నాణ్యత లేని పనులతో కోట్ల రూపాయలు సంపాదించాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### గురువు గౌరవానికి గండం..

సమాజానికి ఆదర్శంగా ఉండాల్సిన గురువు.. భూముల పంచాయతీలతో తిరుగుతుండటం ఉపాధ్యాయ వృత్తికి కళంకమని మండిపడుతున్నారు. విద్యార్థులకు మార్గదర్శకుడిగా ఉండాల్సిన వ్యక్తి, దందాలకు కేంద్రబిందువుగా మారడం బాధాకరమని చెబుతున్నారు. "ఇలాంటి వ్యక్తుల వల్లే గురువు గౌరవం దెబ్బతింటోంది" అని జిల్లా ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంత్రి పేరు చెప్పి భూముల దందా సాగిస్తున్నాడన్న ఆరోపణలపై ఇప్పటికే నిఘా వర్గాలు ఉన్నతాధికారులకి సమాచారం ఇచ్చారని వినికిడి. విద్యాశాఖ కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి సైతం ఈ వ్యవహారంపై లోతుగా ఆరా తీస్తున్నట్టు తెలుస్తోంది. ప్రభుత్వ ఉద్యోగిగా ఉండి కోట్ల రూపాయల వ్యాపారం ఎలా సాగిస్తున్నాడో బయటపెట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఈ వ్యవహారం అంతా మంత్రికి తెలిసే జరుగుతుందా అనే కోణంలో కూడా ప్రజలు అనుమానిస్తున్నారు. ఏది ఏమైనా మంత్రి ఇటువంటి "మాస్టర్"ల అక్రమ వ్యవహారాలపై కన్నేస్తేనే మంత్రికి మంచిదని మంత్రి అభిమానులు, జిల్లా ప్రజలు కోరుతున్నారు.



## భద్రకాళీ చెరువు రెండో దశ

# పూడికతీత పనులు ప్రారంభం

రూ. 20కోట్ల నిధులతో పనులు పునః ప్రారంభం

మే నెల ఆఖరి వరకు పనులు పూర్తి

నగర మేయర్,కలెక్టర్ తో కలిసి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

వరంగల్ సిటి మార్చి13 ప్రభాతవార్త



భద్రకాళీ చెరువు రెండో దశ పూడికతీత పనులను పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నగర మేయర్ [illegible] సుధారాణి,హన్మకొండ కలెక్టర్ బల్దియా కమీషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి శుక్రవారం ప్రారంభించారు.99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా భద్రకాళీ పనులు ప్రారంభించామని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చెరువుకు సంబంధించిన పలు విషయాలపై మాట్లాడుతూ 16.10కోట్ల తో చెరువు పనులు పునః ప్రారంభించామని అన్నారు.చెరువు లో రోప్ వే కోసం టెండర్ పిలిచామని తెలిపారు. మొదటి పూడికతీత పనులు 9 కోట్ల తో ప్రారంభించిన అనుకున్న స్థాయి జరుగలేదని, వాతావరణం అనుకూలంగా లేకపోవడం తో పనులు నిలిచి పోయాయి అన్నారు. రెండో దశ చెరువు పూడికతీత పనులు మే నెలాఖరు వరకు 7 లక్షల క్యూబిక్ మీటర్ల మేర అనుకున్న స్థాయిలో పూర్తి చేస్తామని తెలిపారు. వరంగల్ నగరం అభివృద్ధి కోసం అందరం సమన్వయం తో పని చేస్తుంటే కొందరు అడ్డు పడుతున్నారని అన్నారు.ఎన్ని అడ్డంకులు ఎదురైనా అనుకున్న రీతిలో భద్రకాళీ సుందరి కరుణ తీర్చిదిద్దుతామన్నారు.అలాగే మాడవీదుల తో భద్రకాళీ ఆలయాన్ని భక్తులు సందర్శించేలా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో మేయర్ గుండు సుధారాణి, హన్మకొండ కలెక్టర్(బల్దియా కమీషనర్) చాహత్ బాజ్ పాయ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## భార్యను గొడ్డలితో నరికి చంపిన భర్త

### భూపాలపల్లి మండలం పెద్దాపూర్ లో దారుణం

భూపాలపల్లి, మార్చి 13, ప్రభాతవార్త



భూపాలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. కుటుంబ కలహాల నేపథ్యంలో భర్త తన భార్యను గొడ్డలితో నరికి చంపాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారంభూపాలపల్లి మండలం లోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన గోదారి సమ్మయ్య తన భార్య సంధ్యపై శుక్రవారం తెల్లవారుజామున గొడ్డలితో దాడి చేశాడు. భార్య తనకు మందు పెడుతుందనే అనుమానంతో సమ్మయ్య ఈ ఘాతుకానికి పాల్పడి నట్లు తెలుస్తోంది. భర్త దాడిలో సంధ్య (34) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. కాగా, మూడు నెలలుగా సంధ్య తన పుట్టింట్లోనే ఉంటున్నది. బంధువుల ఇంట్లో చని పోయారని చెప్పి ఆమెను ఇంటికి పిలిపించుకున్న సమ్మయ్య, అనంతరం గొడ్డలితో దాడి చేసి హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. హత్య చేసిన తర్వాత నిందితుడు సమ్మయ్య స్వయంగా వెళ్లి వెంకటాపూర్ పోలీస్ స్టేషన్లో లొంగిపోయాడు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.కాగా మృతురాలికి సాత్విక, సాయికిరణ్ ఇద్దరు పిల్లలు ఉన్నారు.



## పెండింగ్ ఫైల్స్ త్వరగా క్లియరెన్స్ చేయాలి..

కలెక్టరేట్ కార్యాలయ వివిధ విభాగాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్,

« £ ˙¥ ƒ˙ƒ˙ ﬂß ,v¡ ƒ ˙ » ¢ˆ¤‰h మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఐడిఓసి జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలోని వివిధ విభాగా లలో కార్యాలయంలో శుక్రవారం కలెక్టర్ స్నేహ శబరిష్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు, సిబ్బంది హాజరు పట్టికను తనిఖీ చేసి, ఆన్లైన్ ద్వారా ఫైలింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు, కార్యాలయలలో పరిశుభ్రత పాటించాలని, పెండింగ్ ఫైల్స్ త్వరగా క్లియరెన్స్ చేయాల ని, ప్రజా వాణి, తదితర అంశాలపై ప్రజలు చేసుకున్న దరఖా స్తులను వెంటనే పరిష్కరించాలని లేదా సంబంధిత విభాగానికి సిఫారసు చేసి పరిష్కార మార్గం చూపెట్టాలని అన్నారు, జిల్లా వ్యాప్తంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ళ క్లియరెన్స్, కార్యాలయ పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు, కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ అనిల్ కుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పవన్ కుమార్, సిబ్బంది ఉన్నారు.

## పుష్కరాల పనులకు మే I డెడ్‌లైన్..!

-కాళేశ్వరంలో రూ.25కోటల పనులకు మంత్రి శంకుస్థాపన

-పుష్కరాల సమీక్షలో మంత్రి శ్రీధర్‌బాబు ఆగ్రహం..!

-సమీక్షకు సీఈలు లేకపోవడంపై తీవ్ర అసంతృప్తి

« £ ˙ Ł«¡ ¤ , « Ja 13, v¡ ƒ ˙ »¢ˆ¤‰h : పూర్తి చేయాల్సిన పనులకు డెడ్ లైన్ పెట్టండి..అప్పటి వరకు పూర్తి చేయకపోతే అధికారులకు షో కాజ్ నోటీసులు జారీ చేసి శాఖ పరంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. శుక్రవారం మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం ప్రాంతంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. కాళేశ్వరం నుంచి పలుగుల వరకు 22 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించబోయే 7 కిలోమీటర్ల డబుల్ బీటీ రోడ్డు పనులకు, అదేవిధంగా కాళేశ్వరంలో 1.20 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న మ్యూజియం పనులకు, ఆది ముక్తేశ్వర దేవస్థానం నుండి సరస్వతి ఘాట్ వరకు 2 కోట్ల 38 లక్షల రూపాయల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు, 1 కోటి 55 లక్షల రూపాయలతో నిర్మించిన అన్నదాన సత్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాళేశ్వరం మరియు అన్నారం గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను మంత్రి అందజేశారు. అనంతరం కాళేశ్వరం ఈఓ కార్యాలయంలో సరస్వతి అంత్య పుష్కరాలు మరియు రాబోయే గోదావరి పుష్కరాల సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమైన సమావేశానికి ఎస్ఈ స్థాయి అధికారులు హాజరు కాకపోవడంపై మంత్రి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మాకేం పని లేదనుకుంటున్నారా..? పుష్కరాల కంటే ముఖ్యమైన పనులు ఏమి ఉన్నాయి..? అని అధికారులను ప్రశ్నించారు. పుష్కరాల నిర్వహణకు సంబంధించిన పనులను అధికారులు సమన్వయంతో మే మొదటి వారం వరకు వేగంగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన మౌలిక వసతులు, రోడ్లు, పారిశుధ్యం, భద్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. బస్టాండ్‌కు చెరువు స్థలం కేటాయించాలని సీసీఎల్ఏతో ఫోన్‌లో మాట్లాడి చెరువు మొత్తం ఎండి పోయింది, పంటలు కూడా సాగు చేయడం లేదు కాబట్టి బస్ స్టాండ్ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని సూచించారు. బస్ స్టాండ్ స్థలం గెజిట్ లేదు కదా ఎందుకు ఆటంకం కలిగిస్తున్నారని అటవీ శాఖ అధికారులను అడిగితీసుకున్నారు. బస్ స్టాండ్ లేకపోవడం వల్ల భక్తులు ఇబ్బంది పడుతున్నారని, చెరువు సర్వే చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ..నిర్దేశించిన టైంలో గాని శాఖలు అధికారులు వారి కేటాయించిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ధార్మిక సంస్థ సలహాదారుడు గోవింద హరి, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, దేవాదాయ, ఇరిగేషన్, విద్యుత్తు, పీఆర్, ఇరిగేషన్, మిషన్ భగీరథ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-156మందికి అన్ని రకాల వైద్య పరీక్షలు**
**-పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి**
**-హెచ్‌పివి వాక్సిన్ 14 సంవత్సరాల బాలికలకు వేయించాలి**

దుగ్గొండి, మార్చి 13, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని డిఎంహెచ్‌ఓ డాక్టర్ సాంబశివరావు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక స్పెషలిస్ట్ వైద్యులచే వైద్య శిబిరం నిర్వహించారు. ముందుగా 156మందికి అన్ని రకాల వైద్య పరీక్షలు డాక్టర్ రవి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు దూరప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న శిబిరాలకు



అధిక సంఖ్యలో రావాలన్నారు. రక్తపూత పరీక్షలు చేశారు. కొంతమందిని నర్సంపేట ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందేవిధంగా చేస్తామన్నారు. 14సంవత్సరాల బాలికలకు హెచ్‌పివి వాక్సిన్ తప్పకుండా వేయించాలన్నారు. ఇలాంటి వాక్సిన్ వేయిస్తే క్యాన్సర్ వ్యాధులు దరిచేరవని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ ప్రకాష్, డాక్టర్ కిరణ్‌రాజ్, అనుపం



సింధూరి, కావ్య, సర్పంచ్ కామిశెట్టి ప్రశాంత్, ఎస్సై రావుల రణధీర్‌రెడ్డి, హెచ్‌ఈఓ సాంబయ్య, సిహెచ్‌ఓ సలోమి, హెచ్‌వి సంధ్యారాణి, స్టాఫ్‌నర్సు సబిత, ఫార్మసిస్టు విజయలక్ష్మి, డాక్టర్ విజయ్‌కుమార్, ఎల్‌టి స్వప్న, ఏఎన్‌ఎంలు రజిత, కోమల, సరస్వతి, హెల్త్ అసిస్టెంట్ రహ్మాన్, సాయికృష్ణ, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## ఆడుకునే ప్రాయం- అంతలోనే మాయం

**-మాదన్నపేటలో విద్యుత్‌షాక్‌తో బాలుడు మృతి**

నర్సంపేట, మార్చి 13, ప్రభాతవార్త



స్నేహితులందరు అల్లంత దూరన ఆడుకుంటుంది చూసి సరదాగా సైకిల్‌పై అతని వద్దకు చేరుకునే లోపే విద్యుత్ షాక్ మృత్యురూపంలో వచ్చి ఆ బాలుడిని అనంత లోకాలకు తీసుకెళ్లింది. దీంతో పట్టణంలోని ఒకటవ వార్డు మాదన్నపేట గ్రామంలో విషాదం నెలకొన్న సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మాదన్నపేట గ్రామానికి చెందిన దూడల అభినవ్(10) ఉదయాన్నే తయారై పాఠశాలకు పోవడానికి సిద్దమయ్యాడు. ఇంతలోనే ఇంటిపక్క కొంత మంది స్నేహితులు ఆడుకునే దృశ్యం చూసి వారి వద్దకు సైకిల్‌పై వెళ్లాడు. పక్కనే ఉన్న ఇంటి వారు తీసుకున్న కరెంట్ వైరు పేలి మరో కాలిగా ఉన్న తీగను ఆనుకొని ఉంది. అభినవ్ సైకిల్‌పై నుంచి పడబోయి చేతికి కరెంట్ తీగపై పెట్టాడు ఇంతలోనే షాక్ తగిలి క్రింద పడిపోయాడు. వెంటనే పరుగులు తీసిని వారు. అభినవ్‌ను ఆసుపత్రికి తరళించే యత్నం చేయగా అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించుకున్నారు. దూడల జ్యోతి సతీష్ దంపతులకు ఇద్దరు పిల్లలు కాగా అభినవ్ ఒకరు. ఉన్న ఒక్కగానొక్క కొడుకు కళ్ల ముందే మాయం కావడంతో ఆ తల్లిదండ్రులతో పాటు గ్రామస్తులు దు:ఖసాగరంలో మునిగారు. ఇట్టి విషయమై స్థానిక పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# క్రమశిక్షణతో చదువుతే ఉత్తమ ఫలితాలు



దుగ్గొండి, మార్చి 13, ప్రభాతవార్త

విద్యార్థి క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంమోహన్‌రావు, స్థానిక సర్పంచ్ మోడెం మల్లేష్ అన్నారు. మండలంలోని తిమ్మంపేట హైస్కూల్లో శుక్రవారం పదవతరగతి విద్యార్థులకు సోమ స్వప్న ఓంకార్ ఆధ్వర్యంలో స్టడీమెటిరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. ప్రతి విద్యార్థి పరీక్షలు అంటే బయపడకుండా పరీక్ష సెంటర్‌కు వెళ్లి పరీక్షలు రాయాలన్నారు. విద్యార్థులకు తల్లిదండ్రులు జన్మనిస్తే ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి మార్గాలను చూపిస్తారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాను అందేవిధంగా చేస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే విధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అనుమాండ్ల దీలిప్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఈంజపెల్లి భద్రయ్య, ప్రకాష్, కనుకయ్య, మేకల రాజు, కల్పన, శ్రీవాణి, శోభరాణి పాల్గొన్నారు.

# పదవతరగతి పరీక్షల ఏర్పాట్లు పూర్తి



దుగ్గొండి, మార్చి 13, ప్రభాతవార్త

పదవ తరగతి పరీక్షల ఏర్పాట్లు పూర్తి అయ్యింది అని మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ఉదయం 9:30గంటల నుండి 12:30వరకు పరీక్షలు వ్రాస్తారన్నారు. పదవతరగతి పరీక్షలు మార్చి 14 నుండి ఏప్రిల్ 13వరకు పరీక్షలు పూర్తి అవుతాయన్నారు. రెండు సెంటర్లలో పరీక్షలు వ్రాసే విద్యార్థులు 280మంది అన్నారు. దుగ్గొండి హైస్కూల్లో పరీక్షలు వ్రాసే విద్యార్థులు ఏ సెంటర్‌లో డిఓ సిహెచ్ రమేష్, సిఎస్ ఎలుగొండ రామస్వామి, ఇన్విజిలేటర్లు 9మంది మల్లంపల్లిలో డిఓ శ్రీధర్‌బాబు, సిఎస్ భార్గవి, ఇన్విజిలేటర్లు 7గురు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్ష సెంటర్‌కు 8:30వరకు రావాలన్నారు. 9:00గంటల వరకు పరీక్ష సెంటర్‌కు అనుమతించబడును అన్నారు.

# పదో వార్డును పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్



నర్సంపేట, మార్చి 12, ప్రభాతవార్త

నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డును మున్సిపల్ చైర్పర్సన్ పెండం లక్ష్మీ రామానంద్ స్థానిక వార్డు కౌన్సిలర్ హనుమకొండ శ్రీధర్ ఆధ్వర్యంలో శుక్రవారం పరిశీలించారు. రోడ్ల, డ్రైనేజ్ కాలువల నిర్మాణం, అవసరమైన చోట సీసీ కల్వర్టులు నిర్మాణం చేసి మురుగునీరు సజ్జావుగా పోవుటకై తగిన మర్మతులు చేపడతామని వీధి దీపాల ఏర్పాటు చేస్తామని అన్నారు. వార్డుల్లో క్రమం తప్పకుండా చెత్త సేకరణ చేయాలని, పారిశుధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ చింతల సాంబరెడ్డి, వార్డు ముఖ్యులు దేవాండ్ల రాంబాబు, కొలువుల వెంకటేశ్వర్లు, నరేష్, వార్డు ప్రజలు ,మున్సిపల్ అధికారులు కాట శీను, శ్రీధర్, మొగిలి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాల వద్ద అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు

దుగ్గొండి, మార్చి 13, ప్రభాతవార్త




ఈనెల 14 నుండి పదవతరగతి వార్షిక పరీక్షలు జరుగుచున్న పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎస్సై రావుల రణధీర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద నిబంధనలకు విరుద్ధంగా అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. పరీక్ష కేంద్రాలకు 500మీటర్ల వరకు 144సెక్షన్ అమలు ఉంటుందని అన్నారు. పరీక్ష కేంద్రాలకు సమీపంలో ఎలాంటి జిరాక్స్ సెంటర్లను తెరువకూడదన్నారు. పరీక్ష రాసే సమయంలో విద్యార్థులను మాస్‌కాపింగ్ చేసేందుకుగాని ఎవరికైనా బయట వ్యక్తులు సపోర్ట్ చేయడానికి వస్తే వారివల్ల పరీక్ష రాసే వాళ్లు ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రజాపాలన




నర్సంపేట, మార్చి 13, ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సన్నద్ధత దశలో చివరి రోజు కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ ఆధ్వర్యంలో కళాశాల కార్యాలయం, విభాగాలకు సంబంధించిన దస్త్రాలు, ఫైళ్లు, ముఖ్య పత్రాలను క్రమబద్ధీకరించే కార్యక్రమం చేపట్టారు. కార్యాలయంలో ఉన్న పెండింగ్ ఫైళ్లు, పాత రికార్డులు, ముఖ్య పత్రాలను గుర్తించి వర్గీకరించారు. కళాశాలకు సంబంధించిన కార్యాలయ, అకడమిక్ దస్త్రాలను సరైన విధంగా సర్దుబాటు చేసి ఇండెక్సింగ్ ప్రక్రియను ప్రారంభించారు. అలాగే రికార్డుల డిజిటలైజేషన్ ద్వారా భవిష్యత్తులో వేగవంతమైన సేవలు అందించే విధంగా చర్యలు తీసుకున్నారు. అదనంగా కళాశాల ప్రాంగణంలో ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థుల చేత క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించి కార్యాలయ గదులు, ఫైళ్లు, రికార్డులు, ల్యాబ్ పరికరాలు, ఫర్నిచర్, కళాశాల పరిసరాలను శుభ్రపరిచారు. కళాశాల పరిశుభ్రత, పచ్చదనం, క్రమబద్ధమైన నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మొక్కలను నాటి వాటిని పెంచే బాధ్యతను ఎన్సిసి విద్యార్థులకు అంకితం చేశారు. అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది సమిష్టిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

నెక్కొండ, మార్చి 13, ప్రభాతవార్త

గోట్లకొండ గ్రామానికి చెందిన గుగులోతు మక్యా నాయక్ సతీమణి గుగులోతు పూరమ్మ అనారోగ్య కారణంగా మరణించిన విషయం తెలిసి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, వారి కుటుంబ సభ్యులకు తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్ మాజీ ట్రిబ్యునల్ సభ్యులు, మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్ గారు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అజ్మీరా మంగ్యా తండా సర్పంచ్ వెంకన్న, గోట్లకొండ మాజీ సర్పంచ్ కునుసోతు వెంకన్న, అజ్మీరా మంగా తండా ఉప సర్పంచ్ అజ్మీర సుమన్ నాయక్, బిఆర్ ఎస్



సీనియర్ నాయకులు దేవేందర్ నాయక్ గారు, గోట్లకొండ గ్రామ టీఆర్ఎస్ నాయకులు లాలు, దుద్య, వెంకటేష్, పవన్, బిఆర్ఎస్ యువ నాయకులు శ్రవణ్ కుమార్, అభియాదవ్, తిప్పని సుభాష్ తదితరులు పరామర్శించి తమ సానుభూతిని తెలియజేశారు.




# కాటారం పాఠశాలలో ఘనంగా 'స్వయం పరిపాలన' దినోత్సవం

**-ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖాధికారి రాజేందర్**

కాటారం, మార్చి 13, ప్రభాతవార్త



కాటారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో 'స్వయం పరిపాలన దినోత్స వం' శుక్రవారం ఘనంగా జరిగింది. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా, అధికారులుగా మారి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని వైష్ణవి మండల విద్యాశాఖాధికారిణీగా బాధ్యతలు నిర్వహించగా, లూధియా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా వ్యవహరించింది. ఇతర విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు ఎంతో ఉత్సాహంగా పాఠాలు బోధించారు. వీరి బోధనా తీరును చూసి అతిథులు, ఉపాధ్యాయులు ముగ్ధులయ్యారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖాధికారి ముద్రమళ్ల రాజేందర్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి సమాజంలో అత్యంత గౌరవప్రదమైనదని కొనియాడారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే నిర్మితమవుతుందని, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షి ంచారు. అనంతరం స్వయం పరిపాలనలో చురుగ్గా పాల్గొన్న విద్యార్థులకు ఆయన డిక్షనరీలను బహుమతులుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారిణీ శ్రీదేవి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సోమలింగం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రమేష్, ఉపాధ్యాయ బృందం ఈశ్వరి, లక్షి ్మ, నర్సయ్య, ఫణిధర్, సత్యనారాయణ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గంగారం చెరువుల వద్ద పారిశుద్ధ్య పనులు

**-ఘనంగా డ్రై డే కార్యక్రమం విజయవంతం**

కాటారం, మార్చి 13, ప్రభాతవార్త



మండ ల పరిధి లోని గంగారం గ్రామ పంచాయతీలో గ్రామ పరిసరాల పరిశు భ్రతపై ప్రత్యేక దృష్టి సారిం చారు. ఇందులో భాగంగా శుక్ర వారం గ్రామంలోని చెరువులు, కుంటల వద్ద పిచ్చిమొక్కలను తొలగించి శుభ్రం చేయడంతో పాటు 'డ్రై డే' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.గ్రామ సర్పంచ్ బండం శోభరాణి-రాంరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గం మరియు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. వర్షాకాలం దృష్ట్యా నీటి వనరుల వద్ద అపరిశుభ్రత వల్ల దోమలు ప్రబలి వ్యాధులు రాకుండా ముందుస్తు చర్యల్లో భాగంగా ఈ పారిశుధ్య పనులు చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. అనంతరం గ్రామంలోని వీధుల్లో తిరుగుతూ నిల్వ ఉన్న నీటిని తొలగించి బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించారు. ప్రతి శుక్రవారం తమ ఇళ్ల పరిసరాలను పొడిగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ పారిశుధ్య అవగాహన కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బీరెల్లి కరుణాకర్, ఉపసర్పంచ్ నగేష్, వార్డు సభ్యులు నరేష్, మహేందర్, రాజు కుమార్, సమ్మయ్య, సమ్మక్క, సరోజన మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# చిదినేపల్లిలో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు

**-మంత్రి శ్రీధర్‌బాబు మార్గదర్శకత్వంలో అలెప్ సౌజన్యంతో ఏర్పాటు**

**-ప్రారంభించిన సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి**

కాటారం, మార్చి 13, ప్రభాతవార్త



మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకుని, స్వయం సమృద్ధి సాధించాలనే లక్ష్యంతో కాటారం మండలంలోని చిదినేపల్లి గ్రామ పంచాయతీలో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మార్గదర్శకత్వంలో దివంగతనేత, ఉమ్మడి రాష్ట్ర మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు ఆశీస్సులతో అలెప్ సంస్థ ఆధ్వర్యంలో ఈకేంద్రాన్ని ఏర్పాటు చేశారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై రిబ్బన్ కట్ చేసి టెంకాయ కొట్టి శిక్షణ కేంద్రాన్ని అధికారికరంగా ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంత మహిళలు కేవలం గృహిణులుగానే కాకుండా, వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకుని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేక చొరవతో అలెప్ సంస్థ ద్వారా ఈ శిక్షణ అందుబాటులోకి రావడం సంతోషకరమని పేర్కొన్నారు. మహిళల స్వయం సాధికారత కోసం గ్రామ పంచాయతీ తరపున ఎల్లప్పుడూ పూర్తి సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఉచితంగా లభిస్తున్న ఈ అవకాశాన్ని గ్రామ మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొర్రాళ్ల రాజయ్య, సీసీ మారగొని సారక్క, సీఏ గజ్జల స్వరూప, అన్నం సిరివెన్నెల, పంచాయతీ కార్యదర్శి దేవేందర్, మాజీ సర్పంచ్ తాళ్లపెల్లి సమ్మయ్య, వివిధ స్వయం సహాయక సంఘాల మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ముస్లీంల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**-అంకుషాపూర్ సర్పంచ్ సోదరి కల్పన-దేవయ్య**

**-ముస్లీం సోదరులకు 'రంజాన్ తోఫా' పంపిణీ**

కాటారం, మార్చి 13, ప్రభాతవార్త



పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని తెలంగాణ ప్రభుత్వం ముస్లిం సోదర సోదరీమణులకు అందజేస్తున్న రంజాన్ తోఫా (కానుకల) పంపిణీ కార్యక్రమం శుక్రవారం అంకుసాపూర్ మసీదులో ఘనంగా నిర్వహించబడింది. పేద ముస్లిం కుటుంబాలు పండుగను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సోదరి కల్పన-దేవయ్య, ఉప సర్పంచ్ కర్కా ఉమశంకర్ ముఖ్య అతిథులుగా పాల్గొని లబ్ధిదారులకు కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కులమతాలకు అతీతంగా అందరూ పండుగలను జరుపుకోవాలన్నదే ప్రభుత్వ లక్ష ్యమని, ముస్లిం సోదరుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెడుతోందని పేర్కొన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో వార్డు సభ్యులు అస్మా హైదర్ బేగ్, షబానా అంజూమ్, కబీర్ ఖాన్, గోదారి మల్లయ్యలతో పాటు సదర్ మీర్జా మునీర్ బేగ్, నాయబ్ సదర్ అలీమ్ ఖాన్, సెక్రటరీ హైదర్ బేగ్(అజ్జు), అడ్వైజర్ మీర్జా యూసుఫ్ బేగ్, క్యాషియర్ ముజాహిద్, యూనుస్ సహబ్, అహద్ పాషా, జావీద్ బేగ్, కబీర్ ఖాన్, షహీమ్ ఖాన్, నయ్యూమ్ పాషా, షకీల్‌తో పాటు ముస్లిం కమిటీ సభ్యులు, గ్రామంలోని ముస్లిం పెద్దలు మరియు అధిక సంఖ్యలో లబ్ధిదారులు హాజరయ్యారు. కానుకలు అందుకున్న ముస్లిం సోదరులు ప్రభుత్వం తమకు అందిస్తున్న ఈ తోడ్పాటు పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# రాజిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

మల్హార్‌రావు, మార్చి 13, ప్రభాతవార్త

మండలంలోని వల్లెంకుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మాజీ జడ్పీటీసీ ఐత కోమల-రాజిరెడ్డి తండ్రి ఐత సర్వా రెడ్డి ఇటీవల మరణించగా శుక్రవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మృతుడి చిత్రపటానికి పూలమాలవేసి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండా రాజమ్మ, సొసైటీ మాజీ చైర్మన్ ఇప్ప మొండయ్య మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు తప్పనిసరి

**-జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ అసోడా కుమారస్వామి**

కాటారం, మార్చి 13, ప్రభాతవార్త



కాటా రం మండలంలోని కొత్తపల్లి, సుంద రాజ్‌పేట గ్రామాల్లో శుక్రవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ అసోడా కుమారస్వామి ఆకస్మికంగా తనిఖీ చేశారు. టీకా పంపిణీ ప్రక్రియను పర్యవేక్షి ంచిన ఆయన, టీకా రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు, పశుపోషకులు తమ వద్ద ఉన్న ప్రతి పశువుకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని ఆదేశించారు. గాలికుంటు వ్యాధి నివారణపై అవగాహన కల్పిస్తూ, టీకాలు వేయించకపోతే జరిగే నష్టాలను వివరించారు. పాల ఉత్పత్తిలో క్షీ ణత, వ్యాధి సోకిన పశువుల్లో పాల ఉత్పత్తి 50% నుండి 80% వరకు తగ్గిపోతుందన్నారు. కొన్ని సందర్భాల్లో పాలు పూర్తిగా నిలిచిపోతాయని తెలిపారు. నోరు, నాలుక, పెదవులపై పుండ్లు రావడం వల్ల పశువులు మేత మేయలేక తీవ్రంగా బలహీనపడతాయని తెలిపారు. పాదాల్లో పుండ్లు ఏర్పడి పశువులు నడవలేక కుంటుతాయన్నారు. చిన్న దూడలకు ఈ వ్యాధి ప్రాణాంతకంఅని, గుండె సంబంధిత సమస్యల వల్ల దూడలు అకస్మాత్తుగా మరణించే ప్రమాదం ఉందన్నారు. ఇది అంటువ్యాధి కావడం వల్ల మందలోని ఒక పశువుకు వచ్చినా, మిగిలిన అన్ని పశువులకు వేగంగా వ్యాపిస్తుందని తెలిపారు. పాల ఉత్పత్తి తగ్గడం, వైద్య ఖర్చులు పెరగడం వల్ల రైతులకు భారీగా ఆర్థిక నష్టం వాటిల్లుతుందన్నారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో భాగంగా మొత్తం 75 గేదెలకు, 24 ఆవులకు (గోజాతి) గాలికుంటు నివారణ టీకాలు వేసినట్లు అధికారులు వెల్లడించారు. పశువైద్యాధికారులు డాక్టర్ జి. రమేష్, డాక్టర్ ధీరజ్, పశు వైద్య సహాయకులు తుంగల రాజశేఖర్, సుల్తానాబేగం తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ పరిసరాల్లో పరిశుభ్రత కార్యక్రమం



భూపాలపల్లి, మార్చి 13, ప్రభాతవార్త

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం 99 రోజులు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో బాగంగా 26వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ ఒరగంటి రాధ ఐలయ్య ఆధ్వర్యంలో 26వ వార్డు 25వ వార్డు ప్రజల కోసం పోచమ్మ గుడి ఆలయంలో భక్తులు పోచమ్మ బోనాలు సమర్పించడానికి అడ్డుగా ఉన్న కొట్టి పడి వేసిన చెట్లు చెదారం చదును చేయడానికి , మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్ ను కోరగా, వాటిని పరిశీలించి కమిటీ సభ్యులను వివరాలు తెలుసుకొని సింగరేణి ద్వారా ట్రాక్టర్ కేటాయించి పరిసరాలను శుభ్రపరిచారు. ఆలయ పరిశుభ్రతకు స్పందించిన వాటి కౌన్సిలర్ ఒరుగంటి రాధా ఐలయ్యలను పోచమ్మ గుడి కమిటీ అధ్యక్షులు గౌరీ కృష్ణ, వంగపల్లి రాజయ్య, చంద్రయ్య, సూరా రాజేష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్ నిర్లక్ష్యం.. బడిపిల్లలకు భద్రత కరువు..!

**రఘునాథపల్లి, మార్చి 13 ప్రభాతవార్త :**



కుసుంబాయి తండ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రైమరీ పాఠశాలగోడను అర్ధాంతరంగా కూల్చివేయడం తీవ్రవివాదానికి దారి తీసింది. పక్కనే రహదారి పనులు చేపట్టిన కాంట్రాక్టర్ గోడను కూల్చివేసి నిర్లక్ష్యంగా వదిలేయడంతో పాఠశాలలో చదువుతున్న చిన్నారులు, ముఖ్యంగా అంగన్వాడి పిల్లలు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామసర్పంచ్ కొర్ర స్వరూప రాజేందర్‌నాయక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. పాఠశాల గోడను కూల్చివేసిన వారు రోడ్డు పనులు చేపట్టిన కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని ఆగ్రహం వ్యక్తంచేశారు. చిన్నారుల భద్రతను పట్టించుకోకుండా ఇలా వ్యవహరించడం చాలా బాధాకరమన్నారు. గోడ లేకపోవడంతో పాఠశాల ప్రాంగణం రక్షణ లేకుండా మారిందని, అంగన్వాడి పిల్లలు ప్రమాదంలో పడే పరిస్థితి ఏర్పడిందని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి కూల్చివేసిన ప్రైమరీ స్కూల్ గోడను తక్షణమే పునః నిర్మించాలన్నారు. లేకపోతే గ్రామప్రజలతో కలిసి ఆందోళన చేపట్టాల్సి వస్తుందని సర్పంచ్ హెచ్చరించారు. గ్రామ ప్రజలు కూడా ఈ ఘటనపై తీవ్రఆగ్రహం వ్యక్తం చేస్తూ పిల్లల భద్రత దృష్ట్యా వెంటనే గోడనిర్మాణం చేపట్టాలని అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

**కొడకండ్ల, మార్చి 13 ప్రభాతవార్త :**



పరిసర పరిశుభ్రత అందరి బాధ్యత అని అందుకోసం గ్రామ ప్రజలం దరూ సహకరించాలని రామవరం గ్రామ సర్పంచ్ గిరగాని క్రాంతికుమార్ గౌడ్ అన్నారు. శుక్రవారం డ్రై డేగా నిర్వహించారు. గ్రామాల్లోని తిరుగుతూ పంచాయతీ సిబ్బందితో కలిసి అవగాహన కల్పించారు. సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలు వ్యర్థ పదార్థాలను రోడ్లపైన వేయకుండా గ్రామ పంచాయతీ చెత్త సేకరణ వాహనంలోనే వేయాలని సూచించారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు గ్రామ పరిశుభ్రతకు ప్రతీఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కర్ణకంటి శ్రీనివాస్, కార్యదర్శి ఎం.సాంబయ్య, మండల హెల్త్ ఆఫీసర్లు మానస, జ్యోతి, అంగ న్వాడి, టీచర్లు, ఆశావర్కర్లు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**నర్మెట, మార్చి 13 ప్రభాతవార్త :**



ఇప్పలగడ్డ గ్రామపంచాయతీలో శుక్రవారం ఫ్రైడే డ్రై డేలో పశువులకు గాలి కుంటూ వ్యాధి నివారణ టీకాలు శుక్రవారం నిర్వహించారు. అంగన్వాడి సెంటర్‌లో దుస్తులను పంపిణీ చేశారు. సర్పంచ్ ధరావత్ రాజమణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. గాలి కుంటూ వ్యాధి నివారణకు వేసే టీకాలనురైతులు సద్వినియోగం చేసుకో వాలని కోరారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఇట్టబోయిన సురేష్, గ్రామ కార్యదర్శి సంతోష్, ఏపీఓ రమాదేవి, పశువుల అధికారి డాక్టర్ జితేందర్, అంగన్వాడి సూపర్వైజర్ శృతి, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు ఇట్టబోయిన ప్రతాప్, ఫీల్డ్ అసిస్టెంట్ భూక్యారమేష్, మేకల మల్లేష్, వార్డు సభ్యులు మంజుల బలరాం, ఇట్టబోయిన శ్రీనివాస్, బానోతు రవి, బానోత్ కుమార్, అంగన్వాడీ టీచర్ శైలజన్వాడీ టీచర్ శైలజ, ఏఎన్ఎం విజయ, ఆశవర్కర్ ప్రేమలత, గ్రామ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**రఘునాథపల్లి, మార్చి 13 ప్రభాతవార్త :**



మండల ప్రాథమికపాఠశాల మాదారంలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. పాఠశాల విద్యార్థిని శ్రీలేఖ డీఈవోగా, ప్రధానోపాధ్యాయులుగా సిరి, ఎంఈఓ గా మీనా విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయు లుగా స్వయంగా పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ ఆరూరి సరితా మల్లేష్, ఉప సర్పంచ్ బాల్నే శ్రీనివాస్ పంచాయతి కార్యదర్శి కుమార్, మాజీ సర్పంచ్ రాంరెడ్డి, కారోబార్ రాజేష్, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ వై.కనకయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్.కే అబేదాబేగం, ఉపాధ్యాయులు టి.శ్రీకాంత్ పిల్లల తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# అమలు చేయలేని ఫిరాయింపుల చట్టం ప్రజాస్వామ్యానికి భారమే

## -మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్

**నెక్కొండ, మార్చి 13, ప్రభాతవార్త**



దేశంలో అమలవుతున్న ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రజాస్వామ్యాన్ని కాపాడటంలో పూర్తిగా విఫలమైందని, అలాంటి అర్థం లేని చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్ మాజీ సభ్యులు, నెక్కొండ మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్ తీవ్రంగా డిమాండ్ చేశారు. నెక్కొండ మండల కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలు ఇచ్చిన తీర్పును తుంచిపారేస్తూ ప్రజా ప్రతినిధులు బహిరంగంగానే పార్టీలు మారుతున్నా, వారిపై చర్యలు తీసుకోవడంలో ఫిరాయింపుల నిరోధక చట్టం పూర్తిగా చేతులెత్తేసిందని విమర్శించారు. చట్టం ఉన్నా లేకున్నా ఒకేలా మారిపోయిందని, ప్రస్తుతం అది కేవలం కాగితాలపైనే మిగిలిపోయిన నిస్సహాయ చట్టంగా మారిందని ఘాటుగా వ్యాఖ్యానించారు. ప్రజల నమ్మకాన్ని ధ్వంసం చేస్తూ అధికార రాజకీయాల కోసం పార్టీలు మారుతున్న నేతలపై తక్షణ చర్యలు తీసుకునే ధైర్యం ఈ చట్టానికి లేకపోవడం దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. చట్టపరమైన ప్రక్రియలు నెలలు, సంవత్సరాల తరబడి ఆలస్యం కావడం వల్ల ప్రజాస్వామ్య వ్యవస్థనే ఎగతాళి చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం చట్టంలోని లొసుగులను ఉపయోగించుకుంటూ ప్రజా తీర్పును అవమానించే పరిస్థితి కొనసాగుతుంటే, అలాంటి చట్టాన్ని కొనసాగించడం ప్రజాస్వామ్యానికి అవమానమేనని గటిక అజయ్ కుమార్ మండిపడ్డారు. అమలు చేయలేని చట్టాలను కొనసాగించడం కంటే వాటిని పూర్తిగా రద్దు చేసి ప్రజాస్వామ్యానికి న్యాయం చేసే విధంగా కొత్త వ్యవస్థను తీసుకురావాలని ఆయన సూచించారు. రాజకీయాల్లో నైతిక విలువలు కాపాడాలంటే మేధావులు, ప్రజలు ఈ విషయంపై గంభీరంగా ఆలోచించాల్సిన సమయం వచ్చిందని ఆయన అన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**రఘునాథపల్లి, మార్చి 13 ప్రభాతవార్త :**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పీహెచ్‌సీ, రఘునాథపల్లి, వెల్ది గ్రామంలో ఇండ్లలో ఇండోర్ రెసిడ్యూవల్ స్ప్రేను జిల్లా ఆర్ ఆర్‌టీం ప్రత్యేక పర్యవేక్షణలో చేయించడం జరిగిందని కార్యదర్శి జి.కవిత తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి కవితతోపాటు హెచ్ఎ.విష్ణువర్ధన్‌రెడ్డి, ఏఎన్ఎం యశోద, ఆశాలు స్వర్ణకుమారి, అండాలు, డి.రాజకుమారి, గ్రామసిబ్బంది పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి సర్పంచ్ ఆర్థికసాయం



**బచ్చన్నపేట, మార్చి 13 ప్రభాతవార్త :**

మృతుడి కుటుంబానికి మన్‌సాన్‌పల్లి సర్పంచ్ సందీప్ ఆర్థిక సహాయం అందించారు. శుక్రవారం మన్‌సాన్‌పల్లి గ్రామానికి చెందిన అన్నెబోయిన చంద్రమౌళి మృతి చెందిగా విషయం తెలుసకోని మన్‌సాన్‌పల్లి సర్పంచ్ గీస సందీప్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.7వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పండుగ శ్రీకాంత్, పొన్నం కృష్ణ, జంగిటి కిష్టయ్య, దేశెట్టి శ్రీశైలం, ఎ.సందీప్, రెడ్డబోయిన శ్రీధర్, వల్లేపు ఉపేందర్, గీస పూర్ణచందు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల ద్వారానే మహిళల ఆర్థికాభివృద్ధి

**బచ్చన్నపేట, మార్చి 13 ప్రభాతవార్త :**

మహిళ సంఘాల ద్వారానే మహిళల ఆర్థిక అభివృద్ధి అని బండనాగారం సర్పంచ్ ఇజ్జగిరి రాములు అన్నారు. శుక్రవారం బండనాగారం గ్రామ పంచాయితీలో వైష్ణవి వి.ఓ లోగ్రామ సర్పంచ్ ఇజ్జగిరి రాములు, వి.ఓ అధ్యక్షురాలు ఇమ్మడి పులమ్మ మదర్ థెరిస్సా సంఘంలోని మనేపల్లి వసంతకు మేకల పెంపకంగురించి రెండులక్షల విలువైన చెక్కును అందజేసినట్లు, అలాగే పెరటి కోళ్ల పెంపకం గురించి అర్చన సంఘానికి శివరాత్రి మమత రూ.3వేలు, దండుగుల సుజాత రూ.3వేలు మదర్ థెరిస్సా సంఘములోని మనేపల్లి శ్రీలత రూ.వేలు, మనేపల్లి వసంత రూ.3వేలు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సిసి రఘుకుమార్, వి.ఓ.ఎ సందుల సుష్మ, ఉపసర్పంచ్ మనేపల్లి మల్లయ్య, అన్ని సంఘాల అధ్యక్షులు సభ్యులు పాల్గొన్నారు.



## పరీక్షల్లో విద్యార్థులు ఉన్నత ఫలితాలు సాధించాలి

**దేవరుప్పుల, మార్చి 13 ప్రభాతవార్త :**



నేటి (శనివారం)నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి వార్షిక పరీక్షలను పురస్కరించుకొని దేవరుప్పుల మండలకేంద్రంలోని బాలయేసు ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో విద్యార్థుల విజయార్థం శుక్రవారం ప్రత్యేకపూజలు, ప్రార్థనలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో ఫాదర్ దిలీప్ కుమార్, ఫాదర్ థామస్, ఫాదర్ కిరణ్ ముఖ్యఅతిథులుగా పాల్గొని విద్యార్థులు పరీక్షల సమయంలో ప్రశాంతంగా ఉండాలని, తాము చదివిన అంశాలను చక్కగా గుర్తుంచుకుని పరీక్షలు రాయాలని వారు ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులందరికీ పరీక్షలకు ఉపయోగపడే ఎగ్జామ్ మెటీరియల్‌ను అందజేసి ఆశీర్వదించారు. పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ జేసురాజ్ మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా పూర్తి ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరుకావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మదన్‌మోహన్, మహేష్, బాలరాజు, క్రిష్ణ, భాస్కర్, పాషా ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాల ప్రహరీగోడ పనులు ప్రారంభించిన సర్పంచ్



**రఘునాథపల్లి, మార్చి 13 ప్రభాతవార్త :**

రఘునాథపల్లి మండలగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 150మీటర్ల ప్రహరీ గోడ పనులను గ్రామసర్పంచ్ డ్యాగల రాజశేఖర్. శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజశేఖర్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో పాఠశాలకు 150 మీటర్ల ప్రహరీ గోడ పనులకు రూ.10లక్షల నిధులను మంజూరు చేయించారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొమురయ్య, ఎపీసీ చైర్మెన్ ఉత్తపు ఉమారాణి సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు రాజుపల్ రెడ్డి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మ్యాపింగ్ పకడ్బందీగా చేయాలి

ప్రతి పోలింగ్ స్టేషన్‌కు బూత్ లెవల్ అధికారి: సీఈఓ సుదర్శన్ రెడ్డి





**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నేపథ్యంలో మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌కు బూత్ లెవల్ అధికారిని నియమించి ఇంటింటికి తిరిగి మ్యాపింగ్ పూర్తి చేయాలని తెలిపారు.శుక్రవారం హైదరాబాద్ నుంచి జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ములుగు కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ పాల్గొన్నారు. బూత్ లెవల్ అధికారులకు గ్రామ పాలన అధికారులు తదితరులను సహాయకులుగా నియమించి పనులు త్వరగా పూర్తిచేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ఫారం 6, 7, 8 దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి బూత్ స్థాయి ఏజెంట్ల నియామకానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా టెన్త్ పరీక్షలు రాయాలి

**అన్ని ఏర్పాట్లు పూర్తిచేశాం.**

**డీఈఓ సిద్ధార్థ రెడ్డి.**



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,** శనివారం నుంచి ప్రారంభమయ్యే పదవ తరగతి వార్షిక పరీక్షలకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. సిద్ధార్థ రెడ్డి తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని సూచించారు. జిల్లాలో మొత్తం 20 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి కేంద్రానికి చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లను నియమించామని చెప్పారు. జిల్లాలో మూడు సిసెంటర్లు ఏర్పాటు చేసి ప్రత్యేక కస్టోడియన్లను నియమించినట్లు వెల్లడించారు.పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్ తప్ప ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురావద్దని, గంట ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. జిల్లాలో మొత్తం 3290 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరు, వైద్య సదుపాయాలు, తగిన వెలుతురు వంటి ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.హాల్ టికెట్ పోయిన విద్యార్థులు ఇంటర్నెట్ నుంచి డౌన్‌లోడ్ చేసిన ప్రతిని కూడా ఉపయోగించుకోవచ్చని తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మేడారం అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

ఇందిరమ్మ ఇళ్ల పూర్తి, అంగన్వాడీలకు పౌష్టికాహారం: కలెక్టర్







**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** మేడారం శ్రీ సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్ద వేసవి దృష్ట్యా చలవ పందిర్లు ఏర్పాటు చేయాలని, ఆలయ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. శుక్రవారం తాడ్వాయి మండలం మేడారం ఆలయ పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఆలయ ప్రాంగణంలో డ్రైనేజ్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, ఫ్లోరింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఊరట్టం గ్రామపంచాయతీ కొత్తూరు హ్యాబిటేషన్‌లో 99 రోజుల ప్రజా ప్రణాళికలో భాగంగా జరుగుతున్న పరిశుభ్రత కార్యక్రమాలను పరిశీలించి, మురికి కాలువలను శుభ్రం చేయాలని తెలిపారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను త్వరగా పూర్తి చేసి ఉగాది నాటికి గృహప్రవేశాలు జరిపించాలని లబ్ధిదారులకు సూచించారు.అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులు వెంటనే పరిష్కరించాలి

**నేర సమీక్షలో ఎస్పీ కేకాన్ సుధీర్ రామనాథ్ హెచ్చరిక.**






**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,** జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, పురోగతి లేకుంటే శాఖాపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ కేకాన్ సుధీర్ రామనాథ్ (ఐపీఎస్) హెచ్చరించారు. జిల్లా స్థాయి నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఆయన నిర్వహించారు. కేసులపై సమీక్ష.. సమావేశంలో ములుగు, ఏటూరునాగారం డివిజన్లకు చెందిన ఎస్‌డీపీఓలు, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు. పెండింగ్ కేసులు, తీవ్రత ఎక్కువైన నేరాలు, ఆస్తి సంబంధిత కేసులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. మహిళలపై నేరాల కేసులకు ప్రాధాన్యం.మహిళలపై నేరాలు, పోక్సో కేసులను ప్రత్యేకంగా పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా దర్యాప్తు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను కూడా అత్యంత ప్రాధాన్యంతో విచారించాలని సూచించారు. అక్రమాలపై కఠిన చర్యలు.ఎన్‌డీపీఎస్ కేసులు, అక్రమ ఇసుక రవాణా, అక్రమ మద్యం, పీడీఎస్ బియ్యం రవాణా, బ్లాక్ జాగ్గరీ వంటి కేసులపై సమీక్ష నిర్వహించి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజలకు భద్రత కల్పించాలి.జిల్లాలో నేర నియంత్రణకు ప్రతి పోలీసు అధికారి బాధ్యతగా పని చేసి ప్రజల్లో భద్రతా భావం పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. సమావేశంలో ఏఎస్పీ మనన్ భట్, అదనపు ఎస్పీ సదానందం, డీఎస్పీ కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ములుగు వార్త

# గ్యాస్ కొరత లేదు

**ఆపోహలు నమ్మవద్దు.**

**బ్లాక్ మార్కెట్‌పై కఠిన చర్యలు**

**: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.**

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,** రాష్ట్రంలో ఎల్‌పీజీ గ్యాస్ కొరత లేదని,సరఫరాపై జరుగుతున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని రాష్ట్ర పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాలతో ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారని ఆయన అన్నారు.శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో 810 డిస్ట్రిబ్యూటర్ల ద్వారా రోజుకు సుమారు 2.5 లక్షల గ్యాస్ సిలిండర్లు సరఫరా అవుతున్నాయని బాట్లింగ్ ప్లాంట్లలో ఎక్కడా కొరత లేదని స్పష్టం చేశారు.అపోహలను ఆసరాగా చేసుకుని గ్యాస్ నిల్వలు చేయడం, బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 288 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. జిల్లాల్లో ప్రత్యేక కమిటీలతో సరఫరా పరిస్థితిని పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ములుగు కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ పాల్గొన్నారు. జిల్లాలో గ్యాస్ కొరత లేదని, అవసరమైన మేరకు నిల్వలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు.

# పేదలకు కంటి వెలుగు.

**భూక్య జంపన్న ఆధ్వర్యంలో ఉచిత మెగా శిబిరాలు.**

**ములుగు ప్రభాత వార్త,** కంటి సమస్యలతో బాధపడుతున్న పేదలకు అండగా బీఆర్ఎస్ జిల్లా నాయకుడు భూక్య జంపన్న ఉచిత మెగా కంటి



వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. ఇటీవల తాడ్వాయిలో నిర్వహించిన శిబిరం ద్వారా ఎంపికైన రోగులకు హైదరాబాద్‌లో కంటి ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించగా, వారు శుక్రవారం తిరిగి మండల కేంద్రానికి చేరుకున్నారు.ఈ నెల 11న తాడ్వాయిలో నిర్వహించిన శిబిరంలో కంటి సమస్యలతో ఉన్న పలువురిని గుర్తించి హైదరాబాద్‌కు తరలించి నిపుణుల ద్వారా ఆపరేషన్లు చేయించారు. ఆపరేషన్లు పూర్తయి రోగులు తిరిగి రావడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.26 విడతలుగా వైద్య శిబిరాలు.ములుగు నియోజకవర్గంలోని మారుమూల గ్రామాల ప్రజలకు ఆరోగ్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఇప్పటివరకు 26 విడతలుగా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించినట్లు జంపన్న తెలిపారు. వీటి ద్వారా సుమారు 16 వేల మందికి బీపీ, షుగర్, కంటి పరీక్షలు నిర్వహించామని చెప్పారు.3,284 మందికి కంటి ఆపరేషన్లు.కంటి సమస్యలతో బాధపడుతున్న పేదలను గుర్తించి ఇప్పటివరకు 3,284 మందికి విజయవంతంగా కంటి ఆపరేషన్లు చేయించినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. జంపన్న చేపడుతున్న సేవా కార్యక్రమాలకు స్థానిక ప్రజలు ప్రశంసలు వ్యక్తం చేస్తున్నారు.

# ప్రభుత్వ భూములను కాపాడడంలో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం

ఆదివాసులకు ఒక న్యాయం.

గిరిజనేతరులకు ఒక న్యాయం

**1/70 చట్టానికి రెవెన్యూ అధికారులు తూట్లు**

గొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి



**వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త:** వెంకటాపురం మండలంలో రోజురోజుకు ప్రభుత్వ భూములకు రెక్కలు వచ్చాయని,దీంతో కొందరు అక్రమాలకు పాల్పడుతూ ప్రభుత్వ భూములను కబ్జాలు చేస్తున్నారని,ఆ భూములను కాపాడడంలో రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి ఆరోపించారు. వెంకటాపురం మండల కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణలో గొండ్వానా సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి హాజరై మాట్లాడుతూ. వెంకటాపురం మండలం గ్రామ కంఠంలో ఉన్న ప్రభుత్వ భూములను గిరిజనేతరులు ఆక్రమిస్తున్న రెవెన్యూ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని పూనెం సాయి ప్రశ్నించారు.అదే ప్రభుత్వ భూముల్లో ఆదివాసీలు గుడిసెలు వేసుకొని ఉంటే వాటిని తొలగిస్తారు కాని,షెడ్యూల్డ్ ప్రాంతాల్లో 1/70 చట్టానికి విరుద్ధంగా గిరిజనేతరులు ఆక్రమించి విక్రయాలు జరుపుతుంటే రెవెన్యూ అధికారులు నిద్ర పోతున్నారా అని ప్రశ్నించారు. ఆదివాసులకు ఒక న్యాయం,ఆర్థికంగా రాజకీయంగా ఉన్న గిరిజనేతరులకి ఒక న్యాయం మా... అని ధ్వజమెత్తారు. వెంకటాపురం గ్రామకంఠం భూములు దాదాపు 100 "ల ఎకరాలు అన్యాక్రాంతమైందని,అధికార పార్టీ చెందిన వ్యక్తి 40 సెంట్లు భూమిని ఆక్రమించుకొని చుట్టూ ఫెన్సింగ్ వేసి విక్రయాలు చేస్తున్న రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వెనుక ఉన్న మతలబు ఏమిటని ప్రశ్నించారు?ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడుతుంటే ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం ఆర్థికంగా బలమైన వ్యక్తి కాబట్టి అతని నుండి ముడుపులు వస్తున్నాయా అనే ఉద్దేశంతో కాలయాపన చేస్తున్నారని పూనెం సాయి ఆరోపించారు.ప్రభుత్వ భూములను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతుంటే వారి మీద ఎలాంటి చర్యలు కేసులు పెట్టకుండా భూ కబ్జాదారులకు వత్తాసు పలకడం సరికాదని హితవు పలికారు.జిల్లా అధికారులు పూర్తి పరిశీలన చేసి ప్రత్యేక కమిటీ నియమించి,వెంకటాపురం మండల కేంద్రంలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను వెల్లికి తియ్యాలని అన్నారు.కబ్జాకి గురైన ప్రభుత్వ భూములను గుర్తించి అధికారులు స్వాధీనం చేసుకొని ప్రభుత్వ అవసరాలకు ఉపయోగించాలని, ప్రభుత్వ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మూణేశ్వరావు,సూర్యం ఉన్నారు.

# మేము అంతా బ్రాహ్మణులమే, కులాలపేరుతో గొడవలు వద్దు.

మల్లూరు గుట్టపై వివాదాలు సృష్టించవద్దు.

మాకు కుల సర్టిఫికెట్ లు అవసరం లేదు.

తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేందర్ శర్మ.



**మంగపేట మార్చి13, ప్రభాత వార్త.** కులాల మధ్య చిచ్చు పెట్టి ఏదో చేద్దామనుకుంటే కుదరదని, 40సంవత్సరాలకు పైగా గుడిలో పూజారులుగా పని చేస్తుంటే అడ్డురని కులం నేడు మీకు ఎందుకు అడ్డువస్తుంది. ఆలయాలల్లో స్వార్థం పనికి రాదని అందరి చరిత్రలు బయట పెడతామని తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేందర్ శర్మ వివాదాలు సృష్టిస్తున్న వారిపై తీవ్ర స్థాయిలో ధ్వాజమెత్తారు. మంగపేట మండలం మల్లూరు గ్రామం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో అర్చకుల మధ్య విభేదాలను పరిష్కరించడానికి తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేందర్ శర్మ, తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తణుగుల రత్నాకర్, మలుగు జిల్లా బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షుడు ఎల్లప్రగడ సూర్యనారాయణ శర్మ, నాగేశ్వరా శర్మ, మణికంఠ శర్మ, బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర నాయకులు గూడా వాసుదేవ మూర్తి, ఏడు నూతుల ఈశ్వర్ చంద్, అనిపెద్ది మురళీమోహన్ శర్మ,రాజీవ్ శర్మ, ముక్కామల వెంకట నారాయణ శర్మ, వీరు అందరూ కలిసి శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకుని దేవాలయంలో జరుగుతున్నటువంటి వివాదాల విషయంలో సంబంధిత దేవాలయ ఉద్యోగులను అర్చకులను సంప్రదించి గత రెండు రోజుల క్రితం స్థానిక తహసీల్దార్ తోట రవీందర్ కి పై దేవస్థానం రిటైర్డ్ అర్చకుడు భద్రాచలం క్షేత్ర అర్చకులు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం లో పనిచేస్తున్న బ్రాహ్మణ వర్గానికి చెందిన అర్చకులపై ఫిర్యాదు చేసిన దృష్ట్యా కులాల ప్రస్తావన తీసుకురావడం సమన్యాసం కాదని వినతి పత్రంలో పేర్కొనడం జరిగింది. ఈ సందర్భంగా మంగపేట మండల కేంద్రంలో ఉన్న తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి వారు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మాట్లాడుతూ బ్రాహ్మణ శ్రీ వైష్ణవ ఆరాధ్య మాధ్వ, నియోగి శాఖలు బ్రాహ్మణ శాఖకిందుకే వస్తాయని ఈ ఐదు శాఖల వారు ప్రతినిత్యం సంధ్యావందనంలో శర్మ అని చెప్పుకోవాల్సిందే. దేవాదాయ ధర్మాదాయ శాఖ సెక్షన్ 43 కింద రిజిస్టర్ కాబడ్డ దేవాలయంలో ఆగమానుసారంగా దేవాదాయ శాఖ ఉత్తీర్ణులు అయినటువంటి అర్చకులు శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో బ్రాహ్మణులు వైష్ణవులు కలిసి 40 సంవత్సరలు గా పనిచేస్తున్నటువంటి సందర్భంలో ఇప్పుడు శాఖ బేధం ఎందుకు వచ్చిందో ఫిర్యాదు చేసినటువంటి వ్యక్తులే సమాధానం చెప్పాలి. భద్రాచలం క్షేత్రం నుండి అక్కడ ఉన్నటువంటి అర్చకులు స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ కి వచ్చి హడావుడి చేయడం ఏంటి? బ్రాహ్మణులు వేరు వైష్ణవులు వేరా, భద్రాచల క్షేత్రంలో రామ్ నారాయణ రామ్ నారాయణ అనే పదాన్ని కల్యాణోత్సవంలో ఉచ్చరించడం వలన. భద్రాచలం లో ఉన్నటువంటి బ్రాహ్మణులందరూ ఈ పదాన్ని వ్యతిరేకించారు కదా? వైష్ణవ జాతివి మొత్తం విమర్శించారు కదా అప్పుడు తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర నాయకునిగా మీ వైష్ణవ సాంప్రదాయానికి సహకరించానా లేదా? ఆత్మ విమర్శన చేసుకోవాలని భద్రాచల అర్చకులకు సూచించారు. ఇప్పటికే ఆలయాల్లో మరుగున పడుతున్న సాంప్రదాయాలను గౌరవించుకుంటూ దేవాలయాల అభ్యున్నతికి భక్తుల క్షేమం కొరకు సహకరించాలని గంగు ఉపేందర్ శర్మ పేర్కొన్నారు. దేవాదాయ శాఖ పరిధిలో ఉన్నటువంటి దేవాలయాల్లో ఆగమ విరుద్ధంగా ఏ అర్చకుడు కూడా అర్చనాది కార్యక్రమాలు నిర్వహించకూడదని గంగు ఉపేందర్ శర్మ పేర్కొన్నారు. తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తనుగుల రత్నాకర్ మాట్లాడుతూ ఏ అర్చకుడు అయినా దేవాదాయ చట్టం ప్రకారంగానే అర్చకుల నియామకం ఉంటుందని ఈ విషయంలో హైకోర్టు సుప్రీంకోర్టు న్యాయస్థానాల జడ్జిమెంట్లు ఉన్నాయని ఇలాంటి చిన్న చిన్న సంఘటనల విషయం లోపల విమర్శలు చేయడం ఘర్షణలు సృష్టించడం తగదని అర్చకులు వైష్ణవ బ్రాహ్మణ సాంప్రదాయం ప్రకారంగా కొన్ని దేవాలయాల్లో ఆ విధమైన ఏర్పాట్లు ఉన్నాయని వేములవాడలో వైష్ణవులు ఉన్నారని ధర్మపురి క్షేత్రంలో బ్రాహ్మణులు ఉన్నారని అయినంత మాత్రాన ఎక్కడ ఘర్షణలు లేవని ఈ యొక్క దేవాలయం లోపలనే భద్రాచలం అర్చకులు ఈ దేవస్థాన రిటైర్డ్ అర్చకుడు తప్పుడు సమస్యలు సృష్టిస్తున్నారని ఈ విషయంలో వైష్ణవ పాంచరాత్ర ఆగమ పండితుడు శ్రీత్రిదండి చిన్న జీయర్ స్వామి సమక్షంలోనే తేల్చుకోవడానికి కూడా మేము సిద్ధంగా ఉన్నామని రత్నాకర్ పేర్కొన్నారు. మధ్యాహ్నం 3 గంటలకు ములుగు జిల్లా కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ కి మెమోరాండం సమర్పించడం జరిగింది. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ దృష్టికి కూడా తీసుకపోవడం జరిగింది అని వారు తెలిపారు.

# విద్యార్థుల భవిష్యత్‌కు పదవ తరగతే ముఖ్యం

**గఫార్ ఖాన్. మంగపేట మార్చి13, ప్రభాతవార్త.**

మంగపేట మండల కేంద్రంలో ఉన్నటు వంటి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటు వంటి పదవ తరగతి విద్యార్థులకు మంగపేట మండలంలో ఉన్న హబీబ్ మెడికల్ షాప్ యజమాని మహ్మద్ గఫార్ ఖాన్ ఎగ్జామ్ పాడ్స్ మరియు ఎగ్జామ్స్ మెటీరియల్స్ అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మంగపేట మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల బృందం పాల్గొనడం జరిగింది



ఏటూరునాగారం వార్త

# ఆకస్మికంగా పసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ని తనఖి చేసిన జిల్లా కలెక్టర్.

ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి.

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.99 రోజుల ప్రజా ప్రణాళిక లో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ గోవిందరావుపేట మండలంలోని పసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హాజరు పట్టికను పరిశీలించి, అందరూ రెగ్యులర్ గా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్యులు ఇతర సిబ్బంది సమయానికి సమయపాలన పాటిస్తున్నారా, లేదా ఉచితంగా మందులు సరఫరా చేస్తున్నారా, లేదా అనే అంశాలను రోగులను, అడిగి తెలుసుకున్నారు. వైద్యశాల పరిసర ప్రాంతాలను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. వైద్యులు ఇతర సిబ్బంది విధిగా సమయపాలన పాటించాలని ప్రజలు వేచి ఉండే పరిస్థితి రాకూడదని సూచించారు. గర్భిణీ స్త్రీలకు పరీక్షలు నిర్వహించి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్యను పెంచేలా అవగాహన కల్పించాలని వైద్యులను ఆదేశించారు. ఆసుపత్రిలో అత్యవసర మందుల కొరత లేకుండా చూసుకోవాలని, ఫార్మా స్టాక్ రిజిస్టర్‌ను ప్రతిరోజూ అప్‌డేట్ చేయాలని ఫార్మసిస్ట్‌ను సూచించారు. ఆరోగ్య కేంద్రంలో నిరుపయోగమైన అయినా పరికరాలను తొలగించాలని, ఆరోగ్య కేంద్రం చుట్టూ ఉన్న పరిసరాలను పరిశీలించి , పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు.ఆసుపత్రి వార్డులు, వాష్‌రూమ్‌లను నిరంతరం శుభ్రం చేయించాలని, వైద్యం కోసం వచ్చేవారికి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మధు, ఇతర సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ పి వి వ్యాక్సిన్ గర్భాశయ క్యాన్సర్ నిరోధానికి ఎంతగానో ఉపయోగపడుతుంది

**ప్రభాతవార్త ఏటూరునాగారం మార్చి 13:**



హెచ్ పి వి వ్యాక్సిన్ గర్భాశయ క్యాన్సర్ నిరోధానికి ఎంతో ఉపయోగ పడుతుందని, భవిష్యత్తులో బాలికలకు గర్భాశయ క్యాన్సర్లు రాకుండా ముందస్తుగా హెచ్ పి వి వ్యాక్సిన్లు తీసుకోవాలని జిల్లా శిశు ఆరోగ్యం వ్యాధి నిరోధక టీకాల ప్రోగ్రామ్ అధికారి డా "నాగా అన్వేష్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని సామాజిక ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్ పి వి వ్యాక్సిన్ కేంద్రాన్ని ప్రారంభించారు .అనంతరం కేజీబీవీ పాఠశాలలో చదువుకుంటున్న బాలికలకు హెచ్ పి వి యొక్క వ్యాక్సిన్ ప్రాధాన్యతను వివరించారు. 14 సంవత్సరాల నుండి 15 సంవత్సరాలు పడిన బాలికలందరూ ఈ వ్యాక్సిన్ తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. తల్లిదండ్రుల ఇష్టంతోనే ఈ వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. దీనివల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని చాలా సురక్షితమైన వ్యాక్సిన్ అని తెలిపారు. ఉదయం అల్పాహారం తీసుకున్న తర్వాతనే ఈ వ్యాక్సిన్ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సుష్మ, డెమో సంపత్ హెడ్ నర్సులునాగదేవి పద్మావతి స్టాఫ్ నర్స్ సౌజన్య కేజీబీవీ ప్రిన్సిపాల్ అరుణ ఏఎన్ఎం స్వరూప ఆరోగ్య కార్యకర్త భాగ్య ఆశ స్వరూప తదితరులు పాల్గొన్నారు.




# పేదల సొంతింటి కళ నెరవేర్చే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

## ఎమ్మెల్యే, కేఆర్.నాగరాజు

**కాజిపేట్ మండల్ మార్చి13(ప్రభాతవార్త)**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 45వ డివిజన్ పరిధి లోని తరాలపల్లి గ్రామానికి చెందిన సింగారపు అరుణ,వెంకటేష్ దంపతులకు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రభుత్వం నుంచి కేటాయించిన 5 లక్షల ఆర్థిక సహాయంతో తమ ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకున్నారు. ఆ నివాసానికి శుక్రవారం రోజున కొత్త ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్యతిధిగా పాల్గొని గృహ ప్రవేశం చేసి వారి!!కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపిన, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి, కేఆర్.నాగరాజుఅనంతరం ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన సింగారపు అరుణ,వెంకటేష్ కి నూతన వస్త్రాలు పెట్టి ఆశీర్వదించి శుభాకాంక్షలు, తెలియజేశారు.ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు తమ గృహ ప్రవేశానికి విచ్చేసిన



ఎమ్మెల్యే నాగరాజు ని శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజుమాట్లాడుతూ.ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల నెరవేరుతోంది. పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం. పేదల ముఖంలో చిరునవ్వు చూడటమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం" అని పేర్కొన్నారు.గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అని చెప్పి పేదలకు ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయకుండా ప్రజలను మోసం చేశారని విమర్శించారు. కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు నిజమైన న్యాయం జరుగుతోందని స్పష్టం చేశారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.రానున్న రోజుల్లో మరింత మంది పేదలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే నాగరాజు, ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, కర్ర.హరీష్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎం.డి బషీర్, డివిజన్ నాయకులు నర్మెట్ట వెంకటరమణ గౌడ్,సదానందం,శ్రీనివాస్ రెడ్డి, నీలం రజినీ,గుర్రం జ్యోతి,బస్కె ప్రణయ్, కృష్ణ తో పాటు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నలుదిక్కుల దిక్సూచిగా నారాయణపేట డిపో ఉద్యోగస్తులు

## నర్సంపేట డిపో కండక్టర్ కుటుంబానికి 21 వేల రూపాయల ఆర్థిక సహాయంతో ఉదారత

**మార్చి 13, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**



అనూహ్యం, అద్భుతం, విశేష స్పందన. 94 సంవత్సరాల ఆర్టీసీ చరిత్రలో తొలి సారిగా ఆర్టీసీ కార్మికులు నర్సంపేట డిపో కండక్టర్ మృతుడు బొమ్మ రాజ్ కుమార్ గౌడ్ కుటుంబ విషయంలో రాష్ట్ర ఆర్టీసీ డిపోలు స్పందిస్తున్న తీరుకు నిదర్శనం ఇది. మొన్న మహబూబ్ నగర్, నిన్న జనగామ డిపో ఉద్యోగస్తులు 26 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన కొద్ది గంటలలోపే ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడానికి మరో డిపో ముందుకొచ్చి తమ ఉదారత చూపించింది. అదే నారాయణపేట డిపో ఉద్యోగస్తులు. తండ్రి లేదని, ఇక రాదని తెలిసి బాధపడుతున్న ఆ చిన్నారుల పసి హృదయాల మనసును తెలుసుకొని విశాల హృదయంతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మానవత్వానికి మణిహారంలా మారారు నారాయణపేట డిపో ఉద్యోగస్తులు. నిష్కల్మషమైన మనసుతో 21 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి రాష్ట్ర ఆర్టీసీ కార్మికులకు దివిటీలా నిలిచారు. ఇట్టి డబ్బులను వారి డిపో మేనేజర్ టి.లావణ్య సమక్షంలో అందజేసి ఆ తర్వాత ఆన్లైన్లో నర్సంపేట డిపోకి చెందిన డ్రాక్టర్ గొలనకొండ వేణుకు చేరవేశారు. ఇదంతా అతను ముందుపడి రాష్ట్ర ఉద్యోగులకు అవగాహన కల్పించడం వలన అందరు ముందుకు వస్తున్నారు. అతని ఆశయం గొప్పది. ఆర్టీసీలో అదే రోజు ఆర్టీసీ కుటుంబాలను ఆదుకోవడానికి వేణు వినూత్నంగా ఒక కొత్త పథకానికి శ్రీకారం చుడుతున్నాడు. దీనికి ఎంతో చొరవ, శ్రద్ధ తీసుకొని ముందడుగు వేసిన నారాయణపేట డిపోకి చెందిన కేఎస్. చారి, ఏడీసీ, కి నర్సంపేట డిపో కార్మికుల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నట్లు వేణు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలమ్మ, డిప్యూటీ సూపరింటెండెంట్ (టి), పి.నరేందర్, డిప్యూటీ సూపరింటెండెంట్, పి.కిష్టయ్య, డిప్యూటీ సూపరింటెండెంట్ (ఎఫ్), యాదయ్య, ఎం.ఎం.రెడ్డి, ఎస్. డి. ఐ తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో మాజీ జెడ్పిటిసి వంగాల రమాదేవినారాయణరెడ్డి

**శాయంపేట, మార్చి 13,(ప్రభాతవార్త):**

శాయంపేట మండలం నేరేడుపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ వీరాభిమాని బేరుగు రాకేష్ వివాహ మహోత్సవం శుక్రవారం గ్రామంలో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు శాయంపేట మాజీ జెడ్పిటిసి వంగాల రమాదేవి నారాయణరెడ్డి కుటుంబ సమేతంగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదిస్తూ వారు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. వేడుక ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించబడింది.

# గ్యాస్ కొరత ఏర్పడకుండా ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు చేపట్టాలి

## పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి

## సి.పి.ఐ.(ఎంఎల్) మాస్ లైన్ ఉమ్మడి

## వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి డిమాండ్

**మార్చి 13, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**



దేశంలోని ప్రజలకు వంట గ్యాస్ కొరత ఏర్పడకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు చేపట్టాలని, గ్యాస్ కొరతను సృష్టిస్తూ, నిబంధనలకు విరుద్ధంగా గృహ అవసరాలకు కాకుండా వ్యాపార అవసరాలకు గ్యాస్ సిలిండర్లు సప్లై చేస్తున్న వివిధ గ్యాస్ ఏజెన్సీలపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని, ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఒక్కో గ్యాస్ బండపై పెంచిన 65 రూపాయలను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు.శుక్రవారం హన్మకొండలోని బస్టాండ్ సెంటర్ లో తెలంగాణ ప్రగతిశీల ఆటో డ్రైవర్స్ యూనియన్ (టి.యు.సి.ఐ. అనుబంధం) అఖిల భారత ప్రగతిశీల ఐక్య రైతు సంఘం (ఎ.ఐ.యు.కె.ఎస్) ముఖ్య కార్యకర్తల సమావేశం యుగంధర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కొత్తపల్లి రవి మాట్లాడుతూ ఇటీవల నరేంద్ర మోడీ ప్రభుత్వం గ్యాస్ ధరను 65 రూపాయలు పెంచి ప్రజల మీద తీవ్రమైన పెను భారం మోపిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దాడుల నేపథ్యంలో క్రూడ్ ఆయిల్ సరఫరా నిలిచిపోయిందనే సాకుతో కృత్రిమ సంక్షోభం సృష్టించి కొన్ని గ్యాస్ ఏజెన్సీలు పేదలకు గ్యాస్ బండలు సప్లై చేయకుండా బ్లాకులో పెద్ద పెద్ద హోటల్లు రెస్టారెంట్లకు సరఫరా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరాన్, అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధాన్ని సాకుగా చూపి కొన్ని ప్రైవేటు గ్యాస్ కంపెనీలు భారీ దోపిడీకి పాల్పడుతున్నాయని వెంటనే ఈ దోపిడీని నివారించాలని డిమాండ్ చేశారు.ఈ మధ్యకాలంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాట్లాడుతూ ఎటువంటి సంక్షోభాలు వచ్చిన భారతదేశంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ కొరత రాకుండా చూసుకుంటానని, దేశ అవసరాలకు సరిపడా పెట్రోల్, గ్యాస్, డీజిల్ నిల్వలు ఉన్నాయని ప్రకటించినప్పటికీ వంటగ్యాస్ కొరత ఏర్పడటం అనేక అనుమానాలకు తావిస్తోందని అన్నారు. అనవసరమైన యుద్ధాలు చేస్తూ ప్రజల్ని ఇబ్బందుల పాలు చేస్తున్నారని, ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దాడులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు వంటగ్యాస్ కొరత ఏర్పడకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాలను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రజల భారత ఐక్య రైతు సంఘం (ఎ.ఐ.యు కె.యస్) వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర సూరి, టి యు సి ఐ వరంగల్ ప్రధాన కార్యదర అర్షం అశోక్, జిల్లా నాయకులు యుగంధర్, ప్రసాద్, వెంకన్న, చంటి, శివ కుమార్, యాకూబ్, నరేందర్ పాల్గొన్నారు.

# తొలి తెలుగు కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు

**ధర్మసాగర్, మార్చి 13 (ప్రభాతవార్త):**



ధర్మసాగర్ గ్రామంలో శాలివాహన గౌతమీపుత్ర యువసేన,శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ప్రముఖ తొలి తెలుగు కవయిత్రి కుమ్మరి మొల్ల 586వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మొల్ల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో డా.వేదునూరి శేఖర్, మరుపాక దేవేందర్ మాట్లాడుతూ మొల్ల సంస్కృతంలో ఉన్న వాల్మీకి రామాయణాన్ని సులభమైన తెలుగులో రచించి తెలుగు సాహిత్యంలో విశిష్ట స్థానం సంపాదించారని తెలిపారు.మొల్ల జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని,సాధారణ కుటుంబంలో జన్మించినప్పటికీ తన ప్రతిభతో తెలుగు సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు.భవిష్యత్ తరాలకు మొల్ల సాహిత్య వారసత్వాన్ని తెలియజేయడం మన బాధ్యత అని,ఇలాంటి మహనీయుల జయంతి వేడుకలు నిర్వహించడం ద్వారా యువతలో చరిత్ర, సంస్కృతి పై అవగాహన పెరుగుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మర్రిపెల్లి రామయ్య, సాంబయ్య,సారయ్య,సుధాకర్,అంకుశ్, రామచంద్ర ,శంకరయ్య, రాజయ్య,యాదగిరి, లింగాలు,రమేష్, సదానందం, విజయ్,వేణు ,సాంబరాజు,రాములు,వేదునూరి రాజయ్య, లింగమూర్తి, అక్షయ్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.గ్రామ యువకులు నిఖిల్,సాయి తేజ,సాత్విక్ కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పది పరీక్షల నేపథ్యంలో పరీక్షా కేంద్రాల వద్ద గుంపులు నిషేధం

**ధర్మసాగర్, మార్చి 13 (ప్రభాతవార్త):**



పదవ తరగతి ( ఎస్ ఎస్ సి ) పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పరీక్షా కేంద్రాల వద్ద గుంపులు గుమికూడకుండా నిషేధాజ్ఞలు జారీ చేసినట్లు ధర్మసాగర్ సీఐ శ్రీధర్ రావు తెలిపారు. ఈ మేరకు వరంగల్ సెంట్రల్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ధారా కవిత వివిధ పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న సీఐలు, ఎస్ఐలకు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మార్చి 14, 2026 నుండి ఏప్రిల్ 16, 2026 వరకు జరిగే ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షల సందర్భంగా అన్ని పరీక్షా కేంద్రాల చుట్టూ 500 గజాల పరిధిలో వ్యక్తులు గుంపులుగా చేరడాన్ని బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 ప్రకారం నిషేధించినట్లు తెలిపారు. ప్రజా శాంతి భద్రతలను కాపాడటంతో పాటు పరీక్షల నిర్వహణలో ఎలాంటి అంతరాయం కలగకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.ఈ ఆదేశాలకు విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు, మిలిటరీ సిబ్బంది, హోంగార్డ్స్, విద్యాశాఖకు చెందిన ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులు మరియు నిజమైన అంత్యక్రియల ఊరేగింపులకు మినహాయింపు ఉంటుందని తెలిపారు.ఈ నిషేధాజ్ఞలను ఉల్లంఘించే వ్యక్తులపై బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ శ్రీధర్ రావు హెచ్చరించారు.

# భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నాయిని

**మార్చి 13, ప్రభాతవార్త. హన్మకొండ టౌన్ :**

శుక్రవారం భద్రకాళి అమ్మవారిని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి దర్శించుకున్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, ఓరుగంటి పూర్ణచందర్, గాండ్ల స్రవంతి, జారతి వెంకటేశ్వర్లు, బింగి సతీష్, పాలడుగుల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ యాంత్రీకరణతోనే రైతుకు ఆర్థిక వెసులుబాటు

**ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**ఇల్లంద మార్కెట్‌లో 50శాతం సబ్సిడీపై వ్యవసాయ పనిముట్ల పంపిణీ**

**27 మంది లబ్ధిదారులకు రోటవేటర్లు, బేలర్లు అందజేత**

**యువత వ్యవసాయ రంగంలో సాంకేతికతను ఉపయోగించుకొని నూతన ప్రయోగాలు చెయ్యాలి**

వర్ధన్నపేట/మార్చి 13 ప్రభాత వార్త



మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని, సాగును లాభసాటిగా మార్చుకోవాలంటే రైతులు యాంత్రీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు అన్నారు. శుక్రవారం వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద వ్యవసాయ మార్కెట్‌లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సబ్సిడీ పనిముట్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కృషి చేస్తున్నాయని, ముఖ్యంగా కూలీల కొరత, పెరుగుతున్న పెట్టుబడి ఖర్చుల నుండి రైతును గట్టెక్కించేందుకు 50 శాతం సబ్సిడీతో యంత్రాలను తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందని, రానున్న కాలానుగుణంగా రైతులు ఆలోచించి వరిపైనే ఆధారపడకుండా, అధిక ఆదాయాన్నిచ్చే వాణిజ్య పంటలు, పాడి, పౌల్ట్రీ వంటి అనుబంధ రంగాలపై రైతులు దృష్టి సారించాలన్నారు. ఆధునిక డ్రోన్ స్ప్రేయర్లను కేవలం వ్యక్తులకు పరిమితం చేయకుండా, రైతు సంఘాలకు లేదా మహిళా సంఘాలకు కేటాయించడం ద్వారా గ్రామంలోని చిన్న, సన్నకారు రైతులకు కూడా ఆ సేవలు అందుతాయని అధికారులకు సూచించారు. రుణమాఫీ, సన్నాలకు బోనస్, రైతు భరోసా, ఉచిత విద్యుత్ వంటి పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వర్ధన్నపేట, పర్వతగిరి మండలాలు ప్రధానంగా వ్యవసాయ ఆధారిత ప్రాంతాలు కావడం వల్ల, యంత్రాల కేటాయింపులో ఈ ప్రాంతాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా వ్యవసాయ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. వర్ధన్నపేట, పర్వతగిరి, వరంగల్ మండలాలకు చెందిన 27 మంది రైతులకు రోటవేటర్లు, బేలర్లు, స్ప్రేయర్లను ఆయన పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని రైతులు అందిపుచ్చుకుని తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్మన్ నేతావత్ శీభారాణి రాజేందర్, ఐనవోలు ఆలయ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జాటోత్ శ్రీనివాస్ నాయక్, మాజీ పి.ఏ.సి.ఎస్ ఛైర్మన్ రాజేష్ ఖన్నా, గ్రామ సర్పంచ్ బేతి సాంబయ్య, జిల్లా ఎస్.సి సెల్ అధ్యక్షుడు తుల్లా రవి, వ్యవసాయ అధికారులు ఏ.డి నర్సింగమ్, ఏ.ఓ లు విజయ్ కుమార్, వేణుగోపాల్, శక్తిమాన్ కంపెనీ ఇంచార్జ్ శ్రీనివాస్, బృందం, సర్పంచులు, కౌన్సిలర్లు, లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

## వరంగల్ వార్త

## అడ్మిషన్ల ప్రచారం నిర్వహించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం

వర్ధన్నపేట/మార్చి 13 ప్రభాత వార్త



రాబోయే విద్యా సంవత్సరానికి గాను వర్ధన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల ప్రవేశాలను పెంచడమే లక్ష్యంగా కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం ముమ్మరంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం జాఫర్‌గఢ్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ప్రచారంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. పోశయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పరీక్షలు పూర్తి చేసుకున్న విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తును సరైన మార్గంలో తీర్చిదిద్దడానికి మా కళాశాల ఎల్లప్పుడూ ముందుంటుంది అని పేర్కొన్నారు. కళాశాలలో ఉన్న వసతులు, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, నాణ్యమైన విద్య గురించి విద్యార్థులకు వివరించారు. మరోవైపు పర్వతగిరిలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో కూడా అడ్మిషన్ల ప్రచారం నిర్వహించి. విద్యార్థులతో మాట్లాడారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరడం వల్ల కలిగే ప్రయోజనాలను, ఉన్నత చదువులకు అక్కడ లభించే ప్రోత్సాహాన్ని విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ సిహెచ్. రాజు, డాక్టర్ కే. సంధ్య, డాక్టర్ పి. సుధారాణి, డాక్టర్ ఎం. రెడ్డప్ప, డాక్టర్ ఏ. మధుసూదన్ రెడ్డి, డాక్టర్ ఎన్. శ్రీనివాస్, డాక్టర్ సిహెచ్. స్నేహలత రెడ్డి, డాక్టర్ బి. శ్వేత, జ్యోష్ణ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## కూసం రాజమోళి కాంస్య విగ్రహ ఏర్పాటుకు అఖిలపక్ష కమిటీ

గీసుగొండ ప్రభాతవార్త.



గంగాదేవి పల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దిన అపర చాణిక్యుడు మాజీ సర్పంచ్ కూసం రాజమోళి స్మారకార్థం గ్రామంలో వారి కౌంస్య విగ్రహాన్ని ప్రతిష్టించాలని అఖిలపక్ష కమిటీ నిర్ణయించారు. ఈనేపథ్యంలో గీసుగొండ మండలం గంగాదేవి పల్లి గ్రామంలో ప్రత్యేకంగా అఖిలపక్ష కమిటీని ఏర్పాటు చేశారు . ఈ కమిటీలో సభ్యులుగా గోనె కుమారస్వామి, సోమిరెడ్డి శ్రీను, ఆకుల రుద్ర ప్రసాద్, గోనె మల్లయ్య, గోనె నాగరాజు, కూసం లింగయ్య , చల్ల మల్లయ్య ,గోనె రాజయ్య, గడ్డమీద బాలరాజు, ముస్కు రమేష్ ,చల్ల లింగం, గోపాల్ రాజు, కూసం మల్లికార్జున్, గోనె సంపత్ వీరితో కమిటీ ఏర్పాటు చేశారు. గోనె కుమారస్వామి మాట్లాడుతూ కూసం రాజమోళి గ్రామ అభివృద్ధికి పాటుబడి గ్రామం ప్రపంచాన్ని చాటే విధంగా కృషి చేశారు. ఆయన సేవలుమరువలేనివని కొనియాడారు. గ్రామంలో వారి కౌంస్య విగ్రహం ఏర్పాటు చేయడం జరుగుతుంది. వీరి సంతాప సభ 18 03 2026 రోజున జరుగుతుందని ఈ సంతాప సభకు తెలంగాణ రాష్ట్రంలోని నలుమూలల నుండి వచ్చి వారి ఆత్మకు శాంతి కలిగేలా సంతాపం తెలుపాలని, కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు, అఖిలపక్ష కమిటీలు ప్రత్యేకంగా కోరారు.

## గీసుగొండ మండలంలోని పదవ తరగతి పరీక్షా కేంద్రాల వివరణ

గీసుగొండ ప్రభాతవార్త.



గీసుగొండ మండల్ లో ఎస్సెస్సీ సెంటర్స్ 3 జడ్పీహెచ్ఎస్ గీసుకొండ ,జడ్పిహెచ్ఎస్ ధర్మారం, సెయింట్ జాన్స్ హై స్కూల్. మండలంలో పరీక్ష రాసే విద్యార్థుల గణాంక వివరాలు 301 బాయ్స్258 గర్ల్స్ మొత్తం559 విద్యార్థినీ విద్యార్థులు .. జడ్పీహెచ్ఎస్ గీసుగొండలో 134 , జడ్.పి.హెచ్.ఎస్ ధర్మారంలో 210, సెంట్ జాన్స హైస్కూల్లో 215 విద్యార్థులకుసెంటర్స్ పడ్డాయి. అన్ని సెంటర్స్‌లో సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించబడుతున్నాయి. కావున విద్యార్థులు ఎలాంటి అవకతవకలకు పాల్పడవద్దని మండల విద్యాశాఖ అధికారి రవీందర్ తెలియజేశారు.

## బీజేపీ నాయకులు వరుస కంప్లైట్స్ తోనే ఇసుక రవాణాకు అడ్డుకట్ట

**రాష్ట్ర స్థాయిలో కంప్లైట్స్ అంటూ ఎమ్మెల్యే కె.ఆర్. వివరణ**

**ఆదుకోండి అనేక ఇబ్బందులు పడుతున్నాం**

**అంటున్న ట్రాక్టర్,లేబర్స్ యూనియన్**

వర్ధన్నపేట/మార్చి 13 ప్రభాతవార్త

వర్ధన్నపేట నియోజకవర్గంలో ఆకేరు వాగులోను పరివాహక ప్రాంతాల్లోని పట్టా భూములల్లో ఇసుకను తవ్వడంతో వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తున్నారని వాల్టా చట్టానికి విరుద్ధంగా ఇసుక తొడుతుండడంతో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని రైతులకు రానున్న కాలంలో అపార నష్టం వాటిల్లుతుందని బీజేపీ నాయకులు గజ్జల శ్రీరాములు తో మాజీ ఎమ్మెల్యే లు తక్కలపెల్లి రాజేశ్వర్ రావు, వన్నాల శ్రీరాములు, కొండేటి శ్రీధర్ లు వరంగల్ పోలీస్ కమిషనర్, జిల్లా కలెక్టర్ లకు అంతే కాక రాష్ట్ర స్థాయిలో సంబంధిత శాఖ ముఖ్య కార్యాలయాల్లో ఫిర్యాదులు చెయ్యడంతో ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేశారని అంతే కాని ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని అంటూ నా పై నా కుమారుడు దిలీప్ పై అనవసర నిందలు వేసిన ఎవ్వరు స్పందించలేదని , మీ కోసం పై అధికారులు, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో చర్చించి ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు చూస్తున్నామని నియోజకవర్గ లోని ప్రతి ఒక్కరినీ ఆదుకుంటామని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. ట్రాక్టర్ యూనియన్స్ సభ్యులు మాట్లాడుతూఆకేరు వాగునే ఆధారం చేసుకొని వందల కుటుంబాలు జీవిస్తున్నాయని ప్రతి ఒక్కరం పేద మధ్యతరగతి లో జీవిస్తున్నవారమని ఒక్కసారిగా ట్రాక్టర్ నడవకుండా పోలీసులు, మైనింగ్ శాఖ అధికారులు, విజిలెన్స్ అధికారులు అడ్డుకోవడంతో జీవితాలు రోడ్డున పడ్డాయని నెల రోజులుగా జీవనోపాధి కోల్పోయామని ట్రాక్టర్లకు ప్రైవేట్ ఫైనాన్స్ కట్టలేక చిట్టీలు కట్టలేక అనేక ఇబ్బందులు పడుతున్నామని, గతంలో ఎన్నో సంవత్సరాలుగా ఆకేరు ఇసుక ఆధారిత పనులు చేసుకొని జీవించే వారిమని గత కొన్ని నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ జీవనోపాధి చూపించకుండా మాపై కొరడా జులపడంతో మా కుటుంబాల పరిస్థితి అగమ్య గోచరంగా మారాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## పదో తరగతి పరీక్షల వేళ పటిష్ట బందోబస్తు

**పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీఎన్ఎస్ అమలు**

వర్ధన్నపేట/మార్చి 13 ప్రభాత వార్త




పదవ తరగతి వార్షిక పరీక్షలను ప్రశాంతమైన వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టింది. వెస్ట్ జోన్ డీసీపీ మహేంద్ర నాయక్ ఆదేశాల మేరకు పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల పరిరక్షణ కోసం సెక్షన్ 163 బీఎన్ఎస్ ( సెక్షన్ 144) అమలు చేస్తున్నట్లు ఎస్.ఐ ఎన్.సాయిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్షల నిర్వహణకు సంబంధించి పరీక్షా కేంద్రాల సమీపంలో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు ఒకచోట చేరకుండ, పరీక్షలు జరిగే సమయంలో ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు లేదా ధర్నాలు నిర్వహించకూడదని, పరీక్షా కేంద్రాల పరిసరాల్లోని జిరాక్స్ సెంటర్లు పరీక్ష ముగిసే వరకు మూసి ఉంచాలని ఆదేశించారు. వర్ధన్నపేట పరిధిలోని సెంటర్ నెంబర్ 199 ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సెంటర్ నెంబర్ 240 ఫుస్కోస్ హై స్కూల్ పరీక్ష కేంద్రాలలో ఈ నిబంధనలు ఖచ్చితంగా అమలు చేయబడతాయని విద్యార్థులు ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు వీలుగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు , నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని , పరీక్షా కేంద్రాల వద్ద నిరంతరం పోలీసు గస్తీ ఉంటుందని, విద్యార్థులకు, ఇన్విజిలేటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు వర్ధన్నపేట ఎస్.ఐ ఎన్. సాయిబాబు తెలిపారు.

# వేసవిలో తాగునీటి సరఫరా.. నిర్వహణపై సమీక్ష

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

వేసవిలో తాగునీటి సమస్యలు రాకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో సురక్షిత తాగునీటి సరఫరా, నీటి వనరుల నిర్వహణపై ఎంపిడిఓలు, నీటి పారుదల, మిషన్ భగీరథ అధికారులతో జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోగల అన్ని మండలాలవారీగా నీటి లభ్యతపై క్షుణ్ణంగా సమీక్షించి, వివరాలను అడిగి తెలుసుకొని, పలుసూచనలు చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని



గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి వనరుల పరిస్థితిని అధికారులు నిరంతరం పరిశీలిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. పని చేయకుండా ఉన్న బోర్లు, నీటి సరఫరా పైప్ లైన్లు, చేతి పంపులను వెంటనే మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. నీటి నిల్వ ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అవసరమైన ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయడానికి ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. అలాగే మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరా నిరంతరం జరిగేలా చూడాలన్నారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎండాకాలంలో ఎక్కడా కూడా తాగునీటి కొరత తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలకు తాగునీటి సమస్యలు ఎదురైతే వెంటనే స్పందించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అదే విధంగా గ్రామాలు, పట్టణాల్లోని ప్రజలకు తాగునీటి సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించేందుకు టోల్ ఫ్రీ నంబర్ 1800ను కలెక్టరేట్‌లో ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో డీపీఓ వసంత, ఈఈ మిషన్ భగీరథ (ఇంట్రా) శ్రీకాంత్, ఈ ఈ మిషన్ భగీరథ (గ్రిడ్) సూర్య, నీటి పారుదల శాఖ ఎస్ఈ సీతారాం, ఈఈ రాజు, అన్ని మండలాల ఎంపీఓలు, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

# మరో తిరుపతి.. చిల్పూర్ దేవస్థానం



## - సేవాభావంతో శ్రీధర్‌రావు

## ఆలయ అభివృద్ధికి కృషి:కడియం

చిల్పూర్, మార్చి 13 ప్రభాతవార్త :

చిల్పూర్ మండలకేంద్రంలోని శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి ఆలయ ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికగా స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ఆలయఈవో అధ్యక్షతన ఏర్పాటు చేసిన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొనగా, ఆలయ పాలకవర్గంతో దేవాదాయ శాఖ అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈసందర్భంగా పాలకవర్గం ఆలయ పాలకవర్గం చైర్మన్‌గా పొట్లపల్లి శ్రీధర్ రావుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం శ్రీధర్‌రావు మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఆలయ కమిటీ చైర్మన్‌గా రెండవసారి అవకాశం కల్పించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరికి ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ పొట్లపల్లి శ్రీధర్‌రావు భక్తి భావంతోనే కాకుండా సేవాభావంతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. చిల్పూర్ శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి ఆలయానికి ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే ప్రత్యేకస్థానం ఉందని తెలిపారు. చిల్పూర్ బుగులు వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుంటే తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నట్లే అని అన్నారు. చిల్పూర్ ఆలయ అభివృద్ధికి 10కోట్లతో మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ 10కోట్ల నిధులను ముఖ్యమంత్రిని కలిసి రెండు నెలల్లో మంజూరు చేయిస్తానని తెలిపారు. ఏడాదిలో 10కోట్ల అభివృద్ధి పనులు పూర్తి చేసి భక్తులకు మెరుగైన వసతులు కల్పిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధికి గ్రామస్తులు సహకరించాలని కోరారు. గ్రామస్తులు సహకరిస్తేనే ఆలయ అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో లక్ష్మీప్రసన్న, చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, పాలకవర్గ సభ్యులు, దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ అర్చకులు, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు

జనగామ టౌన్, మార్చి 13 ప్రభాతవార్త :

జనగామ జిల్లావ్యాప్తంగా 12వరోజు ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా కొనసాగుతున్నాయని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కె.జితేందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ఏర్పాటుచేసిన 16పరీక్షా కేంద్రాలలో 12వరోజు మొదటి సంవత్సరం జనరల్ 3085మంది విద్యార్థులకు గాను 41మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 3044 (98.67శాతం) విద్యార్థులు హాజరయ్యారన్నారు. అదేవిధంగా ఒకేషనల్ గ్రూపుకు సంబంధించి మొత్తం 576మంది విద్యార్థుల హాజరుకు గాను 36మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 540 (93.75శాతం)మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. జనరల్, ఒకేషనల్ మొత్తం విద్యార్థులు 3661మంది విద్యార్థులకు గాను 77మంది విద్యార్థులు గైర్హాజరు కాగా, మొత్తం 3584 (97.89శాతం)మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని డీఐఈవో తెలిపారు. జనగామలోని పలు పరీక్షా కేంద్రాలతోపాటు నర్మెటలోని పరీక్షా కేంద్రాలను డీఐఈఓ కె.జితేందర్ సందర్శించి పరిశీలించగా, డెక్‌సభ్యులు కె.సునంద జనగామలోని పరీక్షాకేంద్రాలను, వి.శేఖర్ దేవరుప్పుల, పాలకుర్తి, కొడకండ్ల పరీక్ష కేంద్రాలను సందర్శించారు. ఫ్లయింగ్‌స్క్వాడ్ జిల్లా వ్యాప్తంగా పలు సెంటర్లు సందర్శించారన్నారు. ద్వితీయ సంవత్సరం పరీక్షలు సజావుగా ముగిసాయని డీఐఈవో తెలిపారు.

# అర్హులైన ప్రగతిశీల రైతులనుంచి దరఖాస్తుల ఆహ్వానం

జనగామ టౌన్, మార్చి 13 ప్రభాతవార్త :

జిల్లాలోని మండల స్థాయిలో ఏటీఎంఏ పథకంకింద బ్లాక్ ఫార్మర్స్ అడ్వైజరీ కమిటీ (బీఎఫ్ఏసీ)/(డీఎఫ్ఏసీ) సభ్యులను ఎంపిక చేయుటకు అర్హులైన ప్రగతిశీల రైతుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏటీఎంఏ 2025-26 మార్గదర్శకాల ప్రకారం మండలస్థాయిలో రైతుల అవసరాలు, సమస్యలు, సూచనలను ప్రభుత్వానికి తెలియజేయుటకు బీఎఫ్ఏసీ కమిటీ ముఖ్యపాత్ర పోషిస్తుందన్నారు. ఈ కమిటీద్వారా బ్లాక్‌స్థాయి వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక (బ్లాక్ యాక్షన్‌ప్లాన్) రూపకల్పన, అమలులో రైతుల భాగస్వామ్యం పెంపొందుతుందని, అభ్యర్థులు మండలానికి చెందిన ప్రగతిశీల రైతులు అయి ఉండాలని, వ్యవసాయం, అనుబంధ రంగాల్లో (పాడి, ఉద్యానవన పంటలు, మత్స్య పరిశ్రమ, పట్టు పరిశ్రమ, ప్రకృతి వ్యవసాయం) అనుభవం కలిగి ఉండాలని, మహిళలు, చిన్న, సన్నకారు రైతులు, ఎస్సీ/ఎస్టీ రైతులకు తగిన ప్రాతినిథ్యం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తిగల రైతులు తమదరఖాస్తులను సంబంధిత మండల వ్యవసాయ అధికారి (ఎంఏఓ) కార్యాలయంలో ఈనెల 19వ తేదీలోపు సమర్పించాలని కోరారు. ఇందుకు సంబంధించిన అన్నివివరాలు జిల్లా పోర్టల్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

# ఆలయ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన మండలనాయకులు

చిల్పూర్, మార్చి 13 ప్రభాతవార్త :

చిల్పూర్ మండలకేంద్రంలో అత్యంత ప్రసిద్ధి గాంచిన పుణ్య క్షేత్రం అయినటువంటి శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ పొట్లపెల్లి శ్రీధర్‌రావు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా శ్రీపతిపల్లి గ్రామ



సర్పంచ్ నీల కర్ణాకర్ ముదిరాజ్, కొండాపూర్ సర్పంచ్ దేవేందర్ నాయక్, బొల్లు వెంకటాద్రి, పిట్టల రాకేష్, బాలకృష్ణ, రాజు, రమేష్ తదితరులు శ్రీధర్‌రావుకు శుభాకాంక్షలు తెలిపారు.

# జనగామ వార్త



## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా చేపట్టాలి



జనగామ టౌన్, మార్చి 13 ప్రభాతవార్త :

జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం కావాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిపైన గృహనిర్మాణ శాఖ అధికారులతో కలెక్టర్ శుక్రవారం మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సమీక్షా నిర్వహించారు. జిల్లాలో మంజూరైన ఇండ్లు ఇప్పటి వరకు ఏఏ దశల్లో ఉన్నాయని ఏఈల వారీగా కలెక్టర్ సమీక్షించి వివరాలను అడిగి తెలుసుకొని ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలని వారికి లక్ష్యాన్ని నిర్దేశించారు. ఇప్పటివరకు జిల్లాలో రెండు విడతలుగా 5647ఇల్లు మంజూరు కాగ, 241 ఇల్లు నిర్మాణంపూర్తి అవ్వగా, స్లాబ్ లెవల్‌లో 2920, రూఫ్ లెవల్‌లో 544, బెస్మెంట్‌లో 1128 మార్క్ ఔట్ అయినప్పటికీ బెస్మెంట్ లెవల్‌కి రాని ఇల్లు 450ఉన్నాయని పీడీ హౌసింగ్ తెలిపారు. ఈ సమావేశంలో పీడీ హౌసింగ్ మాతృనాయక్, డిఈ, ఎఈలు పాల్గొన్నారు.

## జేఏసీ నాయకుల ముందస్తు అరెస్ట్

జనగామ టౌన్, మార్చి 13 ప్రభాతవార్త :



జనగామలో నిరుద్యోగ జేఏసీ నాయకులను జనగామ పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. శుక్రవారం హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్‌లో నిరుద్యోగ జేఏసీ పిలుపుమేరకు లక్ష మందితో నిరుద్యోగమార్చ్ కోసం నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమం నేపథ్యంలో జనగామ పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టి జనగామలోని నిరుద్యోగ జేఏసీ నాయకులను అరెస్టుచేశారు. అరెస్టయిన వారిలో తెలంగాణ నిరుద్యోగ జేఏసీ జనగామ జిల్లా అధ్యక్షుడు మంగళంపల్లిరాజు, జిల్లా నాయకులు తుంగ కౌశిక్, గన్ను కార్తిక్ ఉన్నారు. ఈ అరెస్టులపై జనగామ జిల్లా జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఒకసంవత్సర కాలంలో రెండులక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీఇచ్చి ఈరోజు లక్షల మంది నిరుద్యోగులను అరెస్టు చేస్తుందని, ఈ అరెస్టులపై నిరుద్యోగ జేఏసీ పోరాటం చేస్తుందని, ఈ అరెస్టులతో నిరుద్యోగ జేఏసీ ఉద్యమం ఆగదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీమంత్రి ఎర్రబెల్లి

దేవరుప్పుల, మార్చి 13 ప్రభాతవార్త :



దేవరుప్పుల మండలంలోని నీర్మాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాసర్ల వల్లా రెడ్డి, రవీందర్‌రెడ్డి తల్లి సత్తెమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఈ సందర్భంగా శుక్రవారం సత్తెమ్మ చిత్రపటానికి రాష్ట్ర మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పూలమాలవేసి నివాళులర్పించారు. సత్తెమ్మ కుమారులైన మల్లారెడ్డి, రవీందర్‌రెడ్డిలతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఇదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువనాయకులు గంగుల నరేందర్ గత కొద్దిరోజుల క్రితం మరణించగా కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని మాజీ మంత్రి దయాకర్ రావు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లాసుందర్ రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కవయిత్రి మొల్ల విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

**నర్సంపేట, మార్చి 13, ప్రభాతవార్త**

పట్టణంలో తొలి తెలుగు మహిళ కవయిత్రి మొల్ల జయంతి సందర్భంగా శాలివాహన (కుమ్మర) సంఘం జిల్లా అధ్యక్షుడు రుద్రారపు కుమారస్వామి, నర్సంపేట మండల అధ్యక్షుడు చిల్పూరి బిక్షపతిల ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని నెక్కొండ రోడ్డులో గల డివైడర్ వద్ద కవయిత్రి మొల్ల విగ్రహ ఏర్పాటుకు జరిగిన భూమి పూజ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొని కవయిత్రి మొల్ల చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగు



సాహిత్యంలో ప్రసిద్ధ కవయిత్రి మొల్ల (ఆతుకూరి మొల్లమాంబ) విగ్రహ ఏర్పాటుకు నర్సంపేటలో భూమి పూజ చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అదేవిధంగా రామాయణాన్ని తెలుగు భాషలోకి అనువదించిన ఘనత కవయిత్రి మొల్ల కే దక్కుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కవయిత్రి మొల్ల జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కుమ్మర సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు రుద్రారపు కుమారస్వామి ప్రజాపతి, మండల అధ్యక్షుడు చెల్పూరి బిక్షపతి, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి పాలడుగుల శివ, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, పట్టణ కార్యదర్శి నూనె రంజిత్ కుమార్ ముదిరాజ్, కుమ్మర సంఘం నాయకులు ఆవు నూరి రామ్మూర్తి, ఆకారపు రాజగోపాల్, పోచంపల్లి రాజ్ కుమార్, సంగెం మహేందర్, లింగాల మాధవ శంకర్, లింగాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## ఏనుగల్‌తండాలో పూర్వ అభ్యాసన శిక్షణ

**నర్సంపేట, మార్చి 13, ప్రభాతవార్త**



మండలంలోని ఏనుగల్‌తండాలో పరిధిలోని లైన్‌తాండలో ఆత్మ సౌజన్యంతో గుర్తింపు పూర్వ అభ్యాస శిక్షణ కార్యక్రమం సర్పంచ్ మోనిక అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు నర్సంపేట దామోదర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రైతులు సహజ వ్యవసాయం వైపు మొగ్గుచివలని భూమి ఆరోగ్యం కాపాడాలని పురుగు మందుల వినియోగము తగ్గించలని రైతులను కోరారు. అగ్రికల్చర్ సైంటిస్ట్ రాజ్ కుమార్ మాట్లాడుతూ పంటలో ముఖ్య సన్న రకాలు వాటి యొక్క పంటకాలం దిగుబడి, ఎరువుల యాజమాన్యం తెగులు నివారణ విత్తనాలు అందుబాటులో ఉన్నాయి. సునే గింజ పంటల సాగు పంటల మర్పిడిలో చేయాలన్నారు. పత్తి పంటలో అధిక సాంద్రత కలిగిన మొక్కలు నాటడం వల్ల లాభాలను వివరించారు. పత్తి. 90.15 సెంటీ మీటర్ లో నాటుకోవాలన్నారు. ఎకరకు 27000 మొక్కలు రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోనిక, బిటిఎం త్రివేణి ఉపసర్పంచ్ రాజన్, వ్యవసాయ విస్తరణ అధికారి అబిద్ హుస్సేన్ రైతులు పాల్గొన్నారు.

# కాటమయ్య కిట్లు గౌడన్నలకు సంజీవని

**దుగ్గొండి, మార్చి 13, ప్రభాతవార్త**

కాటమయ్య కిట్లు గౌడన్నలకు సంజీవని లాంటిదని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్ అన్నారు. శుక్రవారం మండలంలో గౌడన్నల కోసం ప్రజా ప్రభుత్వం అందిస్తున్న కాటమయ్య కిట్ల పంపిణీ నేపథ్యంలో ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మల్లంపల్లి మాజీ సర్పంచ్ చుక్కా రమేష్ గౌడ్ హాజరయ్యి శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. కాటమయ్య కిట్లు గౌడన్నలకు సంజీవని లాంటిదని, గౌడన్నలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కాటమయ్య కిట్లతో గౌడన్నలకు సురక్షతతో పాటు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కాటమయ్య కిట్ల వినియోగం ద్వారా తాటి చెట్లెక్కే సమయంలో గౌడన్నలకు సురక్షితంగా పని చేసే అవకాశం లభిస్తుంద న్నారు. ప్రమాదాలు తగ్గి మంచి ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వాలు గీత కార్మికుల రక్షణ, ఇబ్బందులను పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే సీఎం గౌడన్నల రక్షణ కోసం ఈ కాటమయ్య కిట్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కాటమయ్య కిట్ల పై ఎటువంటి అపోహలు పెట్టుకోకుండా ప్రతి గీత కార్మికుడు వినియోగించుకోవాలని చుక్క రమేష్



గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో ఏటీసీ డి. ధర్మంత్ వీరన్న, ఎక్స్ సైజ్ కానిస్టేబుల్ కె నాగరాజు, సంక్షేమ వార్డెన్స్ నరేందర్, రాకేష్, ట్రైనర్స్ నర్సయ్య, గురువయ్య, సత్య నారాయణ, శ్రీనివాస్, దుగ్గొండి గౌడ సంఘం అధ్యక్షులు గైని భాస్కర్, మల్లంపల్లి అధ్యక్షులు దౌనికల సదానందం, లక్ష్మీపురం అధ్యక్షులు శరత్, మహమ్మదపురం అధ్యక్షులు చింత బాబు, వివిధ గ్రామాల గౌడ సంఘం నాయకులు, గీత కార్మికులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉన్నతులుగా ఎదగాలి



**నర్సంపేట, మార్చి 13, ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్ లుగా ఇంజనీర్స్ గా ఉన్నత శిఖరాలకు ఎదిగి దేశానికి సేవలందించాలని డాక్టర్ బోడ అనిల్ కుమార్ నాయక్ అన్నారు. నర్సంపేట మండల పరిధిలో కామేపల్లి, భానోజీపేట, మేదేపల్లి, మాదన్నపేట గ్రామ లా పరిధిలో ఉండే వివిధ జడ్పీహెచ్ఎస్ లో చదువుతున్న పదవ తరగతి చదువుతున్న 100 మంది పేద విద్యార్థులకు ఎగ్జామ్స్ సంబంధించిన ప్యాడ్స్, స్కేల్స్, పెన్స్ కిట్లును అధ్యాపకుల సమక్షంలో అందించారు. ఈ కార్యక్రమంలో దాసరపల్లి, భానోజీ పేట గ్రామ నూతన సర్పంచ్, ఉప సర్పంచ్లు, వార్డ్ మెంబర్స్, ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, అనిల్ నాయక్, యువసేన అధ్యక్షుడు వంశీ, సురేష్, నర్సంపేట మండల అధ్యక్షుడు ప్రజాకుమార్, లవన్, బాల్రాజ్ సంతోష్, సురేష్, బాల్రాజ్, బన్నీ, మహేందర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు



**చెన్నారావుపేట, మార్చి 13, ప్రభాతవార్త**

చెన్నారావుపేట మండలంలోని 10 వార్షిక పరీక్షలకు ఏర్పాట్లు పూర్తయినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ మేరకు పరీక్ష సెంటర్లను చీఫ్ సూపరింటెంట్లు ఆలూరి రామచందర్ పున్నం యాకుబ్ రెడ్డి, ఎంఈఓ పాపమ్మలు పరిశీలించారు. మండలంలో అమీనాబాద్ మోడల్ పాఠశాలలో 270 మంది విద్యార్థులు చెన్నారావుపేట హైస్కూల్ యందు 178 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. మోడల్ స్కూల్ యందు 13 మంది చెన్నారావుపేట హైస్కూల్ యందు 9 మంది ఇన్విజిలేటర్లు హాజరు కానున్నారు అని మండల విద్యాశాఖ అధికారిణి తెలిపారు. పరీక్ష నిర్వహణ పై ఇన్విజిలేటర్లకు ప్రత్యేక సమావేశంను ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాలలో అన్ని ఏర్పాట్లను త్రాగునీటి వసతి, కరెంట్, ఫర్నిచర్, శానిటేషన్ తదితర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సూపరింటెంట్ లు యాకుబ్ రెడ్డి, రామచందర్ డిపార్ట్ మెంటల్ ఆఫీసర్లు వేముల కిషోర్, అశోక్, ఇన్విజిలేటర్లు పోతేపల్లి రవి, ఇల్ల సూరయ్య, తగరం యాకయ్య, సుష్మా, పద్మ, వెంకటేశ్వర్లు, రాజు, అనురూప, సరోజ, కిరణ్ కుమార్, కార్తీక్, మహమ్మద్ జార, ప్రత్యూష సీఆర్పీ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మవిశ్వాసంతో పరీక్షలు వ్రాయాలి

**చెన్నారావుపేట, మార్చి 13, ప్రభాతవార్త**



భయాన్ని వీడి విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని ఇన్చార్జి ఎంఈఓ పాఠశాల హెచ్ఎం పాపమ్మ గ్రామానికి చెందిన కవి ముల్క సాంబయ్యలు అన్నారు. మండల కేంద్రం చెన్నారావుపేట హైస్కూల్లో శుక్రవారం విద్యార్థులకు పలు సలహాలు సూచనలు అందించారు. విద్యార్థులు ఓ. ఎం. ఆర్. ఆన్సర్ బుక్ లెట్ ను సరిచేసుకుంటూ అన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాయాలని ఆత్మ విశ్వాసంను వారిలో నింపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టీచర్ పోతేపల్లి రవి మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన వారికి 1116 రూపాయలు బహుమతి గా ఇస్తానని తెలిపారు. ఆ తర్వాత విద్యార్థులకు హాల్ టికెట్లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి కిషోర్, ఉమాదేవి, రజిని, అనుపమ, శ్రీనివాస్ రెడ్డి, తన్వీర్, మంజుల, ఆఫీసు సిబ్బంది గుల్లపెల్లి రాజశేఖర్, సీఆర్పీలు సంపత్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పై డే నిర్వహణ

**నర్సంపేట, మార్చి 13, ప్రభాతవార్త**



పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో పై డే వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ విద్యార్థులతో గణిత శాస్త్రం పైన అవగాహన పెంపొందించుకోవడం, సృజనాత్మకత ఆలోచనలను ప్రోత్సహించడము, గణిత శాస్త్రజ్ఞుల పరిశోధన అంశాలను చర్చించారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని విద్యార్థులు గణితంలో నిష్ణాతులై ఉన్నతంగా ఎదగాలని పిలుపునిచ్చారు. పై విలువకు సంబంధించిన ఆసక్తికరమైన విషయాలను విజ్ఞాన శాస్త్రంలో దాని యొక్క పాత్రను గణిత శాస్త్ర అధ్యాపకులు రుద్రాణి వివరించారు ఈ కార్యక్రమంలో అకడామిక్ కోఆర్డినేటర్ డాక్టర్ కందాల సత్యనారాయణ, స్టాఫ్ సెక్రటరీ ఎంఎంకె రహీముద్దీన్, డాక్టర్ సంధ్య, గణేష్ విద్యార్థులు, ఇతర కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కస్తూరిబా గురుకులంలో వైద్య శిబిరం

**చెన్నారావుపేట, మార్చి 13, ప్రభాతవార్త**

చెన్నారావుపేటలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం నందు శుక్రవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ప్రజా పాలన ప్రగతి పాలనలో భాగంగా ఆర్బిఎస్కే టీం డీఎం అండ్ హెచ్ఓ ఆదేశాల మేరకు మెడికల్ క్యాంప్ నిర్వహించి బాలికలకు హిమోగ్లోబిన్ టెస్టులు కంటి పరీక్షలు, ఎముకలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక మెడికల్ ఆఫీసర్ సరోజ మాట్లాడుతూ విద్యార్థినిలు చదువులతోపాటు ఆరోగ్యం ఎంతో ముఖ్యమన్నారు. పాఠశాల స్థాయి నుండి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలన్నారు. అలాగే ఆర్థో సివిల్ సర్జన్ డా. విరీన్, డా. స్వర్ణలత, డా. భవిత, ఫార్మసిస్ట్ స్మిత, ఏఎన్ఎం జూలైక తదితరులు



పాల్గొన్నారు.

# వాణిజ్య సముదాయాల్లో ఆకస్మిక తనిఖీలు

భూపాలపల్లి, మార్చి 13, ప్రభాతవార్త

ప్రభుత్వ ఆదేశాలు మరియు పై అధికారుల సూచనల మేరకు సివిల్ సప్లై శాఖ ఎన్ఫోర్స్మెంట్ టీం ప్రత్యేక బృందంగా ఏర్పడి పట్టణంలోని వాణిజ్య సముదాయాలు, హోటళ్లు మరియు టిఫిన్ సెంటర్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. గృహ అవసరాల కోసం ప్రభుత్వం అందించే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు కొందరు వ్యాపారులు తమ హోటల్ వ్యాపార నిమిత్తం కమర్షియల్ అవసరాలకు వినియోగిస్తున్నారనే సమాచారం అందడంతో ఈ తనిఖీలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా భూపాలపల్లి పట్టణంలోని వివిధ హోటళ్లు మరియు టిఫిన్ సెంటర్లలో నిర్వహించిన ఆకస్మిక తనిఖీలలో గృహ అవసరాల కోసం వినియోగించాల్సిన 13 డొమెస్టిక్ సిలిండర్లు




అక్రమంగా కమర్షియల్ అవసరాలకు వినియోగిస్తున్నట్లు గుర్తించబడింది. ఈ విషయమై నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన ఆరుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగింది. అదేవిధంగా, ఎవరైనా గృహ అవసరాల సిలిండర్ల నుండి అక్రమంగా గ్యాస్ ఫిల్లింగ్ చేసినట్లు గుర్తించిన పక్షంలో, వారి పై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ అంశంపై పూర్తి వివరాలతో జిల్లా కలెక్టర్ గారు మరియు పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించబడుతుందని సంబంధిత అధికారులు తెలిపారు. ఇకముందు ఎవరైనా గృహ అవసరాల కోసం కేటాయించిన డొమెస్టిక్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగించినట్లు గుర్తించిన పక్షంలో, వారి పై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు కూడా నమోదు చేయబడతాయని అధికారులు హెచ్చరించారు. ఈ ఆకస్మిక తనిఖీలలో సివిల్ సప్లై శాఖకు చెందిన అధికారులు పాల్గొన్నారు. ముఖ్యంగా సివిల్ సప్లై ఇన్స్పెక్టర్లు భాస్కర్ రాజు, సురేందర్ రెడ్డి తనిఖీలలో పాల్గొన్నారు.

## మండలంలో 8వ విడత ఎఫ్ఎండి టీకా కార్యక్రమం

**-జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ కుమారస్వామి పరిశీలన**

మహదేవపూర్, మార్చి 13, ప్రభాతవార్త

జాతీయ పశు వ్యాధి నియంత్రణ కార్యక్రమంలో భాగంగా గాలి కుంటు వ్యాధి నివారణ కోసం ప్రభుత్వం చేపట్టిన 8వ విడత ఎఫ్ఎండి టీకా కార్యక్రమం మహదేవపూర్ మండలంలో నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమం 10 మార్చి 2026 నుండి 09 ఏప్రిల్ 2026 వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో దశలవారీగా నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా పశుసంవర్ధక మరియు పశువైద్య శాఖ అధికారి డాక్టర్ అనోడా కుమార స్వామి మహదేవపూర్ మండలంలోని సురారం, అన్నారం మరియు బ్రాహ్మణపల్లి గ్రామాలలో జరుగుతున్న నీలీదీ టీకా కార్యక్రమాన్ని సందర్శించి పరిశీలించారు. సూరారం గ్రామ సర్పంచ్ మరియు పశుపోషక రైతులతో మాట్లాడి కార్యక్రమంపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. పశువైద్య అధికారులకు మండలంలోని అన్ని అర్హమైన పశువులకు 100 శాతం టీకాలు వేయాలని, ఒక్క పశువు కూడా మిగలకుండా కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. నిర్వహించిన టీకా కార్యక్రమంలో సురారం, అన్నారం మరియు బ్రాహ్మణపల్లి గ్రామాల్లో కలిపి మొత్తం 289 పశువులకు నీలీదీ టీకాలు వేయబడగా, 62 మంది పశుపోషక రైతులు లబ్ధి పొందారు. ఈ సందర్భంగా రైతులకు పశువుల ఆరోగ్య పరిరక్షణకు పచ్చి పశుగ్రాసం పెంచుకోవడం, వేసవి కాలంలో పశువులకు తగిన జాగ్రత్తలు తీసుకోవడం, తాగునీటి సౌకర్యం కల్పించడం గురించి అవగాహన కల్పించారు. గ్రామంలో ఉన్న నీటి ట్యాంకుల పరిస్థితిని కూడా పరిశీలించారు. తదుపరి సురారం మరియు అన్నారం ఉపకేంద్రాలను సందర్శించి భవనాల పరిస్థితి, పరిధిలో ఉన్న పశువుల జనాభా మరియు అందిస్తున్న సేవలపై సమీక్షి ంచారు. అలాగే అక్కడ పనిచేస్తున్న గోపాలమిత్రలు మరియు పశుమిత్రల కార్యకలాపాలను పరిశీలించి, పశువైద్య డాక్టర్ సూచనల మేరకు రైతులతో సమన్వయం కలిగి సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా సూరారం గ్రామ సర్పంచ్ మేకల శంకరమ్మ మాట్లాడుతూ..గ్రామంలో శుభ్రమైన పాలు ఉత్పత్తిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, పశుసంవర్ధక శాఖ పథకాల సహాయం రైతులకు అందించాలని, అలాగే సురారం ఉపకేంద్రంలో చాలాకాలంగా ఖాళీగా ఉన్న సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని కోరారు. గాలి కుంటు వ్యాధి లక్షణాలు పశువులకు జ్వరం రావడం, నోటి లోపల గాయాలు/పుడుచులు రావడం, కాళ్ల గిట్టెల వద్ద గాయాలు ఏర్పడటం, నోటి నుండి అధిక లాలాజలం కారడం, పాలు తగ్గిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ వ్యాధినివారణకు టీకా వేయించడం అత్యంత అవసరమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పశువులలో గాలికుంటు వ్యాధి నివారణ జరిగి రైతులకు ఆర్థిక నష్టం తగ్గుతుందని అధికారులు పేర్కొన్నారు. సిబ్బంది తిరుపతి, నాగభూషణం, లక్ష్మణ్, రాజబాబు, బానయ్య, రమేష్, సంతోష్ పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి

**-మంత్రి శ్రీధర్ బాబును కోరిన సర్పంచ్ ఎల్పుల సరిత**

మహదేవపూర్, మార్చి 13, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, గోదావరి పుష్కరాల పనుల రివ్యూ మీటింగ్‌కు విచ్చేసిన ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు మద్దులపల్లి సర్పంచ్ ఎల్పుల సరిత గ్రామంలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని కాలనీలలో సీసీ రోడ్లు, మంజూరు చేయాలని, అదేవిదంగా మల్లన్న ఆలయ నిర్మాణానికి నిధులు విడుదల చేసి గ్రామ అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు.

## మెరిట్ స్కాలర్షిప్‌లకు మహదేవపూర్ విద్యార్థులు ఎంపిక

**-అభినందించిన రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**

మహదేవపూర్, మార్చి 13, ప్రభాతవార్త



మహదేవపూర్ మండల కేంద్రానికి చెందిన బాలికల పాఠశాల విద్యార్థులు గత నవంబర్‌లో జరిగిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్‌లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి 23 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. అందులో 8 మంది విద్యార్థులు శివాని, తన్మయి, అక్షి త, జుబియా, అంజలి, మనశ్విని, స్లోహిత్, స్నిగ్ధలు బాలికల పాఠశాలకు చెందిన వారే కావడం గర్వించదగ్గ విషయమని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అందుకు కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని, ప్రత్యేక శిక్షణ ఇచ్చి విద్యార్థులు ఎంపిక కావడానికి కృషిచేసిన భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు మడక మధుకు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు, జిల్లా విద్యాధికారి ముద్రమల్ల రాజేందర్, సర్పంచ్ హసీనాబాను-అక్బర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

**జయశంకర్ వార్త**

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## నూతన రేషన్ షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్

భూపాలపల్లి, మార్చి 13, ప్రభాతవార్త



భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సి.ఆర్ నగర్ బాంబుల గడ్డలో నూతనముగా రేషన్ షాప్ ను భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత కొన్ని ఏళ్లుగా సి.ఆర్ నగర్ భూపాలపల్లి నివాసులకు ప్రత్యేకంగా రేషన్ షాప్ లేకపోవడం వల్ల జరుగుతున్న ఇబ్బందులను గుర్తించి రేషన్ షాప్ ను మంజూరు చేయించారన్నారు. గత పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రేషన్ కార్డులు ఇవ్వడమే గాక సన్న బియ్యం అందిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారము లబ్ధిదారులకు రేషన్ బియ్యం సరుకులు సక్రమంగా పంపిణీ చేసే విధంగా చూడాలని ఎమ్మెల్యే సూచించారుఅనంతరం భూపాలపల్లి రూరల్ మండలం కమలాపురం గ్రామంలో పుప్పాల మల్లీశ్వరి, అబ్బనవేని వాణికి చెందిన నూతనముగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం చేయించడమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన లక్ష ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, ఆర్ టి ఐ సభ్యులు సుంకరి రామచంద్రయ గారు, ఆర్ డి ఓ హరికృష్ణ, స్థానిక కౌన్సిలర్ ఎర్రవెల్లి అరుణ్ కుమారు గారు, గృహ నిర్మాణ శాఖ అధికారులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కరుణాకర్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ముస్లింలకు రంజాన్ కానుకలు

**-మత పెద్దల సమక్షంలో**

**పంపిణీ చేసిన సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి**

మహదేవపూర్, మార్చి 13, ప్రభాతవార్త

మహదేవపూర్ మండలం కాళేశ్వరం ముస్లింల పవిత్రమైన రంజాన్ పండుగను పురస్కరించుకొని వారికి ఈద్ కా తోఫా కిట్లను కాళేశ్వరం సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లను అందించడం జరుగుతుందని ముస్లింలు పండుగను వైభవంగా, సంతోషంతో జరుపుకోవాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈద్ కా తోఫా కిట్లను అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కామిడీ శ్రీనివాస్ రెడ్డి, షేక్ జానీ, ప్రచార కమిటీ అధ్యక్షులు షేక్ షకీల్, కాంగ్రెస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు షేక్ బాబా, వార్డు మెంబర్ నిట్టూరి మహేష్, మత పెద్దలు సమద్, హకీం, బాబుల్, సత్తార్, ఫరీద్ కైసర్ తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణం పరిశుభ్రత తోనే స్వచ్ఛ తెలంగాణ

**సర్పంచ్ బేగావత సంతోష్, ఉప సర్పంచ్ అదన్య సుమన్ దంత వైద్యులు డాక్టర్ ధరావత్ వీరన్న నాయక్**

మహబూబాబాద్ / కురవి .ప్రభాత వార్త మార్చ్ 13:



ప్రజా పాలన పల్లె ప్రగతి లో భాగంగా గ్రామాలు ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ బేగావత్ సంతోష్, ఉప సర్పంచ్ అడణ్య సుమన్ అన్నారు, శుక్రవారం మండలం లోని బేగావత్ తండా లో హెల్త్ క్యాంప్ నిర్వహించారు, అనంతరం వారు మాట్లాడుతూ డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు, మండల పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం సలహాలతో హెల్త్ క్యాంపు ను నిర్వహిస్తున్నామని అన్నారు, ఈ క్యాంపులో ప్రముఖ డాక్టర్లు కురవి పీహెచ్సీ సెంటర్ వైద్యురాలు విరాజిత, ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ ధరావత్ వీరన్న నాయక్, కంటి వైద్యులు డాక్టర్ ఉస్మాన్, బృందం పలువురికి పరీక్షలు చేసి మందులు ఇచ్చారు, అనంతరం వారు మాట్లాడుతూ పల్లెలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి ఇంటి పరిసరాలు వీధులు బురద లేకుండా చూసుకోవాలని ఇంటి పరిసరాల్లో నీళ్ల నిలవకుండా చూసుకోవాలని అన్నారు, ఇప్పుడు ఎక్కువగా బి పి, షుగర్, తోపాటు గుండె జబ్బులు వస్తున్నాయని ప్రతి మనిషికి శారీరక శ్రమ అవసరమని అన్నారు, ప్రతి రోజు క్రమం తప్పకుండా బీపీ షుగర్ ఉన్నవాళ్ల నడకతో పాటు తినే అలవాట్లు మార్పులు చేసుకోవాలని బి పి షుగర్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు, పాన్ పరాగ, గుటక, అంబర్, వంటి నిషేధిత పదార్థాలు వాడితే క్యాన్సర్ కు దారితీస్తాయని అన్నారు, ప్రతి సంవత్సరానికి ఒకసారి కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో కర్ణవత నాగరాజు, బెగావత్ నవీన్, ఏఎన్ఎం కటాక్షమ్మ, మంగమ్మ, కటారియా శ్రీను, బెగావుత్ రవి, ఆడానియా భారతమ్మ, ఆడానియా రాజు, మాజీ ఎంపీటీసీ బెగావుత్ భాలాజీ, బెగావుత్ భాళోజి, తదితరులు పాల్గొన్నారు,

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## రోడ్డు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

బయ్యారం, మార్చి13, ప్రభాతవార్త:



బయ్యారం మండలంలోని కోయగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో చుంచుబంథం తండ నుండి కొత్తగూడెం వెళ్లే రోడ్డు మార్గం గుంతమయంగా మారిందని బీటి రోడ్డు మంజూరు చేయాలని కోయగూడెం సర్పంచ్ లింగానాయక్ ఆధ్వర్యంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతిపత్రాన్ని అందజేశారు. వాహనదారుల ఇబ్బందులను గుర్తించి రోడ్లు వేయించాలని సర్పంచ్ కోరారు. రోడ్డు సమస్యపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తానని హామి ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గొంది రాజబాబు, పంచాయతీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పవిత్ర రంజన్ పండుగ "తోఫాలు అందజేత

మహబూబాబాద్ ,అగ్రికల్చర్ ,ప్రభ్త వార్త మార్చ్ 13:




పవిత్ర రంజాన్ పండుగ పురస్కరించుకొనితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు శుక్రవారం జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. మురళి నాయక్ , మున్సిపల్ చైర్మన్ జ్యోతి కౌన్సిలర్ చిదిరాల అరుణ జ్ఞానేశ్వర్ పాల్గొని పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ గిఫ్ట్లను అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు అందరికీ ఈద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, పండుగను సంతోషంగా శాంతియుతంగా జరుపుకోవాలని ఆకాంక్షి ంచారు. ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని, ప్రతి పండుగ ఆనందాన్ని ప్రతి ఇంటికీ చేరేలా ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపిపిఎస్ పత్తిపాకలో, స్వయం పాలనా దినోత్సవం

మహబూబాబాద్ టౌన్ ,ప్రభాత వార్త , మార్చ్ 13:

విద్యార్థులు చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని ఎంపిపిఎస్ పత్తిపాక ప్రధానోపాధ్యాయురాలు ప్రతిభ అన్నారు , శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎంపిపిఎస్ పత్తిపాకలో విద్యార్థులతో స్వయం పాలనా దినోత్సవం నిర్వహించారు , ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత వెలికి తీసేందుకు స్వయం పాలనా దినోత్సవం .ఉపకరిస్తాయని చదువులో బాగా రాణిస్తే బంగారు భవిష్యత్తు ముందుటుందని ప్రతి ఒక్కరు విద్యాతో పాటు క్రమశిక్షణతో కూడిన నవడిక అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు ఈకార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ఝాన్సీ రాణి విద్యార్థులు పాల్గొన్నారు ,



## మాదక ద్రవ్యాల నివారణపై యువతకు అవగాహన

**గార్ల బయ్యారం సీఐ రవీందర్**

బయ్యారం,ప్రభాత వార్త,మార్చి 13



మాదక ద్రవ్యాలు,డ్రగ్స్ నిర్మూలనపై యువత అవగాహన కలిగి ఉండాలని గార్ల బయ్యారం సీఐ రవీందర్ అన్నారు. బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతిలో సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యువత మాదక ద్రవ్యాల నివారణపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ రవీందర్ మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్, మత్తు మందులు, గుట్కాలు ప్రమాదకరమన్నారు. యువతకు చదువుతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందన్నారు .ఉన్నత లక్ష ్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ తిరుపతి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

**తహశీల్దార్ నాగరాజు**

బయ్యారం,ప్రభాత వార్త,మార్చి 13.

గ్యాస్ కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బయ్యారం మండల తహసీల్దార్ నాగరాజు అన్నారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఆదేశానుసారం శుక్రవారం బయ్యారం శ్రీ రాజరాజేశ్వరి హెచ్పీ గ్యాస్ గోదామును ఆయన సందర్శించారు. అక్కడ స్టాక్ నిల్వ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో వినియో గదారులకు గ్యాస్ సరఫరా చేయాలన్నారు. అధిక ధరలకు గ్యాస్ విక్రయించి వినియోగదారులకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. గ్యాస్ కోసం ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. తహశీల్దార్ వెంట ఆర్ఐ ఉపేందర్, జిపిఓ ప్రభాకర్ ఉన్నారు.




## రైతులు పంటమార్పిడి విధానాలను అవలంభించాలి

గార్ల, మార్చి13, ప్రభాతవార్త:




రైతులు క్రమంతప్పకుండా పంటమార్పిడి పద్ధతిని అవలంభించాలని మండల వ్యవసాయ అధికారి రామారావు అన్నారు. శుక్రవారం మండలంలోని ముత్తితండాలో పెసర పంటను క్షేత్ర సందర్శన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏక పంట విధానం వలన పంటకు సోకిన తెగుళ్లు పురుగులకు సంబందించిన అవశేషాలు భూమిలో నిల్వ ఉండడంతో అదే పంట తిరిగి వేయడం ద్వారా చీడ పీడల బెడద ఎక్కువ అవుతుందన్నారు. రైతులు పంటమార్పిడి ద్వారా సమస్యను అధిగమించవచ్చున్నారు. రైతులు సాంకేతిక సలహాలు, సూచనలకై వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కోరారు.

## నామలపాడు అంగన్వాడి కేంద్రంలో గర్భవతులకు సీమంతం

బయ్యారం, మార్చి13, ప్రభాతవార్త:



మండలం లోని నామలపాడు గ్రామ పచాయతీలోని రావికుంట అంగన్వాడి కేంద్రంలో గర్భవతులకు సీమంతం కార్యక్రమాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. గర్భిణిలకు పసుపు, కుంకుమ, స్వీట్లు, పూలు, పండ్లు, చీర, గాజులతో సాంప్రదాయబద్ధంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వర్స దీపి ప్రకాష్ దొర పాల్గొని మాట్లాడుతూ గర్భవతులకు సీమంతం ద్వారా పుట్టింటి వద్ద అందాల్సిన అపూర్వ గౌరవం అంగన్వాడి కేంద్రంలో అందాలని ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్ప, అంగన్వాడి వార్డు సభ్యులు నందిని, ఉపాధ్యాయులు సరస్వతి, సుధారాణి, ఆయాలు బాయమ్మ, సుజాత, ఆశా వర్కర్ లక్ష్మి, తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నతో ముఖాముఖి..

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 13 ప్రభాతవార్త :**

కాకతీయ యూనివర్సిటీలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ శ్రీ తీన్మార్ మల్లన్న గారు ఉద్యోగస్తులు, విద్యార్థులు, ప్రొఫెసర్లతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. యూనివర్సిటీకి చేరుకున్న మల్లన్న కు యూనివర్సిటీ అధికారులు అధికారిక స్వాగతం పలికారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ రిజిస్ట్రార్ బిసి సెల్ డైరెక్టర్ బోడిగే సతీష్ పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. అనంతరం నిర్వహించిన ముఖాముఖి సమావేశంలో యూనివర్సిటీలో చదువుతున్న విద్యార్థులు, బోధనా సిబ్బంది



ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన శ్రద్ధగా విని విస్తృతంగా చర్చించారు. యూనివర్సిటీలో రెగ్యులర్ ఉద్యోగుల అందుబాటులో లేకపోవడం, ఎక్కువగా కాంట్రాక్ట్ ఉద్యోగులే పనిచేయడం, వారు కూడా తమ హక్కులకోసం ఆందోళనలు చేయాల్సి వస్తున్న పరిస్థితి ఉందని విద్యార్థులు తెలిపారు. పలు సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలను విద్యార్థుల నుండి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్వీకరించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీలో పనిచేస్తున్న పలువురు పార్ట్ టైం ఉద్యోగులు కూడా తమ సమస్యలను ఎమ్మెల్సీ మల్లన్న దృష్టికి తీసుకువచ్చారు. గత అనేక సంవత్సరాలుగా పార్ట్ టైం విధుల్లో పనిచేస్తూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా హాస్టల్ సౌకర్యాలు, గ్రంథాలయ విస్తరణ, మెస్ నిర్వహణలో పారదర్శకత, రెగ్యులర్ ఉద్యోగాల భర్తీ, స్కాలర్‌షిప్‌ల విడుదల వంటి అంశాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ మండలిలో గొంతు ఎత్తుతానని ఆయన స్పష్టం చేశారు. అలాగే విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, భవిష్యత్తులో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నిజమైన ప్రజా ప్రభుత్వం ఏర్పడేలా రాజకీయాల్లో మార్పు తీసుకురావాలని కృషి చేస్తానని అన్నారు. ఈ సమస్యల విషయంలో తాను కూడా బాధ్యత తీసుకుంటానని, మండలిలో ప్రత్యేకంగా ఈ అంశాలపై మాట్లాడతానని తెలిపారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే అధికారులతో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించి చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని తెలిపారు. అకుట్ సంఘం బాధ్యులు తీన్మార్ మల్లన్న కి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, ఉద్యోగ సంఘం బాధ్యులు తీన్మార్ మల్లన్నకి వినతి పత్రం ఇచ్చారు. వివిధ విద్యార్థి సంఘాల నాయకులు కాంట్రాక్టు పార్ట్ టైం అధ్యాపకులు సంఘాల నాయకులు మాట్లాడి వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీకి చెందిన అధికారులు, ప్రొఫెసర్లు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యువత ఆధునిక సాంకేతిక అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 13 ప్రభాతవార్త :**

ఆధునిక సాంకేతిక రంగంలో వేగంగా వస్తున్న అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని" కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం విశ్వవిద్యాలయ కామర్స్ కళాశాల సెమినార్ హాల్‌లో యూనివర్సిటీ పరిధిలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ మరియు యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో డేటా సైన్స్ కోర్సు గ్రాడ్యుయేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (కోఎడ్యుకేషన్) మహిళా ఇంజినీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాళ్లు ఆచార్య ఎన్. రమణ, ఆచార్య కే. భిక్షాలు సారథ్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ, సాంకేతికరంగం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో యువత ఆధునిక టెక్నాలజీలపై అవగాహన పెంచుకుని కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీన్ ఆచార్య మంచాల సదానందం, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. నరసింహ చారి, రెండు ఇంజినీరింగ్ కళాశాలల ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అధికారులు సంతోష్, బొల్లం కిరణ్ కుమార్, సిద్ధార్థ, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ ప్రతినిధులు భారత్ మెరుగు, సౌమ్య, సురేఖలతో పాటు బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో ముగిసిన ఉపాధ్యాయ అభివృద్ధి కార్యక్రమం

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 13 ప్రభాతవార్త :**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 9 నుండి 13 వరకు నిర్వహించిన ఉపాధ్యాయ అభివృద్ధి కార్యక్రమం శుక్రవారం సాయంత్రం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకతీయ



విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం హాజరై మాట్లాడారు. విద్యా రంగంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఉపాధ్యాయులు తమ జ్ఞానాన్ని నిరంతరం విస్తరించుకోవాలని ఆయన సూచించారు. ఇలాంటి ఉపాధ్యాయ అభివృద్ధి కార్యక్రమాలు అధ్యాపకుల నైపుణ్యాలను పెంపొందించడంలో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ ఐదు రోజుల పాటు నిర్వహించిన ఈ కార్యక్రమం అధ్యాపకులకు మంచి అనుభవాన్ని అందించిందన్నారు. ప్రొఫెసర్ సబితా జోష్ణ బిఓఎస్ రసాయన శాస్త్రం ఉపాధ్యాయులు అభ్యాస దృక్పథంతో ముందుకు సాగాలన్నారు. ప్రొఫెసర్ సంజీవరెడ్డి రసాయన శాస్త్ర విభాగం విశ్రాంతి ఆచార్యులు మాట్లాడుతూ బోధనతో పాటు పరిశోధనపై కూడా దృష్టి పెట్టాలని సూచించారు. ప్రొఫెసర్ మల్లికార్జున్‌రెడ్డి, కేయూ జిసి కోఆర్డినేటర్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం వినియోగం బోధనలో కీలకమని తెలిపారు. కార్యక్రమంలో సిహెచ్ సంతోష్ కుమార్, విభాగం అధ్యాపకులు పాల్గొన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులకు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్లన్నకు కెయు యన్‌జిఒ ల మనవి

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 13 ప్రభాతవార్త :**

కాకతీయ విశ్వవిద్యాలయంలో శుక్రవారం జరిగిన పరస్పర చర్చ సమావేశంలో యుయన్‌జిఒ సంఘము ఉద్యోగుల సమస్యల పై చర్చ వినతి పత్రాన్ని అందిచారు. స్పందించిన శాసన మండలి సభ్యులు మల్లన్న రానున్న మండలి సమావేశంలో భోధనేతర ఉద్యోగుల సమస్యలను వినిపించడంతో పాటు పరిష్కారం ఇప్పిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు బుర్ర నవీన్ కుమార్, వల్లలా తిరుపతి, సతీష్ బాబు, ప్రభాకర్, కృష్ణవేణి యూనుస్ పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## క్రీడా పాఠశాలకు విద్యార్థుల ఎంపిక

**నెల్లికుదురు,మార్చి 13, ప్రభాతవార్త**

ఈనెల 16వ తెలంగాణ క్రీడా పాఠశాల 4 వ, తరగతికి ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి రామదాసు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ... ఈనెల 16న జూనియర్ కాలేజ్ మైదానం నందు సెలక్షన్స్ ఉంటాయని, ఇట్టి ఎంపికకు వచ్చే విద్యార్థులు 3వ తరగతి చదువుతూ ఉండాలి. జనన ధ్రువీకరణ పత్రం ఆధార్ కార్డు మరియు బోనఫైడ్ సర్టిఫికెట్లతో రావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ తో పాటు ఫిజికల్ డైరెక్టర్లు ఐలయ్య ఇమామ్ ప్రవీణ్ కొమరయ్య పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

**ఇనుగుర్తి, మార్చి 13, ప్రభాతవార్త:**

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులకు మానసిక స్థైర్యాన్ని, ప్రోత్సాహాన్ని అందించే ఉద్దేశంతో ఖివేం చారిటబుల్ ట్రస్ట్‌ఖి ముందుకొచ్చింది. ట్రస్ట్ సౌజన్యంతో శుక్రవారం స్థానిక మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కోమటిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా



పరీక్ష ప్యాడ్లు మరియు పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంఈవో రూపారాణి, సర్పంచ్ తమ్మడపల్లి కుమార్, మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్ లు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా, ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షి ంచారు. ప్రణాళికాబద్ధంగా చదివి ఉత్తమ మార్కులు సాధించడం ద్వారా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, మరియు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి ఖివేం చారిటబుల్ ట్రస్ట్‌ఖి చేస్తున్న విశేష కృషిని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ గ్రామ పార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి, రావుల మల్లేశం, జిల్లా నాయకులు చిన్నాల కట్టయ్య, మండల నాయకులు వల్లంల మురళి, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఇస్లావత్ చందు, నాయకులు గణేష్, పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## క్రీ.శే డా. మాజి ఎమ్మెల్యే సుధాకర్ రావు సేవలు మరువలేనివి

**తొర్రూరు మార్చి 13 ప్రభాతవార్త**

పాలకుర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే క్రీ.శే డాక్టర్ సుధాకర్ రావు నియోజకవర్గానికి చేసిన సేవలు మరువలేని వని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు అన్నారు శుక్రవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవంలో డాక్టర్ ఎన్.ఎస్.రావు ట్రస్టు నిర్వాహకులు పల్లె యాకన్న గౌడ్ ఆధ్వర్యంలో రెండో వర్ధంతిని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్ర మానికి హాజరైన అభిమానులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని వివిధ వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు పేదలకు వైద్య సేవలు అందించిన ఘనత వారికే దక్కుతుందని తెలిపారు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు కార్యక్రమానికి ఎండి అప్రోజు మాజీ సర్పంచ్ రావుల శ్రీనివాస్ రెడ్డి వీరమనేని యాకాంతరావు ల్యాబ్ అనిల్ డెకరేషన్ లక్ష్మణ్ లక్ష్మీనారాయణ దామర సురేష్ లు సహకరించారని తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కుర్ర శ్రీనివాస్ గౌడ్ రాయి శెట్టి వెంకన్న లెగల వెంకట్ రెడ్డి జనార్ధన్ భక్తిని అనిల్ గౌడ్ ఎండి మాలిక్ మురళి లాలు తదితరులు పాల్గొన్నారు



## ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం

<u>*కేసముద్రం మార్చి 13 ప్రభాతవార్త*</u>

మండలంలోని ఇంటికన్నె గ్రామంలో కేసముద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం శుక్రవారం నాటితో ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో కళాశాల




ప్రిన్సిపల్ డి రాజు మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యాన్ని ఎంచుకొని అది సాధించే వరకు ప్రణాళికలు చేసుకొని ముందుకు సాగాలన్నారు. యువత సంస్కారంతో పాటు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని అన్నారు. ప్రోగ్రాం ఆఫీసర్ డా. రమేష్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామంలోని వీధులన్నీ శుభ్రం చేసి, ప్రజలను చైతన్యం చేసే విధంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ర్యాలీ తీసారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంగ్యా నాయక్, పంచాయతీ కార్యదర్శి సరిత, వార్డు సభ్యుడు నలమాస సందీప్,అధ్యాపక బృందం , బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎస్ ఎస్ సి విద్యార్థులకు సాయం

<u>*కేసముద్రం, మార్చి 13, ప్రభాతవార్త*</u>

మండలం లోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల 10వ తరగతి



విద్యార్థులకు వేం కుటుంబం అండగా నిలిచింది. వేం పురుషోత్తం రెడ్డి జ్ఞాపకార్థం ఆయన మనవళ్లు వేం అర్ణవ్ కృష్ణ రెడ్డి, అవ్యాన్ రెడ్డిలు రూ. 10 వేలు విరాళంగా అందించారు. ఈ మొత్తంతో రెండు నెలలుగా ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న విద్యార్థులకు ప్రతి రోజు స్నాక్స్ అందివ్వడంతోపాటు పరీక్షలకు అవసరమైన ప్యాడ్లు, పెన్నుల వంటి విద్యా సామగ్రి అందజేశారు. ఇలాంటి సహాయాలు విద్యార్థుల్లో చదువుపై మరింత ఆసక్తిని పెంచుతాయని, భవిష్యత్తులో విజయం సాధించడానికి ప్రేరణగా నిలుస్తాయిని పాఠశాలల ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు.

## పదో తరగతి పరీక్షకు సర్వం సిద్ధం : ఎంఈఓ

<u>*కొత్తగూడ మార్చి 13 ప్రభాత వార్త :*</u>

నేటి నుండి జరిగే పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి గుమ్మడి లక్షీ ్మనారాయణ తెలిపారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో రెండు పరీక్ష కేంద్రాలు 1.గాంధీనగర్ సెంటర్ !!!కోడ్ (10017) లో 166 మంది విద్యార్థులు 2.కొత్తగూ!!డఆశ్రమ క్రీడా పాఠశాల సెంటర్ కోడ్ ( 10018) లో 180 మంది విద్యార్థులు రేపు పరీక్షలు రాయనున్నారని తెలిపారు.కొత్తగూడ మండలం విద్యార్థులు 252గంగారం మండలం విద్యార్థులు 94 మొత్తం 346 మంది పది పరీక్షలు రాయనున్నారని తెలిపారు.



## హాస్టల్‌ను తనిఖీ చేసిన ఎంపీడీవో

<u>*కొత్తగూడ, మార్చి 13, ప్రభాత వార్త*</u>

కొత్తగూడ గిరిజన బాలికల కళాశాల హాస్టల్‌ను ఎంపీడీవో మున్వర్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. హాస్టల్‌లో విద్యార్థినులకు అందుతున్న వసతులు, సౌకర్యాలపై తనిఖీలు చేపట్టారు. హాస్టల్



ప్రాంగణంలోని ప్రతి విభాగాన్ని పరిశీలించారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందుతుందా? తాగునీటి శుద్ధి ఎలా ఉంది? అన్న అంశాలను వంటశాలలో తనిఖీ చేశారు. హాస్టల్ ఆవరణ, డార్మిటరీ గదులు, మరుగుదొడ్ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించి, పారిశుధ్య లోపాలు లేకుండా చూడాలని సూచించారు. వార్షిక పరీక్షలు సమయంలో విద్యార్థినులకు చదువుకోవడానికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు సమకూర్చాలని, రాత్రి వేళల్లో విద్యుత్ సౌకర్యం, చదువుకోవడానికి అవసరమైన వెలుతురు ఉండేలా చూడాలన్నారు. ఎంపీడీవో మున్వర్ వెంట పంచాయతీ కార్యదర్శి సుమన్, హాస్టల్ వార్డెన్ అనూష మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## ఎస్ఎస్‌సి వార్షిక పరీక్షలకు 508 మంది

### మూడు పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి

### 163 బిఎన్ఎస్ సెక్షన్ విధింపు

<u>*గూడూరు, మార్చి 13, ప్రభాతవార్త*</u>

ఈనెల 14 నుండి ప్రారంభం కానున్న ఎస్ఎస్‌సి వార్షిక పరీక్షలకు మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలల నుండి 508 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. పరీక్షల నిర్వహణ కొరకు ఎప్పటి లాగే గూడూరులోని బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలతో పాటు చంద్రుగూడెం ప్రాంతంలో ఉన్న గిరిజన బాలికల ఆశ్రమోన్నత పాఠశాలల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసారు. నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ఆయా పరీక్షా కేంద్రాల్లో పూర్తి చేసారు. అధికారిక సమాచారం ప్రకారం బాలుర ఉన్నత పాఠశాల కేంద్రంలో 200 మంది, బాలికల ఉన్నత పాఠశాల కేంద్రంలో 160 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానుండగా చంద్రుగూడెంలోని గిరిజన బాలికల ఆశ్రమోన్నత పాఠశాల కేంద్రంలో 148 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. కాగా ఆయా పాఠశాలల హెచ్ఎంలే సూపరిండెంట్లుగా వ్యవహరించనున్నారు. కొత్తగూడ మండలానికి చెందిన ఉపాధ్యాయులను డిపార్ట్‌మెంటల్ అధికారులుగా నియమించగా ఇన్విజిలేషన్ కొరకు 29 మంది ఉపాధ్యాయులను నియమించినట్లు ఎమ్మీఓ తెలిపారు. వార్షిక పరీక్షలకు గూడూరు బాలుర హైస్కూల్ నుండి 26 మంది, బాలికల హైస్కూల్ నుండి 38, మచ్చర్ల హైస్కూల్ 15, అయోధ్యాపురం హైస్కూల్ 22, తీగలవేణి హైస్కూల్ 23 మంది, పొనుగోడు హైస్కూల్ 48 మంది విద్యార్థులు ఎస్ఎస్‌సి పరీక్షలకు హాజరు కానుండగా బ్రాహ్మణపల్లి కెజిబివి నుండి 33, మర్రిమిట్ట ఎంజెపి గురుకులం నుండి 69 మంది, ఎహెచ్ఎస్ గూడూరు 9, ఎహెచ్ఎస్ చంద్రుగూడెం 60, ఎహెచ్ఎస్ మట్టెవాడ 14, ఎహెచ్ఎస్ సీతానాగారం 49, దామరవంచ గిరిజన బాలుర గురుకులం నుండి 78 మంది విద్యార్థులు, అరబిందో విద్యాలయం నుండి 24 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఇందులో బాలురు 249 కాగా బాలికలు 259 మంది ఉన్నారు. కాగా ఎమ్మీఓ రవికుమార్ శుక్రవారం పరీక్షా కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఇదిలా ఉండగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మూడు ఎస్ఎస్‌సి పరీక్షా కేంద్రాల వద్ద బిఎన్ఎస్ 163 సెక్షన్‌ను అమలు చేస్తూ తహసిల్దార్ నాగభవాని ఉత్తర్వులు జారీ చేసారు. దీని ప్రకారం నలుగురికి మించి ఒకేచోట గుంపులుగా ఉండరాదని, ఎలాంటి లాఠీలు, ఆయుధాలు చేత ధరించ వద్దని, ఎలాంటి ఆందోళన కార్యక్రమాలు నిర్వహించవద్దని, మైక్ సెట్లు ఉపయోగించి సమావేశాలు జరపరాదని, ఈ ఉత్తర్వులు ఎస్ఎస్‌సి పరీక్షల ప్రారంభం నుండి ముగింపు వరకు అమలులో ఉంటాయని ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు.







## అంగడి లీజు కోసం పోటాపోటీ

### రూ.23.10 లక్షలకు లీజు ఖరారు

<u>*గూడూరు, మార్చి 13, ప్రభాతవార్త*</u>

గూడూరు గ్రామపంచాయతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పశువుల సంత (అంగడి) లీజు దక్కించుకునేందుకు గిరిజనులు పోటీ పడ్డారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అంగడి లీజు ఈనెల 31తో ముగుస్తున్న



క్రమంలో వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2026-27) అంగడిని లీజుకు ఇచ్చేందుకు గ్రామపంచాయతి ఆధ్వర్యంలో శుక్రవారం పెసా గ్రామసభ నిర్వహించారు. ముందుగా ప్రకటించిన విధంగా అంగడి లీజు కొరకు పంచాయతి పరిధిలోని 40 మంది గిరిజనులు సంత లీజు నిబంధనల ప్రకారం రూ.2 లక్షల చొప్పున డిపాజిట్లు కట్టి గ్రామసభలో పాల్గొన్నారు. లీజు విశయంలో గ్రామసభలో ఏకాభిప్రాయం రాకపోవడంతో అందరి అభ్యర్థన మేరకు సీక్రెట్ కోడింగ్ ప్రక్రియ చేపట్టారు. ఆ సమయంలో సభలో అందుబాటులో ఉన్న 37 మంది డిపాజిట్‌దారులు తమ పాటకు సంబంధించిన మొత్తాన్ని కోడ్ చేసిన చిట్టీలను బాక్స్‌లో వేసారు. అధికారుల సమక్షంలో వాటిని పరిశీలించగా భూక్య సురేష్‌నాయక్ అత్యధికంగా రూ.23.10 లక్షలకు అంగడి లీజు పొందేందుకు అంగీకారం తెలపడంతో గ్రామసభ ఏకగ్రీవంగా ఆయనకు అంగడి లీజు ఖరారు చేసింది. సర్పంచ్, పెసా చైర్మన్ వాంకుడోతు సునితాకొమ్మాలునాయక్ అధ్యక్షతన జరిగిన ఈ పెసా గ్రామసభలో డిఎల్‌పిఓ స్వరూప, ఎంపిడిఓ సత్యనారాయణ, గిరిజన పెద్దలు వాంకుడోతు గాంధి, వాంకుడోతు రామోజి, ఉపసర్పంచ్ చంటి స్వామి, పంచాయతి కార్యదర్శి అశోక్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## పారిశుద్యానికి ప్రాధాన్యతనివ్వాలి

<u>*గూడూరు, మార్చి 13, ప్రభాతవార్త*</u>

గ్రామంలో పారిశుద్యానికి ప్రజలు ప్రాధాన్యతనివ్వాలని, ఇళ్లతో పాటు ఇళ్ల పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. మండలంలోని అయోధ్యాపురం గ్రామంలో రూ.52 లక్షలతో మంజూరైన వేస్ట్ మేనేజ్‌మెంట్ (వ్యర్థ పదార్థాల నిర్వహణ) ప్లాంటు నిర్మాణం పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతి ఆధ్వర్యంలో చేపట్టే తడి, పొడి చెత్తల సేకరణకు గ్రామస్తులు సహకరించాలన్నారు. తడి చెత్తలను కొంపోస్టు ఎరువుగా మార్చుకొని పంటలకు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌తో పాటు పాలకవర్గ సభ్యులు, పలువురు అధికారులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# మహిళల ఆర్థిక బలోపేతానికి ప్రభుత్వం కట్టుబాటు

**-మహదేవపూర్‌లో కుట్టుమిషన్ శిక్షణ కేంకరదోద్ఘాటన**

**-త్వరలో గార్మెంట్స్ ఫ్యాక్టరీ, అగరుబత్తుల శిక్షణ కార్యక్రమాలు**



మహదేవపూర్, మార్చి 13, ప్రభాతవార్త

మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. శుక్రవారం మహదేవపూర్ మండలంలోని గిరిజన సంక్షేమ భవన్‌లో కుట్టు మిషన్ల శిక్షణా కార్యక్రమం, స్వయం సహాయక సంఘాల మహిళలకు బ్యాంకు లింకేజీ పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీదర్ బాబు మాట్లాడుతూ మహిళలకు కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించడంతో పాటు మహిళా సంఘాలకు ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. అలాగే వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖల ద్వారా రైతులకు రాయితీపై వ్యవసాయ పరికరాలు మరియు ఉద్యాన యాంత్రీకరణ పరికరాలను అందజేశారు. మహిళలు శిక్షణతో పాటు ఉత్పత్తి సాధనకు కూడా మహిళలు కృషి చేయాలని సూచించారు. త్వరలోనే కాటారం, మంథని ప్రాంతంలో గార్మెంట్స్ చిన్న ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. మహదేవపూర్ ప్రాంతంలో అగరుబత్తుల తయారీకి సంబంధించిన పెద్ద అగరు వత్తుల కంపెనీ ద్వారా మహిళలకు శిక్షణ కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. శిక్షణ పొందిన మహిళలు నాణ్యమైన ఉత్పత్తులు తయారు చేసినప్పుడే వాటికి మంచి మార్కెట్ లభిస్తుందని, తద్వారా లాభాలు పొందవచ్చని మంత్రి తెలిపారు. రాజీవ్ యువశక్తి ద్వారా డైరీ ఉత్పత్తులపై కూడా శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఒక సమగ్ర వ్యవస్థ ద్వారా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. మహిళా శక్తి క్యాంటీన్ల సక్రమంగా నిర్వహించకపోవడంపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు త్వరలోనే పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయనున్నట్లు, వాటి నిర్వహణకు అవసరమైన శిక్షణ కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే వదినపల్లి, నావారం ప్రాంతాల్లో సోలార్ పవర్ స్టేషన్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి ఈ ప్రభుత్వం రైతులకు వ్యవసాయ పనిముట్లు అందజేస్తోందని మంత్రి తెలిపారు. రైతులకు రైతు భరోసా పథకం, సన్న వడ్లకు బోనస్ అందిస్తున్నామని చెప్పారు. అలిమ్ సమస్త సంస్థ మహిళా సాధికారత కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ మహిళలను ముందుకు తీసుకెళ్తోందని మంత్రి అభినందించారు. గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహిళలకు శిక్షణతో పాటు వివిధ సంస్థలను పరిచయం చేయాలని సూచించారు. వయాట్రీస్ మరియు అలిమ్ సంస్థల ద్వారా మూడు మండలాల్లో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కుట్టిన వస్త్రాలను మార్కెటింగ్ చేయడానికి కూడా అలిమ్ సంస్థ ముందుకు రావాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్, గ్రంధాలయా సంస్థ చైర్మన్ రాజబాబు, స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విజయలక్ష్మి, గ్రంధాలయాల సంస్థ చైర్మన్ రాజబాబు, డిఆర్‌డిఓ బాలకృష్ణ, ఉపాధి హామీ పథకం రాష్ట్ర సభ్యులు దండు రమేష్, సర్పంచ్ హసీనా భాను తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయత, మత సామరస్యానికి ఇఫ్తార్ విందులు ప్రతీక

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

మొగుళ్లపల్లి, మార్చి13,(ప్రభాతవార్త):

పవిత్రమైన రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా శుక్రవారం సాయంత్రం మొగుళ్లపల్లి మండలంలోని మజీద్‌లో రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేసిన దావత్ ఏ ఇఫ్తార్ విందులో జిల్లా అధికారులు, కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీక అని ఎమ్మెల్యే అన్నారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని. మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. అనంతరం ఎమ్మెల్యేకు పలువురు ముస్లిం సోదరులు శాలువాలు కప్పి సన్మానం చేశారు. అనంతరం అక్కడే ముస్లిం సోదరులతో కలిసి విందు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు, స్థానిక కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.



# పలిమెల 'ఉపాధి'కి గ్రహణం..కుర్చీలు ఖాళీ...!

**-ఉపాధి కూలీల బతుకులు గాలికి**

**-నిలిచిపోయిన నియామకాలు**

**-రాజకీయ ఒత్తిళ్లా..? లేక అటవీ భయమా..?**

**-ఒక్క రెగ్యులర్ పోస్ట్ లేదు..అంతా డిప్యూటేషన్‌ల మాయాజాలం**

**-బదిలీల పర్వంతో కుంటుపడిన మండల అభివృద్ధి...**



పలిమెల, మార్చి 13, ప్రభాతవార్త

రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన, మారుమూల ప్రాంతంగా పేరున్న జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలిమెల మండలంలో ఉపాధి హామీ పథకానికి గ్రహణం పట్టింది. క్షేత్రస్థాయిలో కూలీలకు పనులు కల్పించాల్సిన యంత్రాంగం పత్తా లేకుండా పోవడంతో పేదల బతుకులు ఆందోళనలో పడ్డాయి. మారుమూల ప్రాంతం కావడంతో ఇక్కడ పని చేసేందుకు అధికారులు ససేమిరా అంటున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలు ఉన్నప్పటికీ, కొత్తగా కేటాయించిన అధికారులు విధుల్లో చేరకపోవడం చర్చనీయాంశంగా మారింది.

**-పాలకుల నిరక్ష్యం..అధికారుల మొండివైఖరి...**

ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతంలో, దట్టమైన అటవీ మధ్య ఉండే పలిమెల మండలం అంటేనే అధికారులకు ఒక రకమైన భయం. ఇక్కడ మౌలిక సదుపాయాల కొరత, రవాణా ఇబ్బందులు సాకుగా చూపుతూ విధులకు హాజరుకావడం లేదు. గతంలో ఇక్కడ పనిచేసిన అధికారులను ఉన్నతాధికారులు బదిలీ చేయడంతో వ్యవస్థ మొత్తం కుప్పకూలింది. ఒకవైపు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాల్సిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఇక్కడ కుంటుపడుతోంది.

**-నిలిచిపోయిన నియామకాలు..ఖాళీగా కుర్చీలు...**

పలిమెల మండలంలో ఉపాధి హామీ పనులను పర్యవేక్షించాల్సిన కీలకమైన ఏపీఓ మరియు ఈసీ పోస్టులు ప్రస్తుతం ఖాళీగా ఉన్నాయి. గతంలో ఉన్న అధికారుల బదిలీ తర్వాత మండలం అనాథలా మారింది. కొత్త అధికారులను కేటాయిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేసినా, వారు ఇప్పటివరకు విధుల్లో చేరలేదు. 'ఆర్డర్లు వచ్చినా అడుగు పెట్టని తీరు' అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. వేసవి కాలం వస్తుండటంతో వ్యవసాయ పనులు లేక గ్రామీణ ప్రజలు ఉపాధి హామీ పనులపైనే ఆధారపడతారు. కానీ పర్యవేక్షించే వారు లేకపోవడంతో మస్టర్లు వేయడం, పనుల గుర్తింపు, బిల్లుల చెల్లింపు ప్రక్రియలో తీవ్ర జాప్యం జరుగుతోంది. 'పనులు కావాలని అడుగుదామంటే ఆఫీసులో ఎవరూ ఉండటం లేదు. పాత వారు వెళ్లిపోయారు, కొత్త వారు రాలేదు. మా పొట్ట ఎలా గడవాలి..?' అని పలిమెల మండల కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**-సాంకేతిక సమస్యలు..పర్యవేక్షణ లోపం...**

ఉపాధి హామీ పథకంలో ప్రస్తుతం ఎన్ఎమ్ఎంఎస్ వంటి యాప్‌ల ద్వారా ఆన్‌లైన్ అటెండెన్స్ తప్పనిసరి చేశారు. సిబ్బంది లేకపోవడంతో క్షేత్రస్థాయిలో ఈ ప్రక్రియ సజావుగా సాగడం లేదు. ఫలితంగా కూలీలు పని చేసినా వారికి సకాలంలో వేతనాలు అందడం లేదు. ఈసీ లేకపోవడంతో పనుల కొలతలు తీసేవారు కరువయ్యారు. దీంతో పెండింగ్ బిల్లుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది.

**-అధికారుల నిరక్ష్యమా..? లేక అటవీ భయమా...?**

పలిమెల వంటి ప్రాంతాల్లో పని చేయడం కష్టతరమని భావించి, రికమెండేషన్లతో ఇతర ప్రాంతాలకు బదిలీలు చేయించుకోవడం ఇక్కడ పరిపాటిగా మారింది. విధుల్లో చేరాల్సిన వారు సాకులు వెతుక్కుంటూ కాలయాపన చేస్తుంటే, ఉన్నతాధికారులు మాత్రం పట్టీపట్టనట్లు వ్యవహరించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న పలిమెల మండలంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. కేవలం కాగితాల మీద ఉత్తర్వులు ఇస్తే సరిపోదు, క్షేత్రస్థాయిలో అధికారులు ఉండి ప్రజలకు సేవ చేసేలా చూడాలి. లేనిపక్షంలో ఈ మారుమూల గ్రామాలు మరింత వెనుకబాటుకు గురయ్యే ప్రమాదం ఉంది. జిల్లా యంత్రాంగం ఇప్పటికైనా స్పందించి పలిమెల 'ఉపాధి' గ్రహణాన్ని వీడగొట్టాలని స్థానికులు కోరుతున్నారు. రాష్ట్ర సరిహద్దున, అటవీ ప్రాంతంలో ఉన్న పలిమెల మండలం అంటే అధికారులకు చిన్నచూపా..? లేక పని చేసేందుకు భయమా..? కారణం ఏదైనా ఇక్కడ ఉపాధి హామీ పథకం పూర్తిగా కుప్పకూలింది. మండల కేంద్రంలోని కార్యాలయంలో ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలే ఇక్కడి దుస్థితికి సాక్ష్యంగా నిలుస్తున్నాయి. ఉపాధి పనులను పరుగులు పెట్టించాల్సిన కీలక అధికారులు ఇష్టారాజ్యంగా బదిలీ కావడంతో, మారుమూల గ్రామాల కూలీల బతుకులు రోడ్డున పడ్డాయి.



**-నియామకాలు ఒకచోట..విధులు మరొకచోట...!**

పలిమెల మండలం కొత్తగా ఏర్పడిన సమయంలో అభివృద్ధి ఆకాంక్షలతో ప్రభుత్వం కీలక పోస్టులను భర్తీ చేసింది. గతంలో ఇక్కడ ఏపీఓగా బుర్ర సునీత, ఈసీగా నాగేందర్ రెడ్డి, టీఏగా ఎల్. సురేందర్, వాటర్ షెడ్ విభాగంలో సాంబశివరావు వంటి అధికారులను నియమించారు. వీరంతా మండల పరిధిలో పనులను గాడిలో పెడుతున్న క్రమంలోనే ఉన్నతాధికారుల కన్ను పలిమెలపై పడింది. ఏమైందో ఏమో తెలియదు కానీ, ఇక్కడ పనిచేయాల్సిన రెగ్యులర్ అధికారులను ఇతర ప్రాంతాలకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రస్తుతం మండల కేంద్రంలో కేవలం ఒక రెగ్యులర్ కంప్యూటర్ ఆపరేటర్, వాటర్ షెడ్ కోసం కేటాయించిన టీఏ మాత్రమే దిక్కుతోచని స్థితిలో విధులు నిర్వహిస్తున్నారు. మరి మిగతా రెగ్యులర్ పోస్టుల పరిస్థితి ఏమిటన్నది మిస్టరీగా మారింది.

**-డిప్యుటేషన్ల 'మమ'కారం..**

పలిమెల వంటి మారుమూల మండలానికి పూర్తిస్థాయి అధికారులు ఉండాలని నిబంధనలు చెబుతున్నా, ఉన్నతాధికారులు మాత్రం దీన్ని 'డిప్యుటేషన్ల' మండల మార్చేశారు. 'మాకు ఇక్కడ పని చేసేందుకు మనసు రావడం లేదు' అని కొందరు అధికారులు అంతర్గత సంభాషణల్లో వ్యాఖ్యానిస్తుండటం, వారిని వెనకేసుకొచ్చేలా ఉన్నతాధికారులు బదిలీలు చేయడంపై స్థానికులు మండిపడుతున్నారు.

**-సమస్య ఎవరిది..?బాధ్యత ఎవరిది..?**

మండల అభివృద్ధిలో కీలకమైన ఉపాధి హామీ పనులు ఆగడంతో కూలీల వలసలు పెరిగే అవకాశం ఉంది. ఏపీఓ లేకపోవడంతో పనుల ప్రణాళిక, ఆమోదం నిలిచిపోయింది. ఈసీ, టీఏల కొరతతో పనుల కొలతలు తీసేవారు లేక బిల్లులు పెండింగ్‌లో పడ్డాయి. అసలు ఈ బదిలీలు ఎవరి ప్రయోజనం కోసం చేస్తున్నారు..? రాజకీయ ఒత్తిళ్లా..? లేక అధికారుల ఇష్టారాజ్యమా..? అని ప్రజలు బాహాటంగా చర్చించుకుంటున్నారు.

**-గ్రామస్తుల మాటా...**

'మాకు ఇన్‌చార్జ్ అధికారులు వద్దు..మా మండల కేంద్రంలో ఉండి పనిచేసే రెగ్యులర్ సిబ్బంది కావాలి' అని పలిమెల మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన అధికారుల బదిలీలను రద్దు చేయడమో, లేదా వారి స్థానంలో కొత్త రెగ్యులర్ సిబ్బందిని వెంటనే విధుల్లో చేర్చుకోవడమో చేయాలని కోరుతున్నారు. లేనిపక్షంలో మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరిస్తున్నారు.

## పుట్ట మధూకర్ ఆరోపణలు హాస్యాస్పదం

**-అవగాహన రాహిత్యానికి నిదర్శనం**

**-రాష్ట్ర ఉపాధి హామీ కౌన్సిల్ మెంబర్ దండు రమేష్**

మల్హర్‌రావు, మార్చి 13, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఉపాధి హామీ కౌన్సిల్ మెంబర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా డిసిసి (దళిత విభాగం) చైర్మన్ దండు రమేష్ మాట్లాడుతూ..ప్రేమ వ్యవహారంలో ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన పెరుగు సతీష్ చావుకు మంత్రి శ్రీధర్ బాబు కారణమని పుట్ట మధు ఆరోపించడం అతడి అవగాహన రాహిత్యానికి నిదర్శనం అని తీవ్రస్థాయిలో విమర్శించారు. ఎమ్మెల్యేలు మరియు మంత్రులు రాష్ట్రంలో చట్టాలు చేస్తారు, ఆ చట్టాలను అమలు పరచాల్సిన బాధ్యత అధికారులది మరియు పోలీసులది, అమలు పరిచేలా చూడాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులది ఈ మాత్రం కనీస ఇంగిత జ్ఞానం కూడా లేకుండా మాట్లాడుతున్న పుట్ట మధు ఆరోపణలు హాస్యాస్పదమని అన్నారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రేమ పంచాయతీలు చేయాలని నువ్వు డిమాండ్ చేయడం నిజంగా సిగ్గుచేటు, నీవు ఇలాంటి పంచాయితీలు చాలా చేశానని ఒప్పుకోవడం నీతిమాలిన చర్యలకు నిదర్శనం అని అన్నారు. నీ ప్రధాన అనుచరుల వల్ల ఒక ఎస్సీ యువకుడు మహాముత్తారంలో జాడి కవిరాజు ఆత్మహత్య చేసుకుంటే ఆనాడు ఎందుకు మాట్లాడలేదు.. హంతకులను నీ ఇంట్లో ఆశ్రయం కల్పించావు కదా ఆనాడు ఎందుకు మాట్లాడలేదు..నీ కులపు అమ్మాయిని ప్రేమించిన మంథని మధుకర్ హత్య విషయంలో ఎందుకు మాట్లాడలేదు..రెవెళ్లి రాజబాబును నీ అనుచరులు పట్టపగలు కొట్టి చంపుతే ఎందుకు మాట్లాడలేదు..శీలం రంగయ్య లాకప్ మరణం గురించి ఎందుకు మాట్లాడలేదు అని పుట్ట మధును ప్రశ్నించారు. పుట్ట మధు నీవు ప్రతి అంశంలో ప్రతిసారి పోలీసులను కించపరుస్తూ, పోలీసు అధికారుల విధులకు ఆటంకం కలిగిస్తూ, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, చట్టాన్ని చేతిలోకి తీసుకొని విధ్వాంశాన్ని రెచ్చగొట్టే విధంగా పత్రికా సమావేశాలు పెట్టడం పోలీసులపై ఒక రౌడీలా, గుండాల మాట్లాడడం పోలీసులను బెదిరించడం అది నీ రౌడీ వ్యక్తిత్వాన్ని సూచిస్తుంది. రోజు రోజుకు నీ భాష, నీ విధానం,నీ ప్రవర్తన సమాజంలో అశాంతిని రగిల్చేలా ఉంది. ఈ సమాజంలో ఏదైనా సంఘటన జరిగి సమస్య వస్తే బుద్ధర్భాన్ వేషాలు వేయడానికి, సమాజాన్ని పక్కదోవ పట్టించడానికి, నీస్వార్థ కుట్రపూరిత రాజకీయ లబ్ధి పొందడానికి,సిద్ధంగా ఉండే బుద్ధర్భాన్ మధు జాగ్రత్త అని హెచ్చరించారు. కేవలం నీ రాజకీయ లబ్ధి కోసమే నువ్వు ఇలాంటి నిరాధార ఆరోపణలు చేస్తున్నావు. అలాంటి అసత్య ఆరోపణలన్నింటిని కూడా ఈ సమాజము,మేము తీవ్రంగా ఖండిస్తున్నాం అని దండు రమేష్ అన్నారు.

## తెలుగు సాహితీ వనంలో మొల్లమాంబ అజరామరమైన ముద్ర

**-కుమ్మర సంఘం మండల నాయకులు**

**-ఘనంగా కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు..**

**-మొల్లమాంబ చిత్రపటానికి నివాళులర్పించిన కుమ్మర సంఘం నాయకులు**

కాటారం, మార్చి 13, ప్రభాతవార్త



కాటారం మండల కేంద్రంలో కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల కుమ్మర సంఘం నాయకులు మొల్లమాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుమ్మర సంఘం మండల అధ్యక్షుడు చెన్నూరి అశోక్ మాట్లాడుతూ.. తెలుగు సాహితీ వనంలో మొల్లమాంబ అజరామరమైన ముద్ర వేశారని కొనియాడారు. సామాన్య కుటుంబంలో జన్మించి, రామాయణాన్ని సామాన్యులకు సైతం అర్థమయ్యేలా తేటతెలుగులో అందించిన గొప్ప విదుషీమణి ఆమె అని పేర్కొన్నారు. నేటి తరానికి ఆమె పట్టుదల, సాహితీ సేవ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు తాళ్లపల్లి రంజిత్, ప్రధాన కార్యదర్శి దుబ్బాసి సమ్మయ్య, యూత్ మండల ఉపాధ్యక్షులు తాళ్లపల్లి రవిశంకర్‌తో పాటు కుమ్మర సంఘం నాయకులు దరిపెల్లి వెంకన్న, దుబ్బాసి కేశవరాజ్, సముద్రాల మల్లేష్, తాళ్లపల్లి గట్టయ్య, ఆశాడపు రమేష్ పాల్గొన్నారు.

## నిరుద్యోగ మహిళలకు కుట్టుమిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం

**-ప్రోత్సాహంతో మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమం**

పలిమెల, మార్చి 13, ప్రభాతవార్త



మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రోత్సాహంతో సెర్ప్-అలీప్ సంస్థల సౌజన్యంతో పలిమెల మండల కేంద్రంలో నిరుద్యోగ మహిళల కోసం ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు పలిమెల సర్పంచ్ జవ్వాజి పుష్పలత- తిరుపతి అధికారులతో కలిసి ఈ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జవ్వాజి పుష్పలత మాట్లాడుతూ..రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మంథని నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో మహిళల స్వయం ఉపాధి అవకాశాలు పొందేలా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేకంగా ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలనే సంకల్పంతో ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ప్రస్తుతం మొదటి బ్యాచ్‌లో 50 మంది మహిళలకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న ఇతర మహిళలకు కూడా విడతల వారీగా గ్రూపులుగా చేసి శిక్షణ అందించనున్నట్లు చెప్పారు. పలిమెల మండల కేంద్రంలో మహిళల కోసం ఇంత పెద్దఎత్తున కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడంలో సహకరించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు పలిమెల మండల ప్రజల తరపున సర్పంచ్ జవ్వాజి పుష్పలత కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రాజలింగు, సీసీ గోమాస రాంబాబు, రాజేందర్, వీఓఏలు, వివిధ గ్రామాల మహిళా సంఘాల సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణపై మంత్రి ఆగ్రహం..!

మహదేవపూర్, మార్చి 13, ప్రభాతవార్త

మహదేవపూర్ మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ భవన్‌లో కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ..మహిళలని ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఆలోచనలతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మహదేవపూర్ మండల కేంద్రంలో మహిళా శక్తి క్యాంటీన్ల సక్రమంగా నిర్వహించకపోవడంపై ఐటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి ఇలాంటి విషయాలు పునరావృతం కాకుండా చూడాలని కలెక్టర్ రాహుల్ శర్మకు సూచించారు.

## పరీక్ష కేంద్రాల వద్ద నిషేధాజ్ఞల అమలు

**సీఐ ఆర్ సంతోష్**

ఆత్మకూర్ ప్రభాతవార్త మార్చి 13



:10వ తరగతి పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని ఆత్మకూరు సిఐ ఆర్ సంతోష్ తెలిపారు. శుక్రవారం ఆయన ఆత్మకూరు పోలీస్ స్టేషన్లో విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల రక్షణ లో భాగంగా సెక్షన్ 163 బి ఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలు చేయనున్నట్లు తెలిపారు. రేపటి నుండి ఏప్రిల్ 16 నుండి 2026 వరకు ఉదయం 09:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదని పరీక్ష కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు తేది రేపటి నుండి ఏప్రిల్ 16 నుండి 2026 వరకు ప్రతిరోజూ ఉదయం 06:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు మూసివేయాలని,సీఐ ఆదేశించారు.ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన తీసుకోబడుతాయని ఆయన హెచ్చరించారు.

## పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

మొగుళ్లపల్లి, మార్చి 13, ప్రభాతవార్త:

నేటి నుండి జరుగనున్న పదవ తరగతి పరీక్షలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి లింగాల కుమారస్వామి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని. మొగుళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 169 మంది విద్యార్థులు, మొట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 77 విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు.మండల వ్యాప్తంగా మొత్తం 246 మంది పదవ తరగతి విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు ఆయన పేర్కొన్నారు.విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసే విధంగా వారికి అన్ని సౌకర్యాలను కల్పించినట్లు వివరించారు. పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని విద్యార్థులు, తల్లిదండ్రులు ఇందుకు సహకరించాలని ఆయన కోరారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టివేత

చిట్యాల, మార్చి 13 ప్రభాతవార్త;



మండలంలోని కాల్వపల్లి గ్రామ శివారు మానేరు వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు ఎస్సై పోలంపల్లి సతీష్ తెలిపారు. కాల్వపల్లి గ్రామానికి చెందిన ఈరవేణి సంతోష్ ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తుండగా మండలంలోని జడలు పేట గ్రామ శివారు వద్ద పట్టుకున్నట్లు చెప్పారు. అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సతీష్ తెలిపారు. దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ సురేందర్, కానిస్టేబుల్ నాగరాజు, బుర్ర రంజిత్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గుడుంబా విక్రయదారుడు అరెస్ట్

చిట్యాల, మార్చి 13 ప్రభాతవార్త :



మండలంలోని తిరుమలాపురం గ్రామానికి చెందిన జన్నె నరసయ్య నిషేధిత కుటుంబాన్ని విక్రస్తుండగా పట్టుకున్నట్లు ఎస్సై పోలంపల్లి సతీష్ తెలిపారు. నరసయ్య నిషేధిత కుటుంబాను విక్రయిస్తున్నాడనే సమాచారం మేరకు దాడులు జరుపగా అతని వద్ద 5 లీటర్ల గుడుంబా లభ్యమైనట్లు చెప్పారు. దాడుల్లో ఏ ఎస్ ఐ సమ్మిరెడ్డి, కానిస్టే బుల్ సందీప్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి

**ఎస్సై పొలంపల్లి సతీష్**

చిట్యాల, మార్చి 13 ప్రభాతవార్త:




యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఎస్సై పొలంపల్లి సతీష్ అన్నారు. ఈ మేరకు ఆయన యువతకు పోలీస్ శాఖ నుండి పలు అంశాలపై సూచనలు చేశారు. ఇంటర్మీడియట్ పరీక్షలు పూర్తి అయ్యాయని, యువకులు మాదకద్రవ్యాలు, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. గ్రామాలలో నెలకొన్న మూఢనమ్మకాలపై విద్యార్థులు, గ్రామస్తులకు చైతన్యం కల్పించాలని కోరారు. వేసవి కాల నేపథ్యంలో ఖాళీ సమయాల్లో వ్యవసాయ బావుల్లో, చెరువుల్లోకి, వాగుల్లోకి ఈత కోసం వెళ్లకూడదని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వ్యక్తుల సమాచారాన్ని పోలీస్ శాఖకు తెలియజేయాలని కోరారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ముగిసినందున భవిష్యత్తు చదువుల కోసం కోచింగ్ తీసుకోవాలని అన్నారు. దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉంటుందని, యువత పెడదారిన వెళ్లకుండా, సన్మార్గంలో పయనించాలని తెలిపారు. ప్రధానంగా విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని హితవు పలికారు.

# పత్తిపాకలో స్టోన్ క్రషర్‌లపై గ్రామస్థుల ఆగ్రహం

శాయంపేట, మార్చి 13,(ప్రభాతవార్త):




శాయంపేట మండలం పత్తిపాక గ్రామ శివారులో నడుస్తున్న స్టోన్ క్రషర్,డాంబర్ ప్లాంట్ వల్ల గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆరోపించింది. ఈ సమస్యలపై గ్రామ ఉపసర్పంచ్ తుడుం రాజు ఆధ్వర్యంలో వార్డు సభ్యులు, గ్రామస్థులు కలిసి శాయంపేట తహశీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు.సర్వే నంబర్లు 570, 571లో నిర్వహిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్టోన్ క్రషర్, డాంబర్ ప్లాంట్ కారణంగా పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతోందని తెలిపారు. భారీ బ్లాస్టింగ్‌ల కారణంగా గ్రామంలోని ఇళ్లకు పగుళ్లు వస్తున్నాయని, ఎలాంటి హెచ్చరికలు లేకుండా బ్లాస్టింగ్‌లు చేయడం వల్ల గ్రామస్థులు భయాందోళనలో జీవిస్తున్నారని పేర్కొన్నారు. బ్లాస్టింగ్ సమయంలో పెద్ద రాళ్లు ఎగిరి పంట పొలాల్లో పడుతున్నాయని, క్రషర్ నుంచి వెలువడుతున్న దుమ్ము, ధూళి కారణంగా పంటల దిగుబడి తగ్గి రైతులు ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంటున్నారని వివరించారు.నిబంధనలకు విరుద్ధంగా అనుమతి పొందిన పరిధిని దాటి గుట్టను పూర్తిగా తవ్వివేయడంతో సహజ వనరులు నాశనం అవుతున్నాయని తెలిపారు. శబ్ద కాలుష్యం, వాయు కాలుష్యం కారణంగా గ్రామస్థులు ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే ఈ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో సర్వే నంబర్లు 448, 600లో మరో కొత్త క్రషర్ ఏర్పాటు కోసం ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం అందిందని తెలిపారు. కొత్త క్రషర్‌కు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు ఇవ్వకూడదని కోరారు.ప్రస్తుతం నడుస్తున్న స్టోన్ క్రషర్, డాంబర్ ప్లాంట్‌పై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, మైనింగ్ పొల్యూషన్ శాఖల ద్వారా నిబంధనల ఉల్లంఘనపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బ్లాస్టింగ్‌ల వల్ల దెబ్బతిన్న ఇళ్లకు, పంట పొలాలకు యాజమాన్యం ద్వారా నష్టపరిహారం ఇప్పించాలని కోరారు.ఈ సమస్యపై తక్షణమే చర్యలు తీసుకోకపోతే గ్రామస్థులంతా కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నాలికె వీర ప్రతాప్, పోతుగంటి ప్రమీల సారయ్య, గజ్జి రాజు, అంకేశ్వరపు సాయి లక్ష్మి ృ, కొడిమాల మహేందర్, గజ్జి రమేష్, గడ్డమీది హారతి కర్ణాకర్, చిట్టిరెడ్డి పద్మ జంగారెడ్డి, ఐరబోయిన స్వప్న రాజు, కందగట్ల ప్రవీణ్ కుమార్, తుడుం స్రవంతి రాజు తదితరులు పాల్గొన్నారు.

# జన గణన సమర్థవంతంగా నిర్వహించాలి

ఆత్మకూర్ ప్రభాతవార్త మార్చి 13



జనాభా లెక్కలు, ప్రభుత్వ పథకాల అమలు, దేశాభి వృద్ధికి కీలకమని, జన గణన కార్యక్ర మాన్ని సమర్థవం తంగా నిర్వహి ంచేందుకు సంబంధి త అధికారులు సమన్వయంతో పనిచేయాలని తహశీల్దార్ జగన్ మోహన్ రెడ్డి, ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డి, ఎం ఈ ఓ విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఆత్మకూర్ మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం రోజున 2027 జనాభా లెక్కలు, ప్రభుత్వ పథకాల అమలు, చేయడానికి జనగణన కార్యక్రమాన్ని సమర్ధంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనాభా గణనను సమర్థమంతంగా నిర్వహించేందుకు అవసరమైన విధానాలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు .జనాభా గణన కార్యక్రమం రెండు దశల్లో నిర్వహించబడుతుందని తెలిపారు.మొదటి దశలో ఇళ్ల జాబితా (హౌస్‌లిస్టింగ్), గృహాల గణన నిర్వహించబడుతుందని తెలిపారు .అదేవిధంగా మండలంలోని రెవెన్యూ గ్రామాలను,గణన బ్లాకులుగా ఎలా విభజించాలి,గణన ప్రక్రియను ఎలా నిర్వహించాలి అనే అంశాలపై అధికారులకు పలు సూచనలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో యంపిఓ,మండల సర్వేయర్,మండల సహాయ గణాంక అధికారి,పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పాలన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టేకులగూడెం కాలనీ లోని ప్రజల పదేళ్ల కలను నెరవేర్చిన ఎమ్మెల్యే, నాగరాజు

కాజిపేట్ మండల్ మార్చి13(ప్రభాతవార్త)



టేకులగూడెం ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్యకుపరిష్కారం.ఎమ్మెల్యే నాగరాజు కి కాలనీ వాసులు, మహిళల కృతజ్ఞతలు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 64వ డివిజన్ పరిధిలోని టేకులగూడెం గ్రామ ఎస్సీ కాలనీలో చాలా సంవత్సరాలుగా,కొనసాగుతున్న తాగునీటి సమస్యకు,పరిష్కారం లభించింది. గత పదిసంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం మరియు అప్పటి ఎమ్మెల్యేలకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా సమస్య పరిష్కారం కాలేదని కాలనీ వాసులు తెలిపారు. దాదాపు 10 నుండి 15 సంవత్సరాలుగా తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గత నెల రోజుల క్రితం వర్ధన్నపేట నియోజకవర్గ,ఎమ్మెల్యే,కేఆర్.నాగరాజు దృష్టికి సమస్యను తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించారు. కేవలం రెండు నెలల వ్యవధిలోనే రూ.25 లక్షల నిధులతో కొత్త పైప్‌లైన్ వేయించి కాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరించారు. దీంతో ఎస్సీ కాలనీ వాసులు, ముఖ్యంగా మహిళలు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు కి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా తమ సమస్యను త్వరితగతిన పరిష్కరించిన ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.ఎస్సీ కాలనీ ప్రజలు పదేళ్లుగా ఎదురుచూస్తున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించడం ఎంతో ఆనందంగా ఉంది. ప్రజల సమస్యలు తెలుసుకుని వెంటనే స్పందించి,పరిష్కరించడం నా బాధ్యత. టేకులగూడెం ఎస్సీ కాలనీలో రూ.25 లక్షలతో పైప్‌లైన్ ఏర్పాటు చేసి తాగునీటి సమస్యను తీర్చాం. ప్రజలకు అవసరమైన ప్రతి మౌలిక సదుపాయం కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తానని సమాధుల స్థలంలో, త్రాగునీటి సౌకర్యం కొరకు ఎమ్మెల్యే నాగరాజు హామీఇచ్చారు.అనంతరం గ్రామాలలో ఇటీవల మరణించిన పలు కుటుంబాలను ఎమ్మెల్యే,నాగరాజు నివాసాలకు వెళ్లి పరామర్శించి ప్రగాఢ సానుభూతితెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అడవి పందుల బీభత్సం.. మొక్కజొన్న పంటకు భారీ నష్టం

శాయంపేట, మార్చి 13,(ప్రభాతవార్త)

శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో అడవి పందుల బీభత్సం పెరుగుతోంది. గ్రామానికి చెందిన రైతు రావుల ఇంద్రసేనారెడ్డి సాగు చేసిన రెండు ఎకరాల మొక్కజొన్న పంటను అడవి పందులు రాత్రివేళ గుంపులుగా పొలాల్లోకి దూసుకొచ్చి పీకి, తొక్కి తీవ్రంగా నాశనం చేశాయి. పంట కోతకు దగ్గరలో ఉన్న సమయంలో ఇలా నష్టం వాటిల్లడంతో రైతు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అడవి పందుల బెడద కారణంగా గ్రామంలోని ఇతర రైతులు కూడా భయాందోళనకు గురవుతున్నారు. రాత్రివేళల్లో పొలాలకు కాపలా కాస్తూ ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు చెబుతున్నారు.ఈ విషయంపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి నష్టపోయిన మొక్కజొన్న పంటకు తగిన నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని రైతు రావుల ఇంద్రసేనారెడ్డి కోరారు. అలాగే అడవి పందుల బెడదను నియంత్రించే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వద్ద డబ్బుల వసూళ్లు

ఆత్మకూర్, ప్రభాత వార్త మార్చి 13:



ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నుంచి స్థానిక నాయకులు, అధికారులు కుమ్మక్కై డబ్బులు వసూలు చేస్తున్నారని తిరుమలగిరి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కుమారస్వామి ఆరోపించారు. శుక్రవారం ఆత్మకూరులో విలేకరులతో మాట్లాడుతూ ఆత్మకూర్ మండలంలోని తిరుమలగిరి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల కోసం స్థానిక సర్పంచ్ భర్త లబ్ధిదారుల నుంచి రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకు వసూలు చేస్తున్నట్లు తెలిపారు.ఈ బిల్లులలో ఏఈ సహా పలువురు అధికారులకు వాటాలు ఉన్నట్లు సమాచారం ఉందని ఆయన పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల కోసం ప్రతి లబ్ధిదారుని నుంచి రూ.20 వేల వరకు వసూలు చేస్తున్నారని బాధితులు చెబుతున్నారని జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి లబ్ధిదారులకు న్యాయం చేయాలని కుమారస్వామి డిమాండ్ చేశారు. డబ్బులు వసూలు చేసిన నాయకులు, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుని సస్పెండ్ చేయాలని కోరారు.

# 10 ఏళ్ల ఇబ్బందిని 10 రోజుల్లో తీర్చిన ఎమ్మెల్యే,కేఆర్.నాగరాజు

కాజిపేట్ మండల్ మార్చి13(ప్రభాతవార్త)



గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ 64 డివిజన్,టేకులగూడెం కాలనీ త్రాగునీటి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే,చిరకాల కోరిక నెరవేర్చిఎమ్మెల్యే,నాగరాజు అని కాలనీ స్థానికుడు,న్యాయవాది మాచర్ల,.మహేష్ చంద్ర, అన్నారు. వారు మాట్లాడుతూ టేకులగూడెం కాలనీలో మంచినీటి సరఫరా లేక 10ఏండ్లు, అవుతుందని, గత,ప్రభుత్వాలకి, మున్సిపల్ అధికారులకి ఎన్నిసార్లు దరఖాస్తులు ఇచ్చిన, పట్టించుకోలేదని, విధిలేక రోడ్ల పైన ధర్నా చేసి రెండుసార్లు నన్ను పోలీసు వారు ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్బంధించారు. అయినా కూడా సమస్యకు పరిష్కారందొరకలేదు.నెలరోజుల క్రితం కాలనీ యూత్, మహిళలు అందరం కలిసి ఎమ్మెల్యే దగ్గరికి వెళ్లి సమస్యను వివరించగా ఒక్క వారం రోజుల వ్యవధిలోనే పైపులైన్లు వేసి అధికారులని అప్రమత్తం చేసి తాగునీరు అందేలా చేసి 10 ఏళ్ల ఇబ్బందిని 10 రోజుల్లో తీర్చాడు.నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రత్యేక సమస్యల పరిష్కారంలో చొరవ చూపినందుకు ఎమ్మెల్యే కి హృదయపూర్వక కృతజ్ఞతలు.మీ నిరంతర కృషి, ప్రజల పట్ల మీకున్న నిబద్ధతకు మా ప్రత్యేక అభినందనలు. ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ, నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నందుకు కృతజ్ఞతగా ఈ సందేశం.మా సమస్యను తక్షణమే స్పందించి పరిష్కరించినందుకు ఎమ్మెల్యే కి ప్రత్యేక కృతజ్ఞతలు."మీ సేవా కార్యక్రమాలు ఇలాగే కొనసాగాలని ఆకాంక్షి స్తూ.కృతజ్ఞతలు తెలిపారు.

# పరీక్షల సమయంలో భయపడొద్దు..

## ధైర్యంగా ముందుకు సాగండి డాక్టర్ ప్రహసిత్

ఆత్మకూరు ప్రభాతవార్త మార్చి 13:

ఆత్మకూరు కేజీబీవీ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రహసిత్ మాట్లాడుతూ పరీక్షల సమయంలో భయపడకుండా ఆత్మవిశ్వాసంతో చదవాలని సూచించారు. భయంతో చదివితే చదివిన విషయాలు మరిచిపోయే అవకాశం ఉంటుందని తెలిపారు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థుల మానసిక పరిస్థితిని గమనించాలని చెప్పారు. ఎవరైనా విద్యార్థులకు ఆత్మహత్య ఆలోచనలు వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని, అవసరమైతే 14416 టెలి మానస్‌కు కాల్ చేయాలని సూచించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఏఎన్ఎం సునీత, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్యులతో ప్రత్యేక పరీక్షలు,

మంగపేట మర్చి13, ప్రభాతవార్త.



మంగపేట మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా నిర్వాహస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ప్రోగ్రాంలో భాగంగా శుక్రవారం మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్యులతో స్పెషలిస్ట్ మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా ( స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ మలీహా మెహరీన్ , పిల్లల డాక్టర్ కిరణ్ కుమార్ , ఎముకల డాక్టర్ భాష్యంత్ , జనరల్ ఫిజీషియన్ సాయి కిరణ్ , కంటి వైద్య నిపుణులు శివ రచన ,డెంటల్ డాక్టర్ హరీష్ నిర్వహించడం జరిగింది, వాళ్లందర్నీ స్క్రీనింగ్ చేసి తగిన వారికి రక్త పరీక్షలు నిర్వహించి మందులు అందజేయడం జరిగింది, మొత్తం ఓపి 282 స్త్రీ వైద్య నిపుణులు ఓపి 50 పిల్లల డాక్టర్స ఓపి 30 జనరల్ ఫిజీషియన్ ఓపి 92 ఎముకల డాక్టర్ ఓపి 50 కంటి వైద్యులు ఓపి 45 డెంటల్ ఓపి 15 ఈ కార్యక్రమంలో స్పెషలిస్ట్ డాక్టర్స్ తో పాటు డాక్టర్ స్వప్నిత ,డాక్టర్ అఖిల , డాక్టర్ తరుణ్, పిహెచ్ సీ మంగపేట స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::



మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామంలో గల అమరావతి విద్యాలయంలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరావతి విద్యాలయం లో విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు ఒక్క రోజు విద్యాబుద్ధులు నేర్పించారు. ఈ కార్యక్రమంలో డి ఈ ఓ గా ఈ వేణు, ఎం ఈ ఓ గా పి మోహన్, హెచ్ఎం గా ఇ దేవాన్స్, పి ఈ టి గా శ్రీశాంత్, ఉపాధ్యాయులుగా వైష్ణవి, వశిష్ఠ, వంశీ, అభిరామ్, జశ్వంత్, రిషిత్,యాకూబ్, గోషి, అన్విక్,లు పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో అమరావతి విద్యాలయం ప్రధానోపాధ్యాయులు వీరగాని రాజయ్య , డైరెక్టర్లు మూల రాజయ్య, వీరగాని ఆనందం, అంతటి సుమలత, ఉపాధ్యాయ, ఉపాధ్యాయినులు విద్యార్థులు, పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు

బీబీనగర్, మార్చి 13 ప్రభాతవార్త:

మండలంలోని వెంకిర్యాల గ్రామంలో గల శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు గత మూడు రోజులుగా దేవాదాయశాఖ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. గురువారం రాత్రి నిర్వహించిన సంస్కృతి కార్యక్రమాలకు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్ని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఆశీర్వచనం పలికారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కసిరెడ్డి నారాయణరెడ్డి ఆలయ కమిటీ తో కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే కుంభం మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు బ్రహ్మాండంగా ఏర్పాట్లు చేశారు అని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. బ్రహోత్సవాల లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చెరుకు అచ్చయ్య గౌడ్, పొట్టోళ్ళ శ్యామ్ గౌడ్, సందిగారి బసవయ్య, చింతల శ్రీనివాస్ రెడ్డి, గాయపాక భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## భార్యపై అనుమానంతో గొడ్డలితో నరికి చంపిన భర్త

### సంఘటన స్థలాన్ని పరిశీలించిన

### ములుగు డి.ఎస్.పి, సీ ఐ, వెంకటాపూర్ ఎస్ ఐ

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::** భార్యపై అనుమానం పెంచుకొని ఎంత చెప్పినా తన మాట వినడం లేదనే నెపంతో భర్త గొడ్డలితో నరికి చంపిన సంఘటన వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భూపాల పల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో జరిగింది. వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు తెలిపిన వివరాల ప్రకారం .....భూపాలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన గోదారి రాజసమయ్య కు అదే మండలంలోని ఆముదాలపల్లి గ్రామానికి చెందిన సంధ్యతో గత 13 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి కూతురు సాత్విక (12) సాయి చరణ్ (10) ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే గత కొంతకాలంగా తన భార్యపై అనుమానంతో గొడవ జరగగా సంధ్య తన పుట్టినిల్లు అయిన ఆముదాలపల్లి కి వెళ్ళింది. ఈ సందర్భంలో పలుమార్లు పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీలు కూడా చేసుకున్నారని ఎస్సై తెలిపారు. ఇదే క్రమంలో గురువారం కూడా పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ నిర్వహించి ఇరువురు భార్యాభర్తలు కలిసిమెలిసి జీవించాలని ఒక ఒప్పందం ప్రకారం భార్య సంధ్యను తన ఇంటికి తీసుకువెళ్లాడని ఎస్సై పేర్కొన్నారు. అయితే





శుక్రవారం కూడా ఇద్దరి మధ్య గొడవ జరగడంతో కోపోద్రిక్తుడైన రాజసమ్మయ్య తన భార్య అయిన సంధ్యను గొడ్డలితో తలపై బలంగా కొట్టడంతో తలకు బలమైన గాయమై రక్తస్రావంతో అక్కడికక్కడే కుప్పకూలి చనిపోయిందని ఎస్సై రాజు తెలిపారు. కాగా సంఘటన స్థలాన్ని ములుగు డి.ఎస్.పి కిషోర్ కుమార్, సీఐ దారం సురేష్, వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు సందర్శించారు. మృతురాలి అన్నయ్య సుధాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజు తెలిపారు. అయితే హత్య చేసిన రాజ సమ్మయ్య పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు తెలిసింది?

## విద్యార్థులకు వీడ్కోలు సమావేశం

వెంకటాపురం ప్రభాతవార్త




ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని ఉప్పెడు ప్రాథమికోన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఉప్పేడు వీరాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ జెజరి మానస, ఉప సర్పంచ్ గడ్డం ప్రశాంత్ హాజరయ్యారు. పాఠశాల ఉపాధ్యాయులు కోరం సంతోష్ అధ్యక్షతన ఉపాధ్యాయులు, విద్యార్థుల ఉపన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మానస మాట్లాడుతూ.. విద్యార్థులకు క్రమశిక్షణ, నైతిక విలువలతోనే ఎదుగుదల సాధ్యమని, ఎలాంటి పరిస్థితుల్లోనైనా చదువు పట్ల అలసత్వం వద్దని శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. అనంతరం వార్డు మెంబర్ గడ్డం వివేక్ ఐదుగురు విద్యార్థులకు వెయ్యి రూపాయల చొప్పున నగదును సర్పంచ్, ఉప సర్పంచ్, ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. వివేక్ సేవా గుణాన్ని పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శిల్ప, వహీదా, హరిప్రసాద్, నాయకులు రామకృష్ణ, మల్లేష్, కనకదుర్గ, దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా పింఛన్ల కోసం రెండేళ్లుగా ఎదురు చూపులు

**బీబీనగర్, మార్చి 13 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆసరా పింఛన్ల కోసం రెండేళ్లుగా నిరుపేదలు ఎదురు చూస్తున్నారని కొత్తవి రాకపోవడం పాత పింఛను పెరగడం లేదని జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షులు కనకబోయిన నాగరాజు ముదిరాజ్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ఆయన 25 లక్షల దరఖాస్తులు రెండేళ్లుగా పెండింగ్లో ఉన్నాయని, రెండు లక్షల పెన్షన్లు రద్దు చేశారని ఆఫీసుల చుట్టూ దరఖాస్తుదారులు తిరిగిన అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు. 2024 25 లో రెండు దఫాలుగా కొత్తగా 24.85 లక్షల దరఖాస్తులను స్వీకరించారని, అర్హులను ఇప్పటివరకు ఎంపిక చేయలేదని అన్నారు. వివిధ కారణాలతో దాదాపు రెండు లక్షల మంది పింఛన్లు రద్దు చేశారని, 2023 24 ప్రకారం 44, 49, 767 మంది ఆసరా పింఛన్ లబ్ధిదారులు ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో ఆసరా వికలాంగుల పింఛన్లను రూ. 6016 మిగతా వివిధ పింఛన్దారులకు రూ 4016 పెంచాలని డిమాండ్ చేశారు. జీవో నంబర్ 17 తెరపైకి తెచ్చి ఆదాయపరిమితి పేరిట పింఛన్లు తగ్గిస్తే సహించేది లేదని అన్నారు.

## డాక్టర్ మధు సేవలు మరమలేనివి

### పీజీ కొరకు వెళుతున్న డాక్టర్ మధును సన్మానించిన పిహెచ్సిసి సిబ్బంది.

**గోవిందరావుపేట ప్రభాత వార్త** పసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యాధికారి డాక్టర్ మధు పిజి ఉన్నత చదువుకై వెళుతున్న సందర్భంగా శుక్రవారం హాస్పిటల్ సిబ్బంది డాక్టర్ మధువులు ఘనంగా సన్మానించారు.




ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ చాలాకాలంగా డాక్టర్ మధు పసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బందితో కలిసి పని చేశారని ఈ అనుబంధం ఎంతో గొప్పదని అన్నారు. అందరిని సమానంగా బాస్ గా మిత్రునిగా సిబ్బందితో కలిసి పని చేశారని అన్నారు. అనంతరం డాక్టర్ మధు మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా పసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితోనూ మరియు స్థానిక ప్రజలతోనూ మమేకమై పోవడం జరిగిందని అన్నారు. పోయేముందు ఆరోగ్య కేంద్రంలో అందించిన సేవలు సిబ్బందితో ఉన్న సంబంధాలు పేషంట్లతో ఉన్న అనుబంధాలు పదేపదే గుర్తుకు వస్తున్నాయని అన్నారు. ఇక్కడి ప్రజలు సిబ్బంది అందించిన సహకారం సలహాలు ఎప్పటికీ మరిచిపోలేమని అన్నారు.

## వోల్టేజ్ సమస్యలపై కిసాన్ మోర్చా ఆందోళన

**గుండాల, మార్చి 13 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని స్థానిక విద్యుత్ సబ్స్టేషన్ వద్ద రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు కిసాన్ మోర్చా నాయకులు ఆందోళన చేపట్టారు. మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు కాలి శీను ఆధ్వర్యంలో రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విద్యుత్ శాఖ ఏ.ఇ నరసింహకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మండలంలో తీవ్ర వోల్టేజ్ సమస్య కొనసాగుతున్నదని తెలిపారు. తక్కువ వోల్టేజ్ కారణంగా రైతుల వ్యవసాయ మోటర్లు, స్టార్టర్లు తరచూ కాలిపోతున్నాయని, దీంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా అందిస్తామని హామీ ఇచ్చిందని, అయితే ఇప్పటివరకు ఆ హామీ అమలు కాలేదని విమర్శించారు. మండలంలో 132 కేవీ సబ్స్టేషన్ నిర్మాణం చేపడితే వోల్టేజ్ సమస్య పూర్తిగా పరిష్కారమవుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పింగళి విజయభాస్కర్ రెడ్డి, మండల వైస్ ప్రెసిడెంట్ వెంపటి సురేష్, ప్రధాన కార్యదర్శి కప్పరి నాగిరెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు సింగారం సోమరాజు, నాయకులు సాయి తేజ, కిషోర్, మైపాల్ రెడ్డి, రాజశేఖర్ పాల్గొన్నారు.